సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

మంగళవారం | 24 మార్చి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 155
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ పరాభవ నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత రుతువు, చైత్ర మాసం శుక్ల పక్షం, షష్ఠి రా.7.24, రోహిణి రా.10.16 వర్జ్యం మ.2.50 నుంచి 4.19 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## స్టీల్ ప్లాంట్ కాదు...
# స్టీల్ సిటీకి శ్రీకారం



- 20 నెలల్లోనే ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు సాకారం
- లక్ష ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యం
- రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్, భారీ మౌలిక వసతుల అభివృద్ధి
- 2028లో తొలి దశ ఉత్పత్తి
- ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుస్తుందని విశ్వాసం
- ఏపీ పెట్టుబడులకు నంబర్-1 గమ్యం
- పరిశ్రమలకు పూర్తి సహకారానికి హామీ
- దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్
- సీఎం చంద్రబాబు



3లో

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక నవశకానికి పునాది పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేట వద్ద భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న 'ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్'కు సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా భూమిపూజ నిర్వహించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస శర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్ పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణ నమూనాను, ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను నేతలు సందర్శించి ప్రాజెక్టు విశేషాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేయనున్న ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు!



5లో

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో భారీగా పతనమైన మార్కెట్లు
- 1,836 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్.. 601 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- భగ్గుమన్న ముడి చమురు ధరలు

## 5 రోజుల యుద్ధ విరామం



6లో

- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేయం
- ట్రంప్ సంచలన నిర్ణయం
- వార్నింగ్‌లకు భయపడిపోయారని ఇరాన్ ఎద్దేవా

## తీవ్ర ఇంధన సంక్షోభంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పు

- పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఆందోళనకరం
- 40 చమురు క్షేత్రాలు, కర్మాగారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి
- కనీవినీ ఎరుగని ఇంధన సంక్షోభం దిశగా ప్రపంచం

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మాది గుడ్ గవర్నెన్స్ కాదు
# స్మార్ట్ గవర్నెన్స్

- హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మారుస్తాం
- క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని అమలు చేస్తాం
- మండలిలో సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో తమది కేవలం గుడ్ గవర్నెన్స్ కాదని.. 'స్మార్ట్ గవర్నెన్స్' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు మెట్రో నగరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ముంబైలో వర్షం వచ్చిందంటే జనజీవనం స్తంభించి ఎటూ కదలలేని పరిస్థితి ఉంటుందని అన్నారు. కానీ హైదరాబాద్ అంటే 'లేక్స్ అండ్ రాక్ సిటీ' అని కొనియాడారు. ప్రస్తుతం 'ఓల్డ్ సిటీ'గా పిలవబడే ప్రాంతమే అసలైన 'ఒరిజినల్ సిటీ' అని ఆయన స్పష్టం చేశారు.



7లో

## స్పష్టమైన విధానాలు ఉంటే పనులు ఎంతో వేగం




3లో

- ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిరూపించింది
- సంస్థ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్

ఆర్సెలర్ మిట్టల్-నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానం స్పష్టంగా కనిపిస్తోందని ఆ సంస్థ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రశంసించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్పష్టమైన విధానాలు ఉంటే పనులు ఎంత వేగంగా పూర్తవుతాయో ఏపీ ప్రభుత్వం నిరూపించిందని అన్నారు.

## ప్రతి కుటుంబానికి
# భద్రతే లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వేగంగా నిధుల విడుదలలో జాప్యం లేదు
- ఆరోగ్యం, విద్యా రంగాల్లో భారీ ప్రణాళికలు
- రైతులకు బోనస్.. వ్యవసాయానికి ప్రత్యేక ప్రోత్సాహం
- డిప్యూటీ సీఎం భట్టి



7లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం సంఖ్యల చుట్టూ తిరిగే అంకెల గారడీ కాదని, ప్రతి సామాన్యుడి చుట్టూ తిరిగే మానవీయ కోణం ఉన్న ప్రణాళిక అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, గతంలో అనేక కుటుంబాలు యజమానిని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉండటాన్ని తాము గమనించామని, అందుకే రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేలా భారీ ఎత్తున జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు.

## అంతా ఇంతే!



కనీసం ఈ రకంగానైనా పార్టీకి యువరక్తం వస్తుందేమో !

## ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలి



7లో

- అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- గాలి, నీరు, ఆహారం జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారం
- వృక్షో రక్షతి రక్షితః.. చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం
- దూలపల్లి అటవీ అకాడమీలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకల సందర్భంగా : మంత్రి కొండా సురేఖ

## ఏపీపై నమ్మకానికి నిదర్శనం

- భారీ పెట్టుబడితో అనకాపల్లి రాజయ్యపేటలో ఉక్కు ప్లాంట్‌కు శంకుస్థాపన
- దావోస్ నుంచి జూమ్ కాల్ వరకు
- యువతకు లక్ష ఉద్యోగాలే లక్ష్యం
- ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చుతున్న ప్రభుత్వం
- ఏపీ వైపు ప్రపంచ స్థాయి కంపెనీల ఆకర్షణ
- రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.



3లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కేంద్ర మంత్రుల విస్తృత తనిఖీలు



2లో

- బీఎఫ్-3 పునరుద్ధరణ, 90 శాతం సామర్థ్యంతో ఉత్పత్తి
- నష్టాలతో నిలిచిన ఫర్నేస్‌కు మోదీ ఆర్థిక ప్యాకేజీతో పునర్జీవం
- ప్లాంట్ ఉత్పాదకతలో కీలక పాత్ర పోషిస్తున్న యూనిట్లు
- బ్లాస్ట్ ఫర్నేస్-3, రాడ్ మిల్‌పై కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస వర్మ సమీక్ష




# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కేంద్ర మంత్రుల విస్తృత తనిఖీలు

**• బీఎఫ్-3 పునరుద్ధరణ, 90 శాతం సామర్థ్యంతో ఉత్పత్తి • నష్టాలతో నిలిచిన ఫర్నేస్‌కు మోడీ ఆర్థిక ప్యాకేజీతో పునర్జీవం • ప్లాంట్ ఉత్పాదకతలో కీలక పాత్ర పోషిస్తున్న యూనిట్లు • బ్లాస్ట్ ఫర్నేస్-3, రాడ్ మిల్‌పై కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస వర్మ సమీక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : భారత పారిశ్రామిక భవిష్యత్తుకు ఆయువుపట్టుగా నిలుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) కోక్ ఓవెన్ యూనిట్లను సోమవారం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార్ స్వామి తో కలిసి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సమీక్షించాను. ఉక్కు ఉత్పత్తి ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈ యూనిట్ల పనితీరు, ప్లాంట్‌ను తిరిగి లాభాల బాటలోకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మరింత బలోపేతం చేస్తూ, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం అచంచలమైన నిబద్ధతతో ముందుకు సాగుతోందని మంత్రులు తెలిపారు. అనంతరం విశాఖపట్నంలోని విశాఖ స్టీల్ ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్-3 (బిఎఫ్-3), రాడ్ మిల్ విభాగాల పనితీరు పై కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో కలిసి సమీక్ష నిర్వహించారు. నష్టాల కారణంగా గతంలో మూతపడిన బ్లాస్ట్ ఫర్నేస్-3, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో అందించిన ఆర్థిక ప్యాకేజీతో పునఃప్రారంభమై ప్రస్తుతం 90 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ ఫర్నేస్‌తో పాటు రాడ్ మిల్ యూనిట్ కూడా ప్లాంట్ ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ల సమర్థవంతమైన పనితీరు వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ దిశగా ముందుకు సాగుతోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసి, దేశ ఉక్కు రంగ అభివృద్ధిలో కీలకంగా నిలిపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్లాంట్‌ను లాభాల బాటలోకి మళ్ళిస్తున్న ఆర్ఐఎన్ఎల్ సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కార్మికుల సంక్షేమంపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతతో, విశాఖ ఉక్కును బలోపేతం చేస్తూ కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షలో విశాఖ ఎంపీ భరత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డికి సీఎం చంద్రబాబు నివాళులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డికి ముఖ్య మ్ంరతి చంద్రబాబు జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి. చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారు. 'చదువుతోనే సాధికారత' అనే సత్యాన్ని, విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధీశాలి శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు.. ఈ జయంతి వేడుకల వేళ ఆయనను స్మరించుకుని, స్ఫూర్తి పొందుదామన్నారు.

# పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కలిగిస్తున్నారు

రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం నెలకొల్పడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా మార్చడంలో ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన సంస్కరణలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ (సింగిల్ విండో విధానం), మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. పారిశ్రామిక కారిడార్లు, పోర్టులు, రహదారులు, రైల్వే కనెక్టివిటీ మెరుగుదల వల్ల రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయని తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామికంగా కొత్త దశలోకి ప్రవేశిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా



ప్రత్యక్షంగా వేలాది ఉద్యోగాలు, పరోక్షంగా లక్షలాది ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కార్యక్రమాల ద్వారా పరిశ్రమలో అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందడం వల్ల అనుబంధ పరిశ్రమలు---మెకానికల్, రవాణా, నిర్మాణ, యంత్రాంగ తయారీ రంగాలు---వేగంగా ఎదుగుతాయని చెప్పారు. దీని ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణపై మాట్లాడుతూ, కేంద్రం తీసుకున్న ఆర్థిక, విధానపరమైన చర్యల వల్ల ఉత్పాదకత క్రమంగా పెరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఈ పరిశ్రమను మరింత బలోపేతం చేయడానికి కృషి కొనసాగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉక్కు వినియోగాన్ని పెంచడం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్మాణ రంగం, రైల్వేలు, రక్షణ రంగం వంటి విభాగాలకు బలం చేకూరుతుందని వివరించారు. "వికసిత్ భారత్--2047" లక్ష్యాన్ని సాధించడంలో ఉక్కు రంగం కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా గ్రీన్ టెక్నాలజీలను వినియోగిస్తూ ఉక్కు ఉత్పత్తి చేయడం అవసరమని సూచించారు. తక్కువ కాలుష్యంతో, అధునాతన సాంకేతికతతో ఈ ప్లాంట్ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ నిర్మాణం వేగవంతంగా పూర్తై నిర్దేశిత కాలంలో ఉత్పత్తి ప్రారంభమైతే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇది



ప్రధాన చోదకశక్తిగా మారుతుందని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అభిప్రాయపడ్డారు.

## విశాఖలో లోకేష్ ప్రజాదర్బార్



విశాఖపట్నం, సూర్యప్రతినిధి : రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ టీడీపీ కార్యాలయంలో 84వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. విశాఖ నగరం మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ వర్గాలకు చెందిన వారు వినతిపత్రాలు సమర్పిస్తూ పరిష్కారం కోరారు. ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు తమ పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువత ఇటీవల విడుదలైన జాబ్ క్యాలెండర్‌లో విద్యుత్ శాఖకు చెందిన ఏఈఈ, జేఎల్ఎం పోస్టులను కూడా చేర్చాలని కోరారు. ఇక విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేస్తున్న పోర్టర్లు, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభమైన తర్వాత తమకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి లోకేష్, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి "రూర్బన్ పంచాయతీలు"

**• గ్రామీణ-పట్టణాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే యత్నం • 359 గ్రామాల్లో అమలులోకి రానున్న విధానం • పల్లెల్లోని వలసల నివారణ ప్రధాన ఉద్దేశం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పాలనలో సమగ్ర మార్పులకు నాంది పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం "రూర్బన్ పంచాయతీలు" ప్రారంభానికి సిద్ధమైంది. పంచాయతీల పునర్విభజన తర్వాత 359 గ్రామాలను రూర్బన్ కేటగిరీలో చేర్చగా, వీటిని ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాలకు పట్టణ స్థాయి సదుపాయాలను అందించడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. గ్రామీణ పాలనలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం గత కొంతకాలంగా కనపడుతోంది. గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరగడం, ప్రాథమిక సదుపాయాల లోపం, ఉద్యోగ అవకాశాల కొరత, సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఈ మార్పులకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. గ్రామాల్లోనే మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తే వలసలు తగ్గుతాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రూర్బన్ పంచాయతీల ద్వారా ప్రజలకు అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. ముఖ్యంగా పట్టణాలకు సమానమైన రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, డిజిటల్ సేవలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా ఈ-గవర్నెన్స్ విధానాలను కూడా విస్తృతంగా అమలు చేయనున్నారు. పరిపాలనలో కూడా గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. రూర్బన్ పంచాయతీల్లో డిప్యూటీ ఎంపీడీవోలు, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు గెజిటెడ్ హోదాలో పనిచేయడం ద్వారా నిర్ణయాలు త్వరగా తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రజలకు సేవలు




అందించడంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థ ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇక రాష్ట్రంలో పంచాయతీల వర్గీకరణలో భాగంగా గ్రేడ్-1లో 3,082, గ్రేడ్-2లో 3,163, గ్రేడ్-3లో 6,747 పంచాయతీలు ఉన్నాయి. ఈ కొత్త రూర్బన్ విధానం అమలుతో గ్రామీణ-పట్టణ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

## విశాఖలో భారీ పెట్టుబడులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు రంగంలో భారీ పెట్టుబడిగా రూ.1.36 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరుగుతోందన్నారు. సోమవారం మధ్యాహ్నం అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్షకు పైగా మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. ప్లాంట్‌కు అనుసంధానంగా రూ.11,198 కోట్ల వ్యయంతో క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పోర్ట్ ద్వారా మరో 6 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారనుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, యువనేత లోకేష్ కృషి ఫలితంగానే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# మళ్లీ రైతులకు యూరియా కష్టమే

**• యుద్ధం కారణంగా నిలిచిపోయిన సహజ వాయువు దిగుబడి • సగానికి పడిపోయిన ఎరువుల ప్లాంట్ల ఉత్పత్తి • రైతుల్లో ఆందోళన**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హార్ముజ్ జలసంధి మూతపడటంతో భారత్‌కు రావాల్సిన ఎల్ ఎన్ జీ సరఫరా నిలిచిపోయింది. దీంతో దేశీయంగా యూరియా ఉత్పత్తి 50 శాతానికి పైగా పడిపోయింది. గ్యాస్ కొరత వల్ల గెయిల్, ఐ ఓ సీవంటి సంస్థలు యూరియా ప్లాంట్లకు సరఫరా తగ్గించాయి. ఫలితంగా వచ్చే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన 170-180 లక్షల టన్నుల యూరియా లభ్యతపై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం దేశంలో కేవలం 62 లక్షల టన్నుల నిల్వలు మాత్రమే ఉన్నాయి. చైనా నుంచి కూడా దిగుమతులు తగ్గాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో రైతుల్లో యూరియా కొరతపై ఆందోళన వ్యక్తం అవుతోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎరువుల కొరత అధికంగా ఉంటుందని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సీజన్‌లో వరి ప్రధాన పంట. ప్రతి ఏడాది 25 నుంచి 30 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది. ఒక ఎకరానికి 2--3 బస్తాల చొప్పున అవసరం ఉండటంతో మొత్తం అవసరం లక్షల టన్నులకు చేరుతుంది. ఈ నేపథ్యంలో యూరియా సరఫరా సకాలంలో లేకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా యూరియా నిల్వలు పరిమితంగానే ఉన్నట్లు సమాచారం. గ్యాస్ కొరత కారణంగా దేశీయ ఉత్పత్తి తగ్గిపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. యూరియా తయారీలో కీలకమైన సహజ వాయువు సరఫరా తగ్గడంతో ఎరువుల ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేయలేకపోతున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేటాయింపులు కూడా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో కూడా అనేక ప్రాంతాల్లో యూరియా కొరత తీవ్రంగా కనిపించింది. సరఫరా లోపాలు, రవాణా సమస్యలు, కొన్ని చోట్ల అక్రమ నిల్వల కారణంగా రైతులు ఎరువుల కోసం క్యూల్లో నిలబడాల్సి వచ్చిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవడంతో పరిస్థితి కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ, రైతులకు ఇబ్బందులు మాత్రం తప్పలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణం తగ్గే సూచనలు లేకపోవడం, అదే సమయంలో యూరియా ఉత్పత్తి పెరగకపోవడం వల్ల డిమాండ్-సరఫరా మధ్య అంతరం పెరిగే అవకాశం ఉంది. వ్యవసాయ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు చేస్తున్నారు. యూరియాపైనే ఆధారపడకుండా సమతుల్య ఎరువుల వినియోగం పెంచాలని, నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచిస్తున్నారు. పంట దశల ప్రకారం సరైన మోతాదులో ఎరువులు వేయడం ద్వారా



కొరత ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. మొత్తానికి, ఖరీఫ్ సీజన్‌కు ముందు నుంచే యూరియా సరఫరా అంశం కీలకంగా మారింది. గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోతే రైతులు మళ్లీ అదే కష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చే పరిస్థితి ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## చంద్రబాబు విధానాలు భరోసానిచ్చాయి




ఏపీ స్టేట్ బ్యూరో, : అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రతిపాదిత ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్ మిట్టల్ మాట్లాడుతూ, ఈ పరిశ్రమ అనకాపల్లి ప్రాంతానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందని ప్రకటించారు. తాను జన్మించిన భారతదేశంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మించడం గర్వంగా ఉందని మిట్టల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన 'ఆత్మనిర్భర్ భారత్', 'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనలో ఇది ఆరంభం మాత్రమేనని ఆయన అభివర్ణించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఈ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలలో విశ్వాసం నింపేలా ఏపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ప్రశంసించారు. దేశ అవసరాలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాలు, రక్షణ రంగ ఉత్పత్తులు సహా అనేక రంగాలకు అవసరమైన స్టీల్ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తామని చెప్పారు. 50 ఏళ్ల క్రితం తాము తొలి స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు అనకాపల్లిలో నిర్మించేది అత్యంత ఆధునిక ప్లాంట్‌గా నిలిచిపోతుందని మిట్టల్ పేర్కొన్నారు. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సీఆర్డీఏ కార్యాలయం వద్ద రాజధాని ప్రజల ధర్నా

**• పాదయాత్రలో సేకరించిన అర్జీలను అధికారులకు అందజేత**
**• సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరిక**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాయపూడి సీఆర్డీఏ కార్యాలయం వద్ద రాజధాని ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాజధాని అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మార్చి 13 నుంచి 18 వరకు రాజధాని గ్రామాల్లో నిర్వహించిన 100 కిలోమీటర్ల పాదయాత్ర సందర్భంగా ప్రజల నుంచి సేకరించిన అర్జీలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజకు వేదిక ప్రతినిధులు అందజేశారు. సమస్యల పరిష్కారంపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వై నేతాజీ, ఎం. రవి మాట్లాడుతూ పాదయాత్రలో రైతులు, కార్మికులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. రాజధాని అభివృద్ధిలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాడికొండ--రాయపూడి ప్రధాన రహదారిని యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని, తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా విస్తరించాలని, 200 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాజధాని ప్రజలకు ఉచిత వైద్యం, విద్యా సౌకర్యాలు కల్పించాలని, తుళ్లూరులో జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, ఉన్నత సాంకేతిక విద్యాసంస్థను స్థాపించాలని డిమాండ్ చేశారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల సమస్యలను పరిష్కరించి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ల పెంపు, టిట్కో గృహాల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అనేక అంశాలపై కూడా డిమాండ్లు చేశారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని వేదిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజధాని అభివృద్ధి వేదిక



నాయకులు బి లక్ష్మణరావు, బూరుగ వెంకటేశ్వరరావు, ఎస్ చంగయ్య, పల్లె కృష్ణ, జె.వి రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, జొన్నకూటి నవీన్ ప్రకాష్, టి బక్కిరెడ్డి, కంచర్ల శేషయ్య, సైకం వెంకటనారాయణ, ఎస్ కే ఎర్ర పేరు, పేరం బాబురావు, షేక్ జానీ ఎస్ కోటేశ్వరరావు, విజయభాస్కర్ రెడ్డి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యేకు బిగ్ షాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పూటకే రూపం మారుస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు ఈ కేటుగాళ్లు. సాధారణ ప్రజలు మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులు, పెద్ద వ్యాపారవేత్తలు కూడా వీరి బారిన పడుతున్నారు. సెల్‌ఫోన్‌లకు వచ్చే అనుమానాస్పద లింకులు, కాల్స్‌ను నిర్లక్ష్యంగా క్లిక్ చేయడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు పోతున్న ఘటనలు వరుసగా బయటపడుతున్నాయి. తాజాగా ఏపీలోని పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు సైబర్ నేరగాళ్లు టోకరా వేశారు. సమాచారం ప్రకారం.. ఎమ్మెల్యేకు మొబైల్‌కు ఒక సందేశం వచ్చింది. అందులో రోడ్డు రవాణా శాఖ చలానా చెల్లించాల్సి ఉందని చెప్పుతూ ఒక లింక్ పంపించారు. అది అధికారిక నోటీసు అనుకుని ఆయన ఆ లింక్‌ను క్లిక్ చేసినట్లు తెలుస్తోంది. లింక్ ఓపెన్ చేసిన కొద్ది సేపటికే ఆయన బ్యాంక్ ఖాతా నుంచి వరుసగా నగదు ట్రాన్సాక్షన్లు జరిగి మొత్తం రూ.12 లక్షలు డెబిట్ అయ్యాయి.




# స్టీల్ ప్లాంట్ కాదు...స్టీల్ సిటీకి శ్రీకారం

**● 20 నెలల్లోనే ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు సాకారం ● లక్ష ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యం ● రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్, భారీ మౌలిక వసతుల అభివృద్ధి ● 2028లో తొలి దశ ఉత్పత్తి ● ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుస్తుందని విశ్వాసం ● ఏపీ పెట్టుబడులకు నంబర్-1 గమ్యం ● పరిశ్రమలకు పూర్తి సహకారం హామీ ● దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక నవశకానికి పునాది పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేట వద్ద భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న 'ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్'కు సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా భూమిపూజ నిర్వహించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస శర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్ పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణ నమూనాను, ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను నేతలు సందర్శించి ప్రాజెక్టు విశేషాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేయనున్న ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2028లో తొలిదశ ఉత్పత్తిని ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయగా, ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీని పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో ఈ స్టీల్ ప్లాంట్ అత్యంత కీలక పాత్ర పోషించనుందని నిపుణులు భావిస్తున్నారు.

ఉత్తరాంధ్రలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్ అన్నారు. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తున్నాం. కేంద్రం సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది. ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. క్వాంటమ్ వ్యాలీకి కేరాఫ్‌గా అమరావతి మారబోతోంది. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాబోతోంది' అని అన్నారు.కేవలం 20 నెలల్లోనే "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంలో ఈ భారీ ప్రాజెక్టును సాకారం చేశామని తెలిపారు.

ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా యువతకు ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. ప్రాజెక్టు సాధనలో కీలక పాత్ర పోషించిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పరిశ్రమ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.రెండు దశల్లో నిర్మాణం జరగనున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని చెప్పారు. అనకాపల్లిలో కేవలం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా "స్టీల్ సిటీ"కి కూడా శంకుస్థాపన జరిగినట్లేనని వ్యాఖ్యానించారు. ప్లాంట్‌తో పాటు రూ.11,198 కోట్ల వ్యయంతో క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు.2028 నాటికి తొలి దశ ఉత్పత్తి ప్రారంభం, 2030 నాటికి బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పరిశ్రమకు అనుసంధానంగా జాతీయ రహదారితో 4 లేన్ల రహదారి, ముడి ఇనుము సరఫరా కోసం పైప్‌లైన్ వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.ఈ పరిశ్రమ ద్వారా ఉక్కు ఉత్పత్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక లావాదేవీలతో ఉత్తరాంధ్ర ప్రాంతం పూర్తిగా మారిపోతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత వేగంగా భూసేకరణ, అనుమతులు ఇచ్చిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు.పెట్టుబడులకు ఏపీనే ఉత్తమ గమ్యస్థానమని, పారిశ్రామిక అనుకూల విధానాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టూరిజం నుంచి డేటా సెంటర్ల వరకు అన్ని రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని యువతకు పిలుపునిచ్చారు.విశాఖలో గూగుల్ డేటా సెంటర్, బీపీసీఎల్ వంటి పెద్ద పెట్టుబడులు వస్తున్నాయని, టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్రను రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని, పోలవరం ద్వారా పరిశ్రమలకు నీటి సరఫరా కల్పిస్తామని తెలిపారు.మూలపేట పోర్ట్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్రలో మౌలిక వసతులు బలోపేతం అవుతాయని సీఎం పేర్కొన్నారు. ఈ స్టీల్ పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా పూర్తి చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రాజెక్టులో స్థానిక యువతకు ప్రాధాన్యతగా ఉద్యోగాలు కల్పించాలని, నైపుణ్యాభివృద్ధి కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చంద్రబాబు నాయుడు అన్నారు.













## స్పష్టమైన విధానాలు ఉంటే పనులు ఎంతో వేగంగా పూర్తవుతాయి



ఏపీ స్టేట్ బ్యూరో, : ఆర్సెలర్ మిట్టల్-నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానం స్పష్టంగా కనిపిస్తోందని ఆ సంస్థ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రశంసించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్పష్టమైన విధానాలు ఉంటే పనులు ఎంత వేగంగా పూర్తవుతాయో ఏపీ ప్రభుత్వం నిరూపించిందని అన్నారు.పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడులకు ఏపీపై ఉన్న నమ్మకానికి ఈ పరిశ్రమే అతిపెద్ద ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆదిత్య మిట్టల్ తెలిపారు. విశాఖలోని ప్లాంట్ నుంచి ముడి ఇనుము ఖనిజం సరఫరా కోసం పైప్‌లైన్‌ను అనకాపల్లి వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. ఇక్కడ తయారైన ఉక్కు ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయడంతో పాటు, దేశీయ అవసరాలకు కూడా సరఫరా చేస్తామని వివరించారు. జాతీయ ఉక్కు విధానం లక్ష్యాలను చేరుకోవడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు రెండు అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నామని, మెటలర్జికల్ రంగంలో కోర్సుల కోసం ప్రత్యేకంగా ఒక ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న ఈ పరిశ్రమలో ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వానికి, భూములిచ్చిన రైతులకు, స్థానిక ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విప్లవానికి వేగం పెరుగుతున్న వేళ, యువనేత నారా లోకేశ్ కృషిని ప్రశంసిస్తూ కేంద్రమంత్రి హెచ్.డి. కుమారస్వామి "తండ్రికి తగ్గ తనయుడు" అని కొనియాడారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన చూపుతున్న పట్టుదల, దూరదృష్టి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వద్ద ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఏర్పాటు చేయనున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, అపారమైన పరిపాలనా అనుభవం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా నిలిచింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి వారి నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేశ్ కూడా నిరూపించుకుంటున్నారు.ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారు" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం అనకాపల్లిని ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు.

**దేశ ప్రగతిలో భాగస్వామ్యం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత్ పారిశ్రామిక పునరుజ్జీవనంలో కొత్త శకంలోకి ప్రవేశించిందని కుమారస్వామి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ రూపకల్పన చేసిన 'వికసిత్ భారత్ 2047', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల్లో భాగంగా దేశీయ ఉత్పాదన గణనీయంగా పెరగాలి. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదనను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏపీకి రావడంతో ఈ ప్రాంతంలో స్టీల్ ఎకోసిస్టమ్ సాకారమైంది" అని వివరించారు. ఈ ప్రాజెక్టు ఉక్కు ఉత్పాదనకు, ఎంఎస్ఎంఈలకు, ఉద్యోగ కల్పనకు ఒక చోదక శక్తిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ ఉక్కుపై స్పష్టమైన హామీ**

ఇదే వేదికపై నుంచి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ( అర్ఐఎన్ఎల్) పునరుద్ధరణపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టమైన హామీ ఇచ్చారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను స్థిరీకరించి, గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.11,440 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి, ఉక్కు రంగంలో దాని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో ఆ సంస్థను తిరిగి వృద్ధి పథంలో నిలుపుతాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీపై నమ్మకానికి నిదర్శనం

**● భారీ పెట్టుబడితో అనకాపల్లి రాజయ్యపేటలో ఉక్కు ప్లాంట్‌కు శంకుస్థాపన ● దావోస్ నుంచి జూమ్ కాల్ వరకు ● యువతకు లక్ష ఉద్యోగాలే లక్ష్యం ● ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చుతున్న ప్రభుత్వం ● ఏపీ వైపు ప్రపంచ స్థాయి కంపెనీల ఆకర్షణ ● రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు.

ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ అన్నారు.






# అనకాపల్లి ఉక్కు ప్రాజెక్టుతో ఏపీ పరరిశ్రమల స్వర్ణయుగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో పలు కీలక అంశాలను వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఉత్తరాంధ్ర ఆర్థిక దిశను పూర్తిగా మార్చే గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును ప్రపంచ స్థాయి "గ్రీన్ ఇండస్ట్రియల్ జోన్"గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం తెలిపారు. పరిశ్రమలో వినియోగించే నీటి పునర్వినియోగం, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా గ్రీన్ టెక్నాలజీలను అమలు చేయనున్నామని చెప్పారు. యువత కోసం "ఫ్యూచర్ స్కిల్స్" శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, పరిశ్రమ అవసరాలకు సరిపడే నైపుణ్యాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చి గ్లోబల్ స్థాయి ఉద్యోగ అవకాశాలకు యువతను సిద్ధం చేస్తామని చెప్పారు. స్థానికులకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీకి సూచించినట్లు సీఎం వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి సదుపాయాలు, రహదారులు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, పునరావాస సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోర్ట్ ఆధారిత అభివృద్ధి ద్వారా ఎగుమతులను పెంచి రాష్ట్రానికి విదేశీ మారకద్రవ్యం ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్‌లు, లాజిస్టిక్స్ పార్కులు వంటి అనుబంధ మౌలిక వసతులు కూడా ఈ ప్రాజెక్టుతో కలసి అభివృద్ధి చెందనున్నట్లు పేర్కొన్నారు. విశాఖ--అనకాపల్లి--కాకినాడ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేసి దేశంలోనే వేగంగా ఎదుగుతున్న పారిశ్రామిక బెల్ట్‌గా తీర్చిదిద్దుతామని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్సీఎల్ ఆర్ మిట్టల్ నిప్పాను స్టీలు వంటి అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టడం రాష్ట్రంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ద్వారా పరిశ్రమలకు నీటి సరఫరా, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా గ్లోబల్ కనెక్టివిటీ, మూలపేట పోర్టు ద్వారా ఎగుమతుల విస్తరణ---ఈ మూడు కలిసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి బలమైన మౌలిక వసతులుగా మారనున్నాయని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తామని, గ్రీన్ బెల్ట్స్, విస్తృతంగా వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని సీఎం చెప్పారు. మొత్తంగా, ఈ స్టీల్ ప్రాజెక్టు కేవలం ఉక్కు తయారీ కేంద్రంగా మాత్రమే కాకుండా ఉత్తరాంధ్రను పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ తోడ్పడుతుందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో సోమవారం ఆర్సెలార్ ఎఎంఎన్ఎస్ ఇండియా ప్లాంటుకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.




## గ్రీన్ స్టీల్ ప్లాంట్‌తో ఉత్తరాంధ్రకు
# పారిశ్రామిక ఊపిరి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుండటం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఈ పరిశ్రమ నిర్మాణం చేపడుతున్నారు. తొలి దశలో 8.2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉత్పత్తి ప్రారంభం కానుంది. పర్యావరణానికి అనుకూలంగా, తక్కువ కార్బన్ ఉద్గారాలతో 'గ్రీన్ స్టీల్' తయారీకి ఆధునిక సాంకేతికతను వినియోగించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకతగా నిలుస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. నిర్మాణ దశలోనే పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించబడతాయని, పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పడి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రవాణా, లాజిస్టిక్స్, హౌసింగ్, సేవల రంగాల్లో కూడా అభివృద్ధి వేగం పెరుగనున్నదని చెప్పారు. పారిశ్రామికవేత్త లక్ష్మి నివాస్ మిట్టల్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఏపీపై విశ్వాసంతో ఈ స్థాయి పెట్టుబడులు పెట్టడం రాష్ట్రానికి శుభపరిణామమని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబబు నాయుడి దార్శనికత కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గతంలో పెట్టుబడులు రాష్ట్రం నుంచి వెళ్లిపోయినప్పటికీ, ప్రస్తుతం అనుకూల పారిశ్రామిక విధానాలు, మెరుగైన శాంతిభద్రతలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ వల్ల పెట్టుబడిదారులు తిరిగి రాష్ట్రాన్ని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. కేవలం 18 నెలల్లో ఈ ప్రాజెక్టు శంకుస్థాపన దశకు రావడం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనమని చెప్పారు. 2014–19 మధ్య రాయలసీమలో కియా పరిశ్రమ ఏర్పాటుతో ఆ ప్రాంతంలో జరిగిన మార్పులను ఉదాహరణగా చూపుతూ, ఇప్పుడు అనకాపల్లి ప్రాంతంలో కూడా ఇదే తరహా పారిశ్రామిక వికాసం కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
Tender Notice No. 42/2025-26/SE(WSM)/E.E-II (WSM)/DB/dt : 18.03.2026
**Name of work** - Providing Diversion of dry weather flow drains falling into sea from RK Beach Oota Gedda Drainage to Vintage (Zoom) Bar at Beach Road.
Value of Works (ECV) : Rs. 132.59 Lakhs.
Downloading Starting Date : 20-03-2026
Downloading Ending Date : 04-04-2026
Note : Further details @www.ape.procurement.gov.in
O/o EE-II(WSM) - Contact No. 8187898428
For COMMISSIONER

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## బుసకొట్టాలి ....భయపెట్టాలి!

ప్రస్తుత ప్రపంచ రాజకీయాల్లో ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాలను పరిశీలిస్తే, పురాతన నీతి కథల్లోని ఒక పాము వృత్తాంతం గుర్తుకు రాక మానదు. పూర్వం ఒకానొక సమయంలో ఒక విషసర్పం ఒక బ్రాహ్మణుడిని కరవబోగా, ఆ బ్రాహ్మణుడు శాంతంగా ఆ పాముతో మాట్లాడుతూ.. త్రేతాయుగం, ద్వాపరయుగం నుండి నేటి వరకు పాములను దేవతలుగా కొలుస్తున్నారని, కేవలం ఇతరులను కాటేసి చంపడం వల్లనే వాటికి చెడ్డ పేరు వస్తోందని హితవు చెబుతాడు. ఆ మాటలతో ప్రభావితమైన పాము, ఇకపై ఎవరినీ కరవనని పట్టుబట్టి తన హింసామార్గాన్ని విడిచిపెడుతుంది. అయితే కొన్నాళ్ల తర్వాత ఆ పాము ప్రాణాపాయ స్థితిలో ఉండటం గమనించిన బ్రాహ్మణుడు దానికి కారణం అడగగా.. 'నీ మాట విని నేను కాటేయడం మానేశాను, దాంతో ఎవరికీ నా మీద భయం లేకుండా పోయింది, పిల్లలు సైతం నన్ను కొట్టి హింసిస్తున్నారు' అని ఆ పాము వాపోతుంది. అప్పుడు ఆ బ్రాహ్మణుడు నవ్వుతూ.. 'నేను నిన్ను కరవవద్దని మాత్రమే చెప్పాను కానీ, బుస కొట్టవద్దని చెప్పలేదు కదా' అని అంటాడు. అంటే మనల్ని మనం రక్షించుకోవడానికి మనకున్న శక్తిని ప్రదర్శించి ఎదుటివారిని భయపెట్టాలే తప్ప, అనవసరంగా హాని చేయకూడదని ఆ కథలోని అంతరార్థం.నేటి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉత్తర కొరియా ప్రవర్తన సరిగ్గా ఆ పాము బుస కొట్టినట్లుగానే ఉంటుంది. ఆ దేశ జనాభా, ఆర్థిక వనరులు తక్కువగా ఉన్నప్పటికీ, తన వద్ద ఉన్న అణు ఆయుధాల శక్తితో ప్రపంచ దేశాలను హెచ్చరిస్తూ ఉంటుంది. ఈ 'బుస కొట్టే' వ్యూహం వల్లే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఉత్తర కొరియాతో నేరుగా ఘర్షణకు దిగడానికి భయపడుతున్నాయి. దీనికి భిన్నంగా వెనిజులా వంటి దేశాల విషయంలో అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ అక్కడ ప్రభుత్వాలను అస్థిరపరచడం లేదా గ్రీన్ ల్యాండ్ వంటి ప్రాంతాల మీద కన్నేయడం వంటివి మనం చూస్తున్నాము. అంటే ఏ దేశమైనా తనను తాను రక్షించుకోవాలంటే కనీసం తన వద్ద ఉన్న ఆయుధ సంపత్తిని ప్రదర్శిస్తూ శత్రువుకు భయం పుట్టించాలి, లేదంటే ఇతర దేశాలు ఆక్రమణలకు పాల్పడే అవకాశం ఉంటుంది.ప్రస్తుత యుద్ధ వాతావరణంలో ఇరాన్ కూడా ఇదే తరహా వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇజ్రాయెల్, అమెరికా వంటి శక్తుల నుండి తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, ఇరాన్ తన క్షిపణి వ్యవస్థను, డ్రోన్ సాంకేతికతను ప్రదర్శిస్తూ ప్రాంతీయంగా తన పట్టును నిరూపించుకుంటోంది. కేవలం యుద్ధం చేయడం మాత్రమే కాకుండా, హోర్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాలను నియంత్రించడం ద్వారా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేయగలమని ఇరాన్ నిరూపిస్తోంది. ఆ పాము కథలో చెప్పినట్లుగా, ఇరాన్ ఇప్పుడు తన శక్తిని 'బుస' ద్వారా ప్రపంచానికి చూపిస్తూ తన ఉనికిని చాటుకుంటోంది. ఈ వ్యూహం వల్లే ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఇరాన్ తన పట్టును సడలించుకోకుండా విజయపథం వైపు సాగుతున్నట్లు కనిపిస్తోంది. బలం ఉన్నప్పుడు దానిని ప్రదర్శించడం ద్వారానే శాంతిని కాపాడుకోవచ్చనే సత్యాన్ని ఇరాన్ అనుసరిస్తున్న తీరు స్పష్టం చేస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహం కేవలం తనను తాను రక్షించుకోవడమే కాకుండా, శత్రువుకు తన శక్తి ఏమిటో గుర్తు చేయడం కూడా. ఆ పాత కథలో బ్రాహ్మణుడు చెప్పినట్లుగా, పాము బుస కొట్టడం మానేస్తే దాని ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఇరాన్ ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా అటువంటివే. అమెరికా, ఇజ్రాయెల్ వంటి శక్తులు జరిపిన మెరుపు దాడులు, కీలక నేతల ప్రాణాలను తీయడం వంటి చర్యలతో ఇరాన్ తన మనుగడ కోసం పోరాడాల్సిన స్థితికి చేరుకుంది. అయితే ఇక్కడే ఇరాన్ తన 'బుస'ను ప్రయోగించింది. తన వద్ద ఉన్న అధునాతన క్షిపణులు, డ్రోన్లతో మధ్యప్రాచ్యంలోని శత్రువుల స్థావరాలపై ఎదురుదాడి చేయడమే కాకుండా, ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను వణికించింది. ఇది ఆ పాము బుస కొట్టి తనను తాను కాపాడుకున్న తీరునే గుర్తు చేస్తోంది.ఉత్తర కొరియా వంటి దేశాలను చూసి ప్రపంచం ఎందుకు వెనకడుగు వేస్తుందంటే, అది తన వద్ద ఉన్న అణుశక్తిని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూ 'బుస' కొడుతూనే ఉంటుంది. అదే వ్యూహాన్ని ఇరాన్ ఇప్పుడు అందిపుచ్చుకుంది. వెనిజులాలో అమెరికా జోక్యం చేసుకున్నట్లుగానో, గ్రీన్ ల్యాండ్ వంటి ప్రాంతాల మీద ఆధిపత్యం ప్రదర్శించినట్లుగానో తన విషయంలో జరగకుండా ఉండాలంటే, తన శక్తిని నిరూపించుకోవడమే ఏకైక మార్గమని ఇరాన్ నమ్ముతోంది. అందుకే తన అణ్వాయుధ సామర్థ్యాన్ని, క్షిపణి వ్యవస్థను ఒక రక్షణ కవచంగా వాడుకుంటోంది. ఏ దేశమైనా శాంతిని కోరుకోవడంలో తప్పు లేదు, కానీ ఆ శాంతి బలహీనతగా మారకూడదు. అవసరమైనప్పుడు శత్రువును భయపెట్టే స్థాయి శక్తిని కలిగి ఉండటమే నిజమైన రక్షణ అని ఇరాన్ చర్యలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత యుద్ధం కేవలం ఆయుధాల మధ్య జరుగుతున్నది మాత్రమే కాదు, అది ఉనికిని చాటుకునే పోరాటం. ఇరాన్ తన వ్యూహాలతో శత్రువుకు ఒక స్పష్టమైన సంకేతాన్ని పంపింది. ఒక దేశం తనను తాను కాపాడుకోవాలంటే కేవలం మౌనంగా ఉండటం సరిపోదు, తనపై దాడి చేస్తే కలిగే పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో ప్రపంచానికి చూపించాలి. ఈ క్రమంలోనే ఇరాన్ ఇప్పుడు పటిష్టమైన స్థితిలో కనిపిస్తోంది. యుద్ధం చేయకుండానే శత్రువును నిలువరించగల 'బుస కొట్టే' విద్యను ఇరాన్ ప్రదర్శిస్తోంది. చివరకు ఆ పాము కథలోలాగే, తనను తాను రక్షించుకోవడానికి భయం పుట్టించడమే ఉత్తమ మార్గమని భావిస్తూ, ఇరాన్ తన విజయ తీరాల వైపు అడుగులు వేస్తోంది. శక్తి ఉన్నవాడికే లోకం గౌరవం ఇస్తుందనే చేదు నిజాన్ని ఈ అంతర్జాతీయ పరిణామాలు మరోసారి రుజువు చేస్తున్నాయి.2026 ఫిబ్రవరి 28 నుండి పశ్చిమ ఆసియాలో మొదలైన యుద్ధ మేఘాలు ప్రపంచ రాజకీయ చిత్రపటాన్ని పూర్తిగా మార్చివేస్తున్నాయి. ఇరాన్ తన సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రువులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఆ పాత కథలోని పాము బుస కొట్టినట్లుగానే, ఇరాన్ తన క్షిపణి వ్యవస్థను కేవలం ప్రదర్శనకు మాత్రమే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుల కీలక స్థావరాలను ధ్వంసం చేయడానికి సిద్ధంగా ఉంచుకుంది. అమెరికా ఈ యుద్ధంలో నేరుగా జోక్యం చేసుకోవాలని చూసినప్పటికీ, ఇరాన్ వేసిన ఎత్తుగడల ముందు అగ్రరాజ్యం తలవంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. వెనిజులా లేదా ఇతర బలహీన దేశాల మీద ఆధిపత్యం చలాయించినట్లుగా ఇరాన్ విషయంలో సాధ్యం కాదని అమెరికాకు అర్థమైంది. ముఖ్యంగా ఫిబ్రవరి చివర నుండి జరిగిన దాడుల్లో ఇరాన్ తన స్వదేశీ సాంకేతికతతో తయారైన డ్రోన్లు, హైపర్సోనిక్ క్షిపణులను ప్రయోగించి అగ్రరాజ్యపు రక్షణ కవచాలను ఛేదించింది.ఈ పోరాటంలో ఇరాన్‌కు అగ్రరాజ్యం రష్యా నుండి అందుతున్న మద్దతు అత్యంత కీలకంగా మారింది. ఉక్రెయిన్ యుద్ధ అనుభవంతో ఉన్న రష్యా, ఇరాన్‌కు అవసరమైన నిఘా సమాచారాన్ని, అత్యాధునిక ఆయుధ సహకారాన్ని అందిస్తూ అమెరికా వ్యూహాలను అడ్డుకుంటోంది. చైనా సైతం ఆర్థికంగా ఇరాన్‌కు అండగా నిలుస్తూ ప్రపంచ దేశాలపై అమెరికా విధిస్తున్న ఆంక్షల ప్రభావాన్ని తగ్గించింది. ఉత్తర కొరియా ఏ విధంగానైతే తన అణ్వాయుధ బెదిరింపులతో శత్రువులను దరిచేరనివ్వకుండా రక్షణ పొందుతోందో, ఇరాన్ కూడా ఇప్పుడు అదే స్థాయిలో తన శక్తిని ప్రపంచానికి చాటిచెబుతోంది. అమెరికా తన మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌ను ఒంటరి చేయాలని చూసినా, అది రివర్స్ అయి చివరకు అమెరికానే ఈ ప్రాంతంలో తన పట్టును కోల్పోయి ఓటమి దిశగా సాగుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుత తరుణంలో ఇరాన్ విజయతీరాలకు చేరువవుతుండటం చూస్తుంటే, బుస కొట్టే పాము తనను తాను ఏ విధంగా రక్షించుకుందో అదే సూత్రం ఇక్కడ కనిపిస్తోంది. యుద్ధం అంటే కేవలం ప్రాణాలు తీయడం మాత్రమే కాదు, ప్రత్యర్థిని మానసికంగా దెబ్బతీసి వారు దాడికి దిగకుండా భయపెట్టడం అని ఇరాన్ నిరూపించింది. హోర్ముజ్ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకోవడం ద్వారా ప్రపంచ చమురు సరఫరాను శాసిస్తూ, అమెరికా ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టేయడంలో ఇరాన్ సఫలమైంది. రష్యా, చైనా వంటి దేశాల బలమైన మద్దతుతో ఇరాన్ ఇప్పుడు పశ్చిమ ఆసియాలో తిరుగులేని శక్తిగా అవతరించింది. ఏ దేశమైనా తనను తాను కాపాడుకోవాలంటే శత్రువును హడలెత్తించేలా బుస కొట్టాలని, లేదంటే అగ్రరాజ్యాల ఆక్రమణలకు బలికావాల్సి వస్తుందని ఇరాన్ చర్యలు ప్రపంచానికి హెచ్చరికగా నిలుస్తున్నాయి.

# నరేంద్ర మోదీ.....భారత రాజకీయ ధ్రువతార!

తేజస్విని
హైదరాబాద్

- సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా అంచెలంచెలుగా ఎదిగిన వైనం
- వరుసగా అత్యధిక కాలం రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన మోదీ
- గుజరాత్ మోడల్ అభివృద్ధిని దేశవ్యాప్తంగా చర్చనీయాంశం చేసి తనదైన ముద్ర
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుత నాయకత్వం
- డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, జిఎస్టి వంటి సంస్కరణలతో దేశ గమనంలో మార్పులు



**భారత రాజకీయ యవనికపై తనకంటూ ఒక చెరగని ముద్ర వేసిన నాయకుడు నరేంద్ర మోదీ. సామాన్య నేపథ్యం నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న ఆయన తాజాగా ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా వరుసగా అత్యధిక కాలం ప్రభుత్వ అధినేతగా కొనసాగిన నాయకుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన అలుపెరగని కృషితో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం.**

అక్టోబర్ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఆయన ఏకధాటిగా అధికారంలో కొనసాగుతున్నారు. మొత్తంగా 8931 రోజుల పాటు ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఒక ప్రభుత్వానికి అధినేతగా సేవలందించి ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. భారత రాజకీయ చరిత్రలో ప్రజలచేత ఎన్నికైన ఏ నాయకుడు కూడా ఇంత సుదీర్ఘకాలం పాటు అధికార పీఠంపై కొనసాగలేదు. సిక్కిం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అగ్రస్థానంలో 8930 రోజులతో ఇప్పటివరకూ నిలిచారు. ఆ రికార్డ్ ను మోదీ అధిగమించారు.

### నరేంద్ర మోదీ

నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానం గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైంది. 2001లో అక్టోబర్ 7న ఆయన మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి 2014 వరకు సుమారు 12 ఏళ్లకు పైగా ఆ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.గుజరాత్ మోడల్ అభివృద్ధిని దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం చేసి తనదైన ముద్ర వేశారు.2014లో భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన జాతీయ రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. వరుసగా 2014, 2019, 2024 ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మూడు దశాబ్దాల తర్వాత వరుసగా మూడుసార్లు ప్రధాని అయిన నాయకుడిగా నిలిచారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన పూర్తి చేసిన కాలం కలిపి 8931 రోజులకు చేరుకుంది.ఈ సుదీర్ఘ కాలంలో ఆయన ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, జిఎస్టి వంటి సంస్కరణలతో దేశ గమనాన్ని మార్చారు. ప్రస్తుతం ఎన్నికైన ప్రభుత్వ అధినేతగా అత్యధిక కాలం పనిచేసిన భారతీయుడిగా ఆయన రికార్డు సృష్టించారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై బలమైన శక్తిగా ఎదుగుతోంది.

### జవహర్ లాల్ నెహ్రూ




భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1964 మే 27న ఆయన మరణించే వరకు నిరంతరాయంగా ప్రధానిగా కొనసాగారు. మొత్తంగా 16 సంవత్సరాల 286 రోజుల పాటు ఆయన పదవిలో ఉండి రికార్డు సృష్టించారు. నెహ్రూ హయాం లోనే భారతదేశం పారిశ్రామికంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పునాదులు వేసుకుంది. ఐఐటిలు, భారీ ప్రాజెక్టుల నిర్మాణం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ప్రజల నాడిని ఎరిగిన నాయకుడిగా ఆయన వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయ పథంలో నడిపించారు. ఇప్పటికీ అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న రికార్డు నెహ్రూ పేరిటే ఉంది.ప్రస్తుతం నరేంద్ర మోదీ తదుపరి లక్ష్యం నెహ్రూ నెలకొల్పిన ఈ సుదీర్ఘ కాలపు రికార్డును అధిగమించడమే. మోదీ తన మూడవ దఫా పదవీకాలాన్ని పూర్తి చేసే క్రమంలో నెహ్రూ రికార్డుకు చేరువవుతారు. భారత రాజకీయాల్లో ఈ ఇద్దరు నాయకులు వేర్వేరు కాలాల్లో దేశాన్ని ప్రభావితం చేసిన గొప్ప ధ్రువతారలుగా నిలుస్తారు.

### పవన్ కుమార్ చామ్లింగ్



సిక్కిం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అగ్రస్థానంలో నిలిచారు. 1994 డిసెంబర్ 12న ఆయన మొదటిసారి బాధ్యతలు చేపట్టారు. వరుసగా ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఎన్నికై 24 సంవత్సరాల 165 రోజుల పాటు ఆ పదవిలో కొనసాగడం ఒక అద్భుతం. ఆయన నాయకత్వంలో సిక్కిం రాష్ట్రం పర్యాటక రంగంలో, పర్యావరణ పరిరక్షణలో ఎన్నో అవార్డులను అందుకుంది. ముఖ్యంగా సిక్కింను పూర్తిగా సేంద్రీయ వ్యవసాయ రాష్ట్రంగా మార్చడంలో ఆయన కృషి అనన్యం. చిన్న రాష్ట్రమైనప్పటికీ దేశ రాజకీయాల్లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చామ్లింగ్, జ్యోతి బసు రికార్డును అధిగమించి భారత్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఆయన పాలన ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచింది. పర్వత ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో ఆయన సఫలీకృతమయ్యారు.

### నవీన్ పట్నాయక్



ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచారు. 2000 మార్చి 5న ఆయన మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి 2024 జూన్ వరకు సుమారు 24 సంవత్సరాల 98 రోజుల పాటు ఒడిశా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు.రాజకీయాల్లోకి రాకముందు ఆయనకు పెద్దగా అనుభవం లేకపోయినా, తనదైన నిరాడంబరతతో ప్రజలకు చేరువయ్యారు. విపత్తు నిర్వహణలో ఒడిశాను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఒడిశా ముఖచిత్రాన్ని మార్చేశాయి.బిజు జనతా దళ్ అధినేతగా ఆయన వరుసగా ఐదుసార్లు ఎన్నికల్లో విజయం సాధించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, అత్యధిక కాలం పాలించిన నాయకుడిగా ఆయన సాధించిన ఘనత మరువలేనిది. ఒడిశా అభివృద్ధిని తన భుజస్కందాలపై మోసి ఒక ఆధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దారు.

### జ్యోతి బసు




పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ దిగ్గజం జ్యోతి బసు భారత రాజకీయాల్లో ఒక ధ్రువతార. ఆయన 1977 జూన్ 21 నుండి 2000 నవంబర్ 6 వరకు నిరంతరాయంగా 23 సంవత్సరాల 137 రోజుల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించారు. వామపక్ష భావజాలంతో బెంగాల్ రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించారు. ఆయన హయాంలో బెంగాల్‌లో భూ సంస్కరణలు విప్లవాత్మకంగా అమలు చేయబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వరుసగా ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అప్పట్లో దేశంలోనే అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. జ్యోతి బసు తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆదర్శాలను పాటించారు. 1996లో ఆయనకు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ, పార్టీ నిర్ణయం మేరకు దానిని వదులుకున్నారు. రాజకీయ నిబద్ధతకు, సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోతుంది.

### గెగాంగ్ అపాంగ్



అరుణాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో గెగాంగ్ అపాంగ్ ఒక అజేయమైన శక్తిగా నిలిచారు. ఆయన ఆ రాష్ట్రానికి 22 సంవత్సరాల 250 రోజుల పాటు ముఖ్య మంత్రిగా సేవలు అందించారు. ఈయన తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో వివిధ పార్టీల తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ, ప్రజల మద్దతును మాత్రం నిలబెట్టుకోగలిగారు. విద్యుత్ సౌకర్యాల విస్తరణలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1980లో మొదటిసారి ముఖ్యమంత్రి అయిన ఆయన, 1999 వరకు నిరంతరాయంగా పాలించారు.ఆ తర్వాత కూడా 2003 నుంచి 2007 వరకు మరొక విడత ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈశాన్య భారత రాజకీయాల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న నాయకుల్లో ఈయన ఒకరు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు నేటికీ అరుణాచల్ ప్రదేశ్ ప్రగతికి తోడ్పడుతున్నాయి.

### లాల్ థన్వాలా



మిజోరం రాష్ట్ర రాజకీయ యవనికపై లాల్ థన్వాలా పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఆయన మొత్తం ఐదు పర్యాయాలు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొత్తంగా 22 సంవత్సరాల 60 రోజుల పాటు ముఖ్యమంత్రి పదవిలో ఉండి రికార్డు సృష్టించారు. మిజోరం శాంతి ఒప్పందం తర్వాత రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది. విద్య, ఆరోగ్య రంగాల్లో మిజోరం దేశంలోనే అగ్రస్థానంలో నిలవడానికి ఆయన వేసిన ప్రణాళికలే కారణం. గిరిజన సంస్కృతిని కాపాడుతూనే ఆధునికత వైపు రాష్ట్రాన్ని నడిపించారు.ఈయన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సుదీర్ఘకాలం పోరాడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో ఆయన చూపిన చొరవ జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రుల జాబితాలో ఈయన అగ్రవరుసలో నిలుస్తారు.

### వీరభద్ర సింగ్



హిమాచల్ ప్రదేశ్ అభివృద్ధి ప్రదాతగా వీరభద్ర సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రజలు పిలుచుకుంటారు. ఆయన ఆరు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై, సుమారు 21 సంవత్సరాల 11 రోజుల పాటు రాష్ట్రాన్ని పాలించారు. రాజ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పర్వత ప్రాంత రాష్ట్రమైన హిమాచల్‌లో ఆపిల్ సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఆయనది ప్రధాన పాత్ర. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆదాయ వనరుగా మార్చడంలో ఆయన చూపిన దూరదృష్టి అద్భుతం. ప్రతి పల్లెకు రహదారి సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా ఆయన పాలన సాగింది.ఈయన కేంద్ర మంత్రిగా కూడా దేశానికి సేవలందించారు, కానీ హిమాచల్ రాజకీయాల్లోనే ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విద్య, వైద్యం అందేలా ఆయన చేసిన సంస్కరణలు నేటికీ ప్రజల స్మరణలో ఉన్నాయి. సుదీర్ఘకాలం ప్రజల ఆదరణ పొందిన అరుదైన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.నరేంద్ర మోదీ ప్రస్థానం నుంచి వీరభద్ర సింగ్ వరకు, వీరంతా భారత ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని దశాబ్దాల పాటు గెలుచుకున్న నాయకులు. వీరి రికార్డులు కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, వారి పట్ల ప్రజలకున్న అచంచలమైన విశ్వాసానికి ప్రతీకలు.

నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఒక అసాధారణ అధ్యాయాన్ని లిఖించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఆయన అధికార పీఠంపై అప్రతిహతంగా కొనసాగుతున్నారు. ఒక రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేయడమే కాకుండా, దేశ ప్రధానమంత్రిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై మొత్తం 8931 రోజుల పాటు ప్రభుత్వ అధినేతగా సేవలందించడం ఒక అరుదైన రికార్డు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నికైన ఏ నాయకుడు కూడా ఇంత సుదీర్ఘకాలం పాటు విరామం లేకుండా కార్యనిర్వాహక శాఖకు నాయకత్వం వహించలేదు. క్షేత్రస్థాయి కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి, దేశ ప్రధానిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుజరాత్ రాష్ట్రాన్ని ఆర్థికంగా, పారిశ్రామికంగా బలోపేతం చేసిన మోదీ, 2014లో 'సబ్ కా సాత్ - సబ్ కా వికాస్' అనే నినాదంతో జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. గత పదేళ్లకు పైగా ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అంతర్గత, విదేశీ విధానాలను సమూలంగా మార్చివేశాయి. ఆర్టికల్ 370 రద్దు, డిజిటల్ విప్లవం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ఆయన తనదైన ముద్ర వేశారు. కేవలం సంఖ్యల పరంగానే కాకుండా, రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడంలో కూడా ఆయన పాత్ర కీలకమైంది. 8931 రోజుల ఈ ప్రస్థానం కేవలం కాలానికి సంబంధించినది మాత్రమే కాదు, అది ఒక నాయకుడిపై ప్రజలకున్న అచంచలమైన నమ్మకానికి నిదర్శనం.ప్రస్తుతం మోదీ ముందున్న అతిపెద్ద లక్ష్యం భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నెలకొల్పిన సుదీర్ఘకాలపు రికార్డును అధిగమించడం. నెహ్రూ 16 ఏళ్ల 286 రోజుల పాటు ప్రధానిగా పనిచేయగా, మోదీ తన మూడవ దఫా పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసే క్రమంలో ఆ మైలురాయిని కూడా చేరుకోనున్నారు. ఇప్పటికే ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజపేయి వంటి దిగ్గజాల రికార్డులను అధిగమించిన ఆయన, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. రాబోయే కాలంలో ఆయన సాధించబోయే ప్రతి రోజు భారత రాజకీయాల్లో ఒక కొత్త రికార్డుగా నమోదు కానుంది.మొత్తం మీద చూస్తే, నరేంద్ర మోదీ సాధించిన ఈ 8931 రోజుల ప్రస్థానం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక అసాధారణ మైలురాయిగా నిలిచిపోతుంది. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి దేశ అత్యున్నత పీఠం వరకు ఎదిగి, దశాబ్దాల పాటు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం సామాన్యమైన విషయం కాదు. పవన్ కుమార్ చామ్లింగ్, నవీన్ పట్నాయక్ వంటి సుదీర్ఘకాలం పనిచేసిన ముఖ్యమంత్రుల సరసన చేరడమే కాకుండా, ఇప్పుడు జవహర్ లాల్ నెహ్రూ నెలకొల్పిన అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి రికార్డును అధిగమించే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఈ సుదీర్ఘ కాలపు పాలన కేవలం అధికార రికార్డులకే పరిమితం కాకుండా, దేశాభివృద్ధిలో ఆయన చూపిన చొరవ, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప రాజకీయ పాఠంగా మిగిలిపోతాయి. రాజకీయ స్థిరత్వం, బలమైన నాయకత్వం ఉన్నప్పుడు దేశం

# యావత్తు సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్

-బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660),

ఇటీవల శంషాబాద్ ప్రాంతంలోని ఫాం హౌస్ లో డ్రగ్స్ పార్టీ చేసుకుంటూ ఏపీకి చెందిన టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,అతని తమ్ముడు రితీష్ రెడ్డి,ఢిల్లీకి చెందిన నమిత్ శర్మతో పాటు ఇతరులు నలుగురు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి పట్టుబడిన విషయం మనందరికీ విధితమే.అయితే వీరిలో స్టేషన్ బెయిల్ పొందిన నిందితుడు ఏపీకి చెందిన టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ మినహా మిగిలిన ఏడుగురు నిందితులను ఇప్పటికే సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారణ చేశారు కూడా.అంతేకాదు డ్రగ్స్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గన్ ఫైరింగ్ సైతం చేయడంతో ఇప్పటికే ఆయన చుట్టూ ఉచ్చు చాలా లోతుగా బిగుసుకుంటుంది.అదేమాదిరి డ్రగ్స్ మూలాలపై దృష్టి పెట్టిన పోలీసులు ఫాం హౌస్ కేంద్రంగా ఏయే రకాల దందాలు కొనసాగుతున్నాయి అనే విషయాలను వెలికితీస్తున్నారు.మరోవైపు అసైన్డ్ భూమిలో వున్న రోహిత్ రెడ్డి ఫాంహౌస్ ను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులకు లేఖ రాస్తామని పోలీసులు ఇప్పటికే సమాచారం ఇచ్చిన విషయం మనందరికీ తెలిసిన విషయమే.అంతేకాదు డ్రగ్స్ సరఫరా ఎక్కడి నుంచి వచ్చింది ఎవరు సరఫరా చేశారు,ఈయన గారి ఫాంహౌస్ లో ఎంతకాలం నుంచి డ్రగ్స్ పార్టీలు జరుగుతున్నాయి,డ్రగ్స్ పార్టీలో ప్రదానంగా ఏమి చర్చించుకుంటున్నారు అనే విషయంను కూడా రాబట్టే జరిగిందనే కోణం నుంచి కూడా పోలీసులు ఆరా తీయడాన్ని బట్టి వారు ఈ కేసును ఏస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో,ఎంతటి పకడ్బందీగా ఈ డ్రగ్స్ కేసును ఇంటరాగేషన్ చేస్తున్నారో మనం ఇట్టే ఊహించవచ్చు.

ఏదిఏమైన చాప కింద నీరులా విస్తరిస్తున్న ఈ డ్రగ్స్ మాఫియాకు చెక్ పెట్టి,ఈ డ్రగ్స్ వినియోగం ఈ సమాజాన్ని,ఈ సమాజంలోని ప్రజల ఆరోగ్యాన్ని ఏ స్థాయిలో భ్రష్టు పట్టిస్తున్నాదో,వారిని ఆర్థికంగా అత్యంత దయనీయ స్థితికి నెట్టివేయడంతో పాటు వారి అమూల్యమైన జీవితాలను బాగా చితికిపోయేలా చేసి అదొగతిపాలు చేస్తూన్న ఈ డ్రగ్స్ భూతాన్ని కుక్కటివేళ్ళతో సహా పేకలించి,వాటి వినియోగంపై సైతం ఉక్కుపాదం మోపి,కోరడా గుళిపించాల్సిన గురుతర బాధ్యత ముమ్మాటికీ మన పోలీస్ డిపార్ట్మెంట్ వారిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఏమైనా ఈ డ్రగ్స్ పెనుభూతం అనేది యావత్తు మానవాళికి ఓ పెనుశాపంగా పరిణమించడంతో పాటు, వారి విలువైన జీవితాల్లో వెలుగులు అదృశ్యం అయ్యి కారు చీకట్లు కమ్ముకునేలా చేసి వారి బ్రతుకులు కుక్కలు చింపిన విస్తరిలా మారేలా చేసే ఈ విషనాగు, త్రాచుపాము వంటి డ్రగ్స్ మాఫియాను అంతం చేయడానికి ఒక్క పోలీస్ డిపార్ట్మెంట్ వారే కాదు, బాధ్యత గల ప్రతి పౌరుడు కూడా ఓ యుద్ధ ప్రాతిపదికన తీవ్ర కృషి సల్పి ఈ డ్రగ్స్ వాడకాన్ని, వినియోగాన్ని నామరూపాల్లేకుండా చేస్తే ఈ తల ఎత్తుకొని మరీ జీవనం సాగించుకోగలుగుతారు.ఇక మానవాళి జీవితాలతో ఆటలాడుకునే ఈ డ్రగ్స్ పెనుభూతాన్ని తరిమి తరిమి కొట్టి మన జీవితాలను ఉద్దరించుకునే సువర్ణ అవకాశం,వజ్రాయుధం మన సురక్షితమైన హస్తాల్లోనే నిర్లిప్తమై వుంది అనే మాట అక్షర సత్యం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## అడోబ్ భారత విభాగానికి కొత్త ఉపాధ్యక్షుడు నియామకం



భారతదేశంలో సృజనాత్మక ఉత్పత్తుల విభాగాన్ని బలోపేతం చేయడానికి శామిక్ బసును ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు సంస్థ ప్రకటించింది. నోయిడా కేంద్రంగా పనిచేస్తూ ఆయన ఇంజినీరింగ్ మరియు ఉత్పత్తి నిర్వహణ బృందాలను నడిపించనున్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సృజనాత్మక పరిష్కారాల్లో భారతదేశానికి ఉన్న ప్రాధాన్యతను మరింత పెంచడంలో ఈ నియామకం కీలకంగా భావిస్తున్నారు. గతంలో పెద్ద స్థాయి సాంకేతిక వేదికల అభివృద్ధిలో అనుభవం ఉన్న ఆయన, సంస్థ యొక్క భవిష్యత్ అభివృద్ధికి తోడ్పడనున్నారు.

## ఆరోగ్య బీమా సలహాదారుల సేవలకు గౌరవం




భారత ఆరోగ్య బీమా రంగంలో తొలిసారిగా, నివా బూపా సంస్థ సలహాదారుల విశిష్ట సేవలను గుర్తిస్తూ ఒక ప్రత్యేక గ్రంథాన్ని విడుదల చేసింది. ఇందులో 40 మంది సలహాదారుల ప్రేరణాత్మక కథలను వివరించి, వారు వైద్య అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు అందించిన సహాయం, క్లిష్టమైన ప్రక్రియల్లో చేసిన మార్గదర్శకత్వం వంటి అంశాలను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం ద్వారా సలహాదారుల పాత్రను గౌరవించడం మాత్రమే కాకుండా, మరింత మంది ఈ వృత్తిలో చేరేందుకు ప్రేరణ కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
ప్రస్తుతం దేశంలో ఆరోగ్య బీమా విస్తరణ ఇంకా తక్కువ స్థాయిలో ఉండటంతో, ఈ రంగంలో సలహాదారుల అవసరం మరింత పెరిగింది. వారి సహకారం ప్రజలకు భద్రత కల్పించడంలో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో శిక్షణా కార్యక్రమాల ద్వారా మరిన్ని నైపుణ్యాలతో సలహాదారులను తయారు చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్షణ అందించాలనే జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని భావిస్తున్నారు.

## ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో భారీ హెచ్‌డీఆర్ తెర ప్రారంభం





హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ అత్యాధునిక సాంకేతికతతో కొత్త ప్రీమియం చిత్ర ప్రదర్శన అనుభవాన్ని అందిస్తూ భారీ హెచ్‌డీఆర్ తెరతో కూడిన ప్రత్యేక ప్రదర్శన వందిరాన్ని ప్రారంభించింది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా చిత్రాల ప్రకాశం, రంగుల లోతు, స్పష్టత మరింత మెరుగుపడి ప్రేక్షకులకు విశేషమైన అనుభూతిని కలిగించనుంది. ప్రత్యేక కాంతి సాంకేతికత ఆధారంగా పనిచేసే ఈ ప్రదర్శన పద్ధతి, చిత్రాలను మరింత సహజంగా చూపించగలదు.
ఇది మాత్రమే కాకుండా, ఈ ప్రదర్శన మందిరం పూర్తిగా పునర్నిర్మాణం చేయబడింది. మెరుగైన కూర్చునే సౌకర్యాలు, శబ్ద వ్యవస్థ, అంతర్గత రూపకల్పనతో ప్రేక్షకులకు అత్యుత్తమ వాతావరణాన్ని కల్పించారు. ప్రసాద్ మల్టీప్లెక్స్ గతంలో కూడా ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెట్టి ప్రత్యేక గుర్తింపు పొందగా, తాజా ప్రారంభంతో మరోసారి ప్రేక్షకులకు కొత్త స్థాయి అనుభవాన్ని అందించేందుకు ముందడుగు వేసింది.

## మ్యాక్స్ ఫ్యాషన్ ఇరవై సంవత్సరాల ఘనోత్సవం




ముంబైలో జరిగిన ప్రముఖ ఫ్యాషన్ వేడుకలో మ్యాక్స్ ఫ్యాషన్ తన ఇరవై సంవత్సరాల ప్రయాణాన్ని ప్రత్యేకంగా జరుపుకుంది. ప్రముఖ సినీ నటులు సిద్ధాంత్ చతుర్వేది, ఆలయ ఎఫ్, కల్కి కోచ్లిన్ ర్యాంప్‌పై తమ ప్రత్యేక శైలితో ఆకట్టుకుని, ఈ ప్రదర్శనను మరింత ఆకర్షణీయంగా మార్చారు. సాంప్రదాయ ప్రదర్శనలా కాకుండా, యువత ఫ్యాషన్ ధోరణులను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ ప్రదర్శనలో నగర శైలి, క్రీడా ప్రేరణతో కూడిన దుస్తులు, సాధారణ రోజువారీ ఫ్యాషన్ వంటి విభిన్న రూపాలను చూపించారు. రంగుల సమ్మేళనం, సౌకర్యవంతమైన డిజైన్‌లు, ఆధునికతతో కూడిన శైలులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా ఫ్యాషన్ అంటే వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఒక భావన అని సంస్థ స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని కొత్త ధోరణులను తీసుకురానున్నట్లు తెలియజేసింది.

## వివో వై యాభై ఒకటి ప్రో శక్తివంతమైన ఫోన్




వివో సంస్థ విడుదల చేసిన వై యాభై ఒకటి ప్రో స్మార్ట్ ఫోన్ రోజువారీ వినియోగానికి అనుకూలంగా శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీ సామర్థ్యం మరియు ఆధునిక సాంకేతిక లక్షణాలతో ఆకట్టుకుంటోంది. శక్తివంతమైన ప్రాసెసర్, ఎక్కువ మెమరీ, విస్తృత నిల్వ సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు, భారీ బ్యాటరీ రెండు రోజుల వరకు నిలబడేలా రూపొందించబడింది. వేగవంతమైన ఛార్జింగ్, ఇతర పరికరాలను ఛార్జ్ చేసే సౌకర్యం కూడా ఇందులో ఉన్నాయి.
ఫోటోగ్రఫీ కోసం ఉన్నత నాణ్యత కెమెరా, కృత్రిమ మేధస్సు ఆధారిత సదుపాయాలు, వీడియో రికార్డింగ్ సామర్థ్యం ఈ ఫోన్‌ను మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. పెద్ద తెర, మృదువైన దృశ్య అనుభవం, శక్తివంతమైన ధ్వని వ్యవస్థ వినోదాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే నీరు, ధూళి నిరోధకతతో పాటు బలమైన నిర్మాణం ఉండటం వల్ల ఇది దీర్ఘకాలిక వినియోగానికి అనుకూలంగా ఉంటుంది. ఫిలిప్స్ వన్‌చెఫ్ మార్చి 19వ తేదీ నుండి క్రోమా, రిలయన్స్ డిజిటల్, విజయ్ సేల్స్, అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్‌తో సహా ప్రముఖ రిటైల్ స్టోర్లు మరియు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంటుంది.
వన్-చెఫ్ ధర రూ. 19,995/- మార్చి 19 నుండి

## సెన్సెక్స్ భారీ పతనం.. మదుపర్లకు లక్షల కోట్లు నష్టం



దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఒకే రోజు దాదాపు 1800 పాయింట్ల మేర పడిపోవడంతో మదుపర్లలో ఆందోళన నెలకొంది. మార్కెట్ ప్రారంభం నుంచే నష్టాల్లో కొనసాగి చివరకు భారీ క్షీణతతో ముగిసింది. నిఫ్టీ కూడా గణనీయంగా పడిపడి ముఖ్యమైన స్థాయికి కాస్త పైగా నిలిచింది.
ఈ పతనం వల్ల మదుపర్ల సంపదకు పెద్ద దెబ్బ తగిలింది. ఒక్కరోజులోనే సుమారు 14 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. మొత్తం మార్కెట్ విలువ కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఈ పరిణామం పెట్టుబడిదారుల్లో భయాందోళనలు పెంచింది.
ప్రపంచ స్థాయిలో పెరుగుతున్న ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రధాన ప్రభావం చూపాయి. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత తీవ్రమవుతుండటం వల్ల పెట్టుబడిదారులు జాగ్రత్త వైఖరిని అవలంబిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఘర్షణలు ప్రపంచ మార్కెట్లను కుదిపేశాయి.
చమురు ధరల పెరుగుదల కూడా మార్కెట్ పతనానికి ముఖ్య కారణంగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశముండటంతో ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.
రూపాయి విలువ కూడా డాలరుతో పోలిస్తే భారీగా పడిపోయింది. తొలిసారిగా రూపాయి విలువ 94 మార్కును దాటడం గమనార్హం. ఇది దిగుమతుల ఖర్చును పెంచడంతో పాటు పెట్టుబడులపై ఒత్తిడి పెంచుతోంది.
విదేశీ సంస్థాగత మదుపర్లు పెద్ద ఎత్తున అమ్మకాలు కొనసాగించడం మార్కెట్‌పై మరో దెబ్బగా మారింది. గత కొన్ని రోజులుగా వారు భారీగా షేర్లను విక్రయిస్తూ వస్తున్నారు. ఈ ధోరణి మార్కెట్ నష్టాలను మరింతగా పెంచింది.
అమెరికాలో ప్రభుత్వ బాండ్లపై రాబడులు పెరగడం కూడా పెట్టుబడులను అక్కడికి మళ్లేలా చేసింది. దీనివల్ల భారత మార్కెట్‌లో పెట్టుబడులు తగ్గి సూచీలు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కూడా నష్టాలు కొనసాగడం మన మార్కెట్లపై ప్రభావం చూపింది.
ఇవన్నీ కలిసి మార్కెట్‌లో నెగటివ్ వాతావరణాన్ని సృష్టించాయి. ఇంధన ధరల పెరుగుదలతో పరిశ్రమలపై కూడా ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మార్కెట్ స్థిరత్వం కోసం పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

## హెచ్‌డిఎఫ్‌సి కొత్త ఆప్షన్ ట్రేడింగ్ వేదిక ప్రారంభం





హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సంస్థ నెక్స్ట్ ఆప్షన్ అనే ఆధునిక వేదికను ప్రారంభించింది. ఇది చిన్న పెట్టుబడిదారులకు భవిష్యత్ ఒప్పందాలు మరియు ఎంపికల వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రూపొందించబడింది. ఒకే వేదికలో విశ్లేషణ, వ్యూహ రూపకల్పన, వ్యాపార అమలు వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండటం దీని ప్రత్యేకత.
ఈ వేదిక ద్వారా వినియోగదారులు వివిధ వ్యూహాలను ముందుగానే రూపొందించి వాటి లాభ నష్టాలను అంచనా వేసుకోవచ్చు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇది సహాయపడుతుంది. ప్రత్యేకంగా బహుళ దశల వ్యూహాలను సులభంగా అమలు చేయగలగడం ఒక ప్రధాన ప్రయోజనం.
ఇందులో ఉన్న స్మార్ట్ సదుపాయాలు పెట్టుబడిదారుల అభిప్రాయాల ఆధారంగా తగిన వ్యూహాలను సూచిస్తాయి. మార్కెట్ పెరుగుదల, పడిపోవడం లేదా స్థిరత్వం వంటి పరిస్థితులకు అనుగుణంగా లాభనష్టాల వివరాలు కూడా చూపిస్తాయి. దీని వల్ల కొత్తగా ట్రేడింగ్ చేసే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది.
అదేవిధంగా ఆధునిక విశ్లేషణ పద్ధతులు, ప్రత్యక్ష సమాచారం, మార్పులపై గమనికలు వంటి అంశాలు పెట్టుబడిదారులకు మరింత అవగాహన కల్పిస్తాయి. ఈ వేదిక ద్వారా వ్యూహాల పనితీరును ఒకే చోట పరిశీలించవచ్చు.
మొత్తంగా ఈ కొత్త వేదిక ద్వారా ట్రేడింగ్ ప్రక్రియను సరళీకృతం చేసి పెట్టుబడిదారులకు మెరుగైన అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు వచ్చింది. భారతీయ పెట్టుబడిదారులు మరింత ప్రణాళికాబద్ధంగా వ్యాపారం చేయడానికి ఇది దోహదపడనుంది.

## టాటా ఏఐఏ మూడు కొత్త నిధులు ప్రారంభం



టాటా ఏఐఏ జీవిత బీమా సంస్థ పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలను అందిస్తూ మూడు కొత్త నిధులను ప్రారంభించింది. దేశీయ ఆవిష్కరణ రంగం మరియు ప్రపంచ సాంకేతిక అభివృద్ధి అవకాశాలను వినియోగించుకునేలా ఈ నిధులను రూపొందించారు. బీమా రక్షణతో పాటు సంపద సృష్టికి వీటిని అనుసంధానించడం ప్రత్యేకతగా నిలుస్తోంది.
ఈ నిధుల్లో ఒకటి పెద్ద మరియు మధ్యస్థ కంపెనీలలో పెట్టుబడులు పెట్టి దీర్ఘకాలిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకోగా, మరొకటి పదవీవిరమణ కోసం దీర్ఘకాలిక సంపద సృష్టిని ప్రోత్సహిస్తుంది. మూడవ నిధి ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు మరియు సాంకేతిక రంగాల్లో ఉన్న ప్రముఖ సంస్థల్లో పెట్టుబడులు పెట్టే విధంగా రూపొందించబడింది. పెట్టుబడిదారులు దేశీయంగా మరియు అంతర్జాతీయంగా విస్తరించిన అవకాశాలను పొందేలా ఈ నిధులు సహాయపడతాయి. ముఖ్యంగా సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమయంలో వీటిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మంచి లాభాల అవకాశాలు ఉన్నాయని సంస్థ భావిస్తోంది.
అదనంగా, ఈ నిధులు బీమా రక్షణతో కలిపి ఉండటం వల్ల పెట్టుబడిదారులు తమ కుటుంబ భవిష్యత్తును కూడా సురక్షితం చేసుకోవచ్చు. ఈ విధంగా సంపద సృష్టి మరియు భద్రత రెండింటినీ కలిపిన సమగ్ర పరిష్కారంగా ఈ నిధులు ఉపయోగపడతాయి.
భారతదేశం మరియు ప్రపంచం రెండూ వేగవంతమైన సాంకేతిక పురోగతిని సాధిస్తున్నాయి. టాటా ఏఐఏ లార్జ్ మిడ్ క్యాప్ ఇన్నోవేషన్ ఫండ్, భారతదేశపు ఆవిష్కరణల ఆధారిత వృద్ధిలో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని అందిస్తుంది.
అదే సమయంలో, టాటా ఏఐఏ గ్లోబల్ ఏఐ & టెక్నాలజీ లీడర్స్ ఫండ్, ప్రపంచవ్యాప్త సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి పెట్టుబడిదారులకు వీలు కల్పిస్తుంది. అదనంగా, టాటా ఏఐఏ లార్జ్ మిడ్ క్యాప్ ఇన్నోవేషన్ పెన్షన్ ఫండ్, భారతదేశం యొక్క పెరుగుతున్న ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను సద్వినియోగం చేసుకుంటూ, పెట్టుబడిదారులకు పదవీ విరమణ కోసం ప్రణాళిక వేసుకోవడానికి ఒక క్రమబద్ధమైన మార్గాన్ని అందిస్తుంది.
టాటా ఏఐఏ యొక్క యూలిప్ పరిష్కారాల ద్వారా జీవిత బీమా రక్షణను పొందుతూ, ఈ దీర్ఘకాలిక మెగాట్రెండ్‌ల నుండి ప్రయోజనం పొందడానికి ఇప్పుడు పెట్టుబడి పెట్టడం ఒక సకాల అవకాశాన్ని అందిస్తుంది. ఈ రెండు ఫండ్‌లు గణనీయమైన వృద్ధిని సాధించడానికి మంచి స్థితిలో ఉన్నాయి, కాబట్టి పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయం. మరిన్ని వివరాల కోసం, www.tataaia.com ను సందర్శించండి.

## వృద్ధాప్యంలో ఆనంద జీవనం ఆరోగ్యంపై జాగ్రత్త




వృద్ధాప్యంలో కూడా ఆనందం, గౌరవం, ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపునిస్తూ ఒక జాతీయ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు మహేంద్ర సింగ్ ధోని పాల్గొని ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమం ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల సమస్యలు వంటి వయస్సుతో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాలని సూచిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చని తెలియజేస్తోంది.
దేశంలో వృద్ధులలో జీవనశైలి మార్పుల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. గుండె వ్యాధులు ఎక్కువ మరణాలకు కారణమవుతుండగా, అధిక బరువు, వ్యాయామం లోపం వల్ల ఇతర సమస్యలు కూడా పెరుగుతున్నాయి. మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలు కూడా విస్తృతంగా కనిపిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో ముందస్తు పరీక్షలు, సరైన ఆహారం, శారీరక వ్యాయామం వంటి చర్యలు చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా వృద్ధాప్యంలో కూడా స్వతంత్రంగా జీవించే అవకాశం ఉంటుంది.
ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలని పిలుపునిస్తోంది. ముఖ్యంగా యువత తమ పెద్దలతో సమయం గడపడం, వారికి సహాయం చేయడం, వారి ఆనందాన్ని పంచుకోవడం వంటి విషయాలను ప్రోత్సహిస్తోంది. భావోద్వేగ అనుబంధం కూడా ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని పేర్కొంటోంది.
మొత్తంగా ఈ ఉద్యమం వృద్ధాప్యాన్ని ఆనందంగా గడపాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, కుటుంబ బంధాలను బలోపేతం చేయాలని సందేశాన్ని ఇస్తోంది. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోంది.

## హైదరాబాద్ వేసవిలో వినోదాల సందడి ప్రారంభం




వేసవి కాలంలో హైదరాబాద్ నగరంలో వినోదాల సందడి మొదలైంది. కుటుంబాలతో, స్నేహితులతో కలిసి సమయం గడపాలనుకునే వారికి అనేక ఆకర్షణీయ ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయి. వినోద పార్కులు, ఆటల కేంద్రాలు, సృజనాత్మక కార్యక్రమాలు ఇలా ప్రతి ఒక్కరి అభిరుచికి తగ్గ అనుభవాలు నగరంలో ఏర్పాటు చేయబడ్డాయి. వేసవి వేడిని మరచిపోయేలా ఈ ప్రదేశాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రముఖ చిత్రనగరం, వినోద పార్కులు, నీటి ఆటల కేంద్రాలు వంటి ప్రదేశాలు సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నాయి. పెద్దలు, చిన్నారులు అందరూ ఆనందించేందుకు అనువైన రైడ్లు, ఆటలు, కార్యక్రమాలు ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా కుటుంబాలతో గడిపే సమయాన్ని మరింత మధురంగా మార్చే అవకాశాలు కలుగుతున్నాయి. మంచు అనుభవాన్ని అందించే అంతర్గత వినోద కేంద్రాలు కూడా నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వేడికాలంలో చల్లని వాతావరణంలో మంచుతో ఆటలు ఆడే అవకాశం సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఈ ప్రదేశాలు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నాయి.
ఆటల ప్రియులకు ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఆభాసిక ఆటల కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. స్నేహితులతో కలిసి జట్టు ఆటలు ఆడే అవకాశం, సాహసభరిత అనుభవాలు ఇక్కడ పొందవచ్చు. వినోదంతో పాటు ఉత్సాహాన్ని పెంచే విధంగా ఈ కేంద్రాలు రూపొందించబడ్డాయి.
చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆటల ప్రదేశాలు కూడా ఉన్నాయి. వారి సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు, సురక్షితమైన ఆటల వాతావరణం కుటుంబాలను ఆకర్షిస్తోంది. పుట్టినరోజులు, ప్రత్యేక వేడుకలు నిర్వహించుకునేందుకు కూడా అనువైన సదుపాయాలు కలవు.
అదనంగా సాంస్కృతిక, చారిత్రక ప్రదేశాలు సందర్శించాలనుకునే వారికి కూడా మంచి అవకాశాలు ఉన్నాయి. ఈ వేసవిలో నగరంలోని ఈ వివిధ వినోదాల ద్వారా ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా సమయాన్ని ఆనందంగా గడపవచ్చు.

## ఫిలిప్స్ వన్ చెఫ్ స్మార్ట్ వంట పరికరం విడుదల



ఫిలిప్స్ సంస్థ భారత గృహాల కోసం వంటను సులభతరం చేసే వన్ చెఫ్ అనే స్మార్ట్ పరికరాన్ని ముంబైలో విడుదల చేసింది. ఈ పరికరం ఒకటే యంత్రంలో అనేక వంట విధానాలను అందిస్తూ రోజువారీ వంట పనులను వేగవంతం చేయడమే కాకుండా రుచిని కూడా కాపాడుతుంది. ఆధునిక ఉష్ణ నియంత్రణ సాంకేతికతతో వివిధ వంటకాల తయారీలో సమానమైన రుచి, నాణ్యతను అందిస్తుంది. కార్యక్రమంలో ప్రముఖ వంట నిపుణుడు రణవీర్ బ్రార్ పాల్గొని ప్రత్యక్షంగా ప్రదర్శన ఇచ్చారు.
ఈ పరికరం ద్వారా వేయించడం, ఆవిరి వంట, కలపడం, మరిగించడం వంటి పలు విధానాలు ఒకే యంత్రంలో సాధ్యమవుతాయి. సులభ నియంత్రణలు, మార్గదర్శక విధానాలు ఉండటంతో ఎవరైనా సులభంగా వంటలు చేయగలరు. ఆధునిక గృహ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ పరికరం వంట గదిలో సమయం, శ్రమను తగ్గించడంలో కీలకంగా ఉండనుంది.

## అనీమియా నివారణలో డానోన్ భారత రికార్డు




డానోన్ భారతదేశంలో రక్తహీనత నివారణకు దేశవ్యాప్తంగా 20,911 మంది ఆరోగ్య నిపుణుల ప్రమాణాలను సాధించి ఆసియా స్థాయి రికార్డు నెలకొల్పింది. ఈ కార్యక్రమం ద్వారా రక్తహీనతపై అవగాహన పెంచడం, ముందస్తు నిర్ధారణను ప్రోత్సహించడం, సరైన పోషకాహారాన్ని అందించడం వంటి అంశాలపై దృష్టి పెట్టింది. వైద్యులు, బాల వైద్య నిపుణులు మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలు ఈ ఉద్యమంలో భాగస్వామ్యమై ప్రజలకు రక్తహీనత ప్రమాదాల గురించి తెలియజేస్తున్నారు.
ఇంకా గర్భిణీలు మరియు శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపట్టబడుతున్నాయి. సమిష్టి కృషి ద్వారా పోషకాహార లోపాలను తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రికార్డు సాధన దేశంలో ప్రజారోగ్య అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

## నాన్ మెట్రో నగరాల్లో ఎలక్ట్రిక్ కార్ల వృద్ధి



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా వేగంగా పెరుగుతున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. ఎమ్ జీ విండ్సర్ వాహనం అమ్మకాలలో సుమారు 70 శాతం నాన్ మెట్రో ప్రాంతాల నుంచే రావడం దీనికి నిదర్శనం. మొత్తం అమ్మకాలలో ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై వంటి నగరాలు 30 శాతం వాటా మాత్రమే కలిగి ఉండగా, మిగిలిన ప్రాంతాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇది ప్రజల్లో ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెరుగుతోందని సూచిస్తుంది.
ఈ వాహనం తక్కువ ఖర్చుతో, అధునాతన సాంకేతికతతో, విస్తృత స్థలం కలిగి ఉండటంతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. కుటుంబ అవసరాలకు అనుకూలంగా ఉండటం, మంచి శక్తి సామర్థ్యం, ఎక్కువ దూరం ప్రయాణించే సామర్థ్యం వంటి లక్షణాలు దీనికి ఆదరణ పెంచాయి. పర్యావరణ హితమైన రవాణా వైపు ప్రజలు మరింతగా మొగ్గు చూపుతున్న నేపథ్యంలో, ఇటువంటి వాహనాల వినియోగం భవిష్యత్తులో ఇంకా పెరిగే అవకాశం ఉంది.

## లెక్సస్ కొత్త విద్యుత్ విలాస వాహనం విడుదల




లెక్సస్ సంస్థ భారతదేశంలో కొత్త ఈఎస్ ఐదు వందల ఈ మోడల్‌ను ప్రవేశపెట్టింది. ఇది సంస్థ నుంచి వచ్చిన తొలి పూర్తిగా విద్యుత్ ఆధారిత విలాస వాహనం కావడం విశేషం. ఒకే చార్జ్‌తో సుమారు ఐదు వందల ఎనభై కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు శక్తివంతమైన బ్యాటరీ, అధిక పనితీరు, నిశ్శబ్ద ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. ఆధునిక రూపకల్పన, విస్తృత అంతర్గత స్థలం, సౌకర్యవంతమైన సీట్లు ఈ వాహనాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి.
ఇందులో ఉన్న ఆధునిక సాంకేతికత, భద్రతా వ్యవస్థలు, వినియోగదారునికి అనుకూలమైన నియంత్రణలు ప్రయాణాన్ని సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా మారుస్తాయి. పర్యావరణానికి అనుకూలంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో ఈ వాహనాన్ని రూపొందించారు. భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని విలాసం, సాంకేతికత, పనితీరును సమన్వయం చేసిన ఈ మోడల్ మార్కెట్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించనుంది.

## విశాఖ తీరంలో భారీ ఇసుక బకెట్ ఆకర్షణ




విశాఖపట్నంలోని ఆర్ కే తీరంలో కొత్త రెస్టారెంట్ ప్రారంభాన్ని పురస్కరించుకుని భారీ ఇసుక బకెట్ రూపకల్పనను ఏర్పాటు చేశారు. స్థానిక ఇసుక శిల్పి అకునూరు బాలాజీ వరప్రసాద్ రూపొందించిన ఈ కళాఖండం పూర్తిగా ఇసుకతో తయారై సందర్శకులను ఆకట్టుకుంది. రెండు రోజుల పాటు కృషి చేసి రూపొందించిన ఈ శిల్పం సముద్ర తీరానికి వచ్చిన ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.
ఈ సందర్భంగా సముద్ర తీరానికి సమీపంలో కొత్త రెస్టారెంట్ కూడా ప్రారంభించబడింది. సముద్ర వాతావరణానికి అనుగుణంగా ప్రత్యేక రూపకల్పనతో ఈ స్థలం ఏర్పాటుచేయబడింది. ఇక్కడకు వచ్చే సందర్శకులు విశ్రాంతిగా కూర్చొని రుచికరమైన వంటకాలను ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు, ఈ కొత్త ప్రారంభం నగరంలో మరింత ఆకర్షణను తీసుకువచ్చింది. బీచ్ రోడ్‌లో ప్రారంభమైన ఈ కొత్త శాఖ, నగరంలో 14వ కేఎఫ్‌సిరెస్టారెంట్‌గా నిలుస్తుంది. కాబట్టి వైజాగ్ వాసులారా, ఇంకెందుకు ఆలస్యం? ఇప్పుడే కేఎఫ్‌సి బీచ్ రోడ్‌కు వెళ్లి మీరే స్వయంగా అనుభూతి చెందండి.




# 5 రోజుల యుద్ధ విరామం

**ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేయం - ట్రంప్ సంచలన నిర్ణయం- వార్నింగ్లకు భయపడిపోయారని ఇరాన్ ఎద్దేవా**



న్యూఢిల్లీ : ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది.

హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు. ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమాసియాలో తమ మధ్య ఉన్న శత్రుత్వాలకు సమగ్ర పరిష్కారం కనుగొనే దిశగా అమెరికా, ఇరాన్ గత రెండ్రోజులుగా ఫలవంతమైన చర్చలు జరిపాయని తెలియజేశారు. ఈ వారం అంతటా తమ మధ్య లోతైన, సవివరమైన, నిర్మాణాత్మక చర్చలు కొనసాగనున్నాయని పోస్టుచేశారు. సానుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై జరపాల్సిన అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని యుద్ధ శాఖను ఆదేశించానని పేర్కొన్నారు. అయితే, పూర్తి నిర్ణయం మాత్రం ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలు, చర్చల ఫలితాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ రాసుకొచ్చారు.

అటు తమ హెచ్చరికలతో ట్రంప్, భయపడిపోయారని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రకటించింది. యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ అంతటా మైన్‌లు పెడతామని, గల్ఫ్‌లోని విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని తాము చేసిన హెచ్చరిక వల్లే ఆయన వెనక్కి తగ్గారని పేర్కొంది. నిర్మాణాత్మక చర్చలు జరిగాయన్న ట్రంప్ వాదనను తిరస్కరించింది. ట్రంప్‌తో ప్రత్యక్షంగా గానీ మధ్యవర్తుల ద్వారా గానీ ఎలాంటి చర్చలు జరగలేదని పేర్కొంది. అటు ఇరాన్ సైన్యం కూడా ట్రంప్‌ను ఎద్దేవా చేసింది. హే ట్రంప్, నిన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నామంటూ ఖతమ్ అల్-అన్బియా కేంద్ర ప్రధాన కార్యాలయ ప్రతినిధి ఇబ్రహీం జొల్ఫఘారి ఎగతాళి చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ చేసిన పోస్టును ఉటంకిస్తూ జొల్ఫఘారి ఒక వీడియో క్లిప్ విడుదల చేశారు.

మరోవైపు ఇరాన్ విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తామని ట్రంప్ ప్రకటన చేయగానే ఇంధన ధరలు అమాంతం పడిపోయాయి. బ్యారెల్ ముడి చమురు ధర 13 శాతం, అంటే సుమారు 17 డాలర్లు తగ్గి 96 డాలర్లకు చేరుకుంది.

# 'తీర ప్రాంతాల వెంట మందుపాతర్లు

**భూతల దాడులకు దిగితే మైన్లను అమరుస్తామని ఇరాన్ హెచ్చరిక - ప్రకటన విడుదల చేసిన ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్**

న్యూఢిల్లీ : అమెరికా భూతల దాడులకు సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ మరో తీవ్ర హెచ్చరిక చేసింది. అమెరికా భూతల దాడులకు సిద్ధమైతే మొత్తం పర్షియన్ గల్ఫ్‌లో నావల్ మైన్స్‌ను మోహరిస్తామని ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ ఓ ప్రకటన జారీచేసింది. ఇరాన్ తీరాలను లేదా ద్వీపాలను శత్రువులు టార్గెట్ చేస్తే మిలిటరీ నిబంధనల మేరకు పర్షియన్ గల్ఫ్‌తోపాటు తీర ప్రాంతాల వెంట అన్ని మార్గాల్లో మందుపాతర్ల అమర్చాల్సి వస్తుందని పేర్కొంది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్‌కు అమెరికా 48గంటల గడువు ఇచ్చింది. అందుకోసం కొన్ని ద్వీపాలను లేదా భూభాగాలను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా మెరైన్స్ రంగంలో దిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఈ మేరకు స్పందించింది. తాము కూడా భూతల దాడులు చేపట్టే అవకాశం ఉందని ఇజ్రాయెల్ తెలిపింది.


**పశ్చిమాసియాలోని విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తామని ఇరాన్ వార్నింగ్**

మరోవైపు హర్మూజ్ జలసంధిని తెరవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా సైనిక స్థావరాలకు విద్యుత్ సరఫరా చేస్తున్న పశ్చిమాసియాలోని విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తామని సోమవారం హెచ్చరించింది.

**జాబితా రిలీజ్ చేసిన ఇరాన్ వార్తా సంస్థలు**

అటు పశ్చిమాసియాలోని విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ఇరాన్ బెదిరించిన నేపథ్యంలో యూఏఈ అణు విద్యుత్ ప్లాంట్‌తో సహా ఇతర సౌకర్యాల జాబితాను అక్కడి వార్తా సంస్థలు ప్రచురించాయి. ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్‌కు సన్నిహితంగా ఉండే ఫార్స్ వార్తా సంస్థ ఈ జాబితాను ప్రచురించింది. పశ్చిమాసియాలోని డీశాలినేషన్ ప్లాంట్‌లతో సహా సౌదీ అరేబియాతో సరిహద్దుకు సమీపంలో పశ్చిమ ఎడారి ప్రాంతంలో నాలుగు రియాక్టర్లు, యూఏఈకి చెందిన బరాకా అణు విద్యుత్ ప్లాంట్ కూడా ఈ జాబితాలో ఉంది. దీంతో పాటు న్యాయవ్యవస్థకు చెందిన మిజాన్ వార్తా సంస్థ కూడా ఈ జాబితాను ప్రచురించింది.

ఒకవేళ ఇరాన్ నిజంగానే గల్ఫ్, అరబ్ దేశాలపై దాడులు చేస్తే అక్కడి విద్యుత్, నీటి సరఫరాపై తీవ్రంగా ప్రభావితం పడుతుంది. ముఖ్యంగా ఎడారి దేశాలు తమ విద్యుత్ కేంద్రాలను, తాగునీటి సరఫరాకు కీలకమైన డీశాలినేషన్ ప్లాంట్‌లతో కలిపి నిర్వహిస్తున్న క్రమంలో ఇది మరింత ప్రమాదకరమని భావిస్తున్నారు.



**అమెరికాతో ఎప్పటికీ చర్చలు ఉండబోవని ఇరాన్ స్పష్టం**

అమెరికాతో ఎప్పటికీ చర్చలు ఉండబోవని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తేల్చిచెప్పారు. సైనికచర్య ఉండదని హామీ ఇచ్చి అమెరికా మోసం చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. దౌత్యానికి అవకాశమే లేని విధంగా పరిస్థితులు మారిపోయినట్లు అబ్బాస్ చెప్పారు. 3 విడుతల చర్చల్లో పురోగతి సాధించినప్పటికీ ఎలాగైనా తమపై దాడి చేయాలని అమెరికా నిర్ణయం తీసుకుందని ఆయన ధ్వజమెత్తారు. అమెరికా విశ్వాసఘాతుకానికి పాల్పడిందన్నారు. పశ్చిమాసియా యుద్ధం దౌత్యమార్గం ద్వారాలను పూర్తిగా మూసివేసిందని అబ్బాస్ అగార్చీ చెప్పారు.

# తమిళనాడులో ఎన్‌డిఏ సీట్ల సర్దుబాటు

**- బీజేపీకి 27 సీట్లు ఇచ్చేందుకు ఏఐడీఎంకే అంగీకారం - గత ఎన్నికల కంటే 7 సీట్లు ఎక్కువ దక్కించుకున్న బీజేపీ**



చెన్నై : తమిళనాడులో త్వర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. విజయం కోసం కీలక పార్టీలు అన్నీ తమ వ్యూహాలను రచిస్తున్నాయి. మరో వారం రోజుల్లో నామినేషన్ ప్రక్రియ కూడా మొదలుకానుంది. ఈ క్రమంలోనే ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైంది. బీజేపీకి 27 స్థానాలు ఇచ్చేందుకు అన్నాడీఎంకే ఒప్పందాన్ని ఖరారు చేసింది. పట్టలి మక్కల్ కట్చి (పీఎంకే)కి 18, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం (ఏఎంఎంకే)కు 11 స్థానాలు కేటాయించింది. మిగితా 178 స్థానాల్లో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.

సోమవారం ఈ మేరకు చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్డీఏ పక్షాల భేటీలో నిర్ణయం జరిగింది. ఈ సమావేశంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడపాడి పళనిస్వామి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాసు, ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి సీట్ల పంపకాల వివరాలను ప్రకటించారు. అయితే గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీకి ఈసారి అదనంగా ఏడు స్లీటు వచ్చాయి.

**210 స్థానాల్లో గెలుపు లక్ష్యం**

మొత్తం 234లో ఎన్డీఏ కూటమి కనీసం 210 స్థానాలు గెలుస్తుందని పళనిస్వామి ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమే విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. డీఎంకే కూటమిపై పళనిస్వామి విమర్శలు గుప్పించారు. సీట్ల పంపకంపై డీఎంకే, కాంగ్రెస్ మధ్య విభేదాలు, ఆలస్యాలు ఉన్నాయని ఆరోపించారు. అలాగే, డీఎంకే నేతలు దిల్లీలో సమావేశాలు జరిపితే ప్రశ్నించరని, కానీ ఎన్డీఏ నేతలపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. తమ అభిప్రాయాలను పంచుకోవడానికి, అలాగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన విషయాలపై చర్చిండానికి దిల్లీ వెళ్లినప్పుడుల్లా సీఎం భయపడతారని అన్నారు. ఇక 2021 ఎన్నికల్లో ఆరు సీట్లు గెలుచుకున్న సీపీఐ(ఎం), ఇప్పుడు ఐదు స్థానాల కోసం పోరాడుతోందని ఎద్దేవా చేశారు.

**'బీజేపీ గుర్తుతో పోటీ చేస్తాం'**

ఇదిలా ఉండగా రానున్న ఎన్నికల్లో తమ పార్టీ బీజేపీ కమలం గుర్తుతోనే తొమ్మిది నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు సముఖంగా ఉందని పట్టలి మక్కల్ కట్చి వ్యవస్థాపకుడు ఏసీ శణ్ముగం తెలిపారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి పీయూష్ గోయల్కు తెలిపినట్లు కూడా చెప్పారు. ఈ ఎన్నికల్లో 3-4 స్థానాలు కేటాయించమని కోరుతూ 9 నియోజకవర్గాల జాబితాను ఇచ్చినట్లు చెప్పారు. ఇక ఇప్పటికే అధికార డీఎంకే- కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు అయ్యింది. కాంగ్రెస్కు డీఎంకే 28 సీట్లను కేటాయిస్తూ ఇప్పటికే ఒప్పందాన్ని ఖరారు చేసింది. 2021తో పోలిస్తే మూడు సీట్లు ఎక్కువగా కేటాయించింది. సీపీఐకి ఐదు, ఎండీఎంకేకు నాలుగు, కేఎండీకే, ఐయూఎంఎల్, ఎంఎంకేలకు రెండు సీట్ల చొప్పున ఇచ్చింది. సీపీఎం, డీఎండీకే, వీసీకే తదితర పార్టీలతో సర్దుబాటు ఖరారు చేసుకునే అవకాశం ఉంది. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమి ప్రభంజనం సృష్టించనుందని 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ పేర్కొంది. 234స్థానాలు కలిగిన తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. శాసనసభ ప్రస్తుత పదవీకాలం మే 10తో ముగయనుంది. తమిళనాడులో ప్రధాన పోటీగా అధికార డీఎంకే, ఎన్డీఏ కూటమి మధ్య ఉంది. ఇక ఇటీవల రాజకీయాల్లోకి వచ్చిన నటుడు విజయ్ కూడా తీవ్ర పోటీని ఇవ్వనున్నారు. తమిళనాడులో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఎన్డీఏ కూటమి చూస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఈ సీట్ల పంపకం కీలక పాత్ర పోషించనుంది.

# ఉచిత ప్రసారాల కోసం పార్టీలకు డిజిటల్ వోచర్లు

**ప్రసార షెడ్యూల్ కోసం లాట - రీ - ప్రతి పార్టీకి 45 నిమిషాల ఉచిత ప్రసారం - - ముందస్తు అనుమతి తప్పనిసరి రాజకీయ పార్టీలకు తేల్చి చెప్పిన ఎన్నికల కమిషన్**

న్యూఢిల్లీ : దేశంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచితంగా ప్రసారం, టెలికాస్ట్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. అందుకోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది.

**ప్రసార షెడ్యూల్ కోసం లాటరీ**

ప్రజా ప్రాతినిధ్యం చట్టం-1951లోని సెక్షన్ 39ఏ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ తెలిపింది. అసెంబ్లీ ఎన్నిక కోసం పుదుచ్చేరి, కేరళ, అసోం, తమిళనాడు, బంగాల్ రాష్ట్రాల్లోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఐటీ ప్లాట్ఫామ్ ద్వారా ఈ డిజిటల్ టైం వోచర్ల జారీ చేసినట్లు పేర్కొంది. పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలై తేదీ నుంచి పోలింగ్కు రెండు రోజుల ముందు వరకు ఈ ఉచిత ప్రసార సమయం అందుబాటులో ఉంటుందని చెప్పింది. ప్రసార సమయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో లాటరీ ద్వారా పారదర్శకంగా నిర్ణయిస్తారని వెల్లడించింది.

**ప్రతి పార్టీకి 45 నిమిషాల ఉచిత ప్రసారం**

ప్రతి గుర్తింపు పొందిన పార్టీకి దూర్శదన్, ఆల్ ఇండియా రేడియోలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం ఇస్తారు. ఈ సమయాన్ని సంబంధిత రాష్ట్రాల్లోని ప్రాంతీయ ఛానెళ్లలో సమానంగా విభజిస్తారు. అదనపు ప్రసార సమయం గత ఎన్నికల్లో పార్టీ ప్రదర్శన ఆధారంగా కేటాయిస్తారు. తద్వారా ఎన్నికల్లో మంచి ప్రాబల్యం ఉన్న పార్టీలకు ప్రయోజనం చేకూరుతుందని ఈసీ స్పష్టం చేసింది.

**కఠిన నియమాలు: ముందస్తు అనుమతి తప్పనిసరి**

రాజకీయ పార్టీలు తమ ప్రసారాలకు సంబంధించిన స్క్రిప్టులు, రికార్డింగ్‌స్‌ను ముందుగానే సమర్పించాలని ఈసీ తెలిపింది. ఇవి ప్రసార ప్రమాణాలు, నియమాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొంది. రికార్డింగ్ను ప్రసార భారతి నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న స్టూడియోల్లో లేదా దూరదర్శన్/ ఆల్ ఇండియా రేడియో కేంద్రాల్లో చేయాల్సి ఉంటుందని చెప్పింది.

**డిబేట్లు, చర్చలకు కూడా అవకాశం**

ప్రత్యేక ప్రసారాలతో పాటు, ప్రసార భారతి ఆధ్వర్యంలో చర్చలు, డిబేట్లు కూడా నిర్వహిస్తారు. ప్రతి అర్హత కలిగిన పార్టీ ఒక ప్రతినిధిని నామినేట్ చేసి, తమ అభిప్రాయాలను ప్రజలకు తెలియజేసే అవకాశం ఉంటుంది. ఇక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ రోజున మొత్తం 2,18,807 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల కమిషనర్లకు




(సీఈఓలకు) సూచించింది. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఓటర్లు వేచి ఉండేందుకు ప్రదేశం, మరుగుదొడ్డి, తగినంత లైటింగ్, దివ్యాంగుల కోసం సరైన వాలుతో కూడిన ర్యాంప్, స్టాండర్డ్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్, సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపింది. ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు, అలాగే వారి అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్లను (ఎఫ్ఐ) ప్రదర్శించాలని పేర్కొంది. ఈ పోస్టర్లలో పోలింగ్ కేంద్రం వివరాలు, అభ్యర్థుల జాబితా, అనుమతించే ఐడెంటిటీ ప్రూఫ్స్ జాబితా, ఓటింగ్ ప్రక్రియ వివరాలు ఉండాలని చెప్పింది.

**ఏప్రిల్లోనే అసెంబ్లీ ఎన్నికలు**

భారత ఎన్నికల సంఘం ఇటీవలే కేరళ, తమిళనాడు, బంగాల్, అసోం, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ చేసింది. కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. బంగాల్‌లో ఏప్రిల్ 23, 29న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అలాగే తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. మే 4న కౌటింగ్ ఉంటుంది. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు.

# రైతు రుణ మాఫీ ప్రతిపాదన లేదు

**పార్లమెంటుకు చెప్పిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్- రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేసేలా చర్యలు**

న్యూఢిల్లీ : రైతులకు పూర్తి రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో వెల్లడించారు. అయితే, రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, వాటిలో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా సకాలంలో తగినంత రుణం అందించడం కూడా ఉందన్నారు. ఈ కేసీసీ కింద రూ. 3 లక్షల వరకు పంట రుణాన్ని రాయితీ వడ్డీ రేట్లకు అందిస్తున్నామని తెలిపారు. సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) కింద సకాలంలో తిరిగి చెల్లిస్తే అదనపు ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామని గుర్తు చేశారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జారీ చేసిన ప్రాధాన్య రంగ రుణాల మార్గదర్శకాల ప్రకారం అనుబంధ కార్యకలాపాల రుణాలతో సహా, పూచీకత్తు లేని స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రూ. 1.60 లక్షల నుంచి రూ. 2 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. అలాగే వ్యవసాయంతో సహా ఆర్థిక వ్యవస్థలోని ప్రాధాన్య రంగాలకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి తగినంత రుణ ప్రవాహం ఉండేలా చూస్తున్నామని లోక్‌సభకు ఇచ్చిన సమాధానంలో తెలిపారు. వీటితోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద రైతులకు నేరుగా నగదు బదిలీతో పాటు పంటల బీమా అందిస్తున్నామని పేర్కొన్నారు.

మరోవైపు సాయుధ దళాల్లో పని చేస్తూ తీవ్రమైన వైకల్యం సంభవించి సర్వీస్ నుంచి వైదొలగిన సైనికులు పొందే వైకల్య పింఛనుకు ఆదాయపు పన్ను మినహాయింపుపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆ పన్ను మినహాయింపును నిలిపివేయడం లేదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఇంతకుముందు ఉన్న మినహాయింపు, దాని పరిధిని షరతులతో సహా కొనసాగేలా చూసేందుకే ప్రస్తుత నిబంధనను చేర్చినట్లు ఆమె వివరించారు. "2025 ఆదాయపు పన్ను చట్టం అమల్లోకి రావడంతో 1922 ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించిన మినహాయింపు నిబంధనలు అమలులో లేకుండా పోయాయి. అందువల్ల, కొత్త చట్టంలో స్పష్టమైన నిబంధన లేనందున మినహాయింపు రద్దయి ఉండేది. అందుకే దానిని కొనసాగించేలా కొత్త నిబంధనను ఇందులో చేర్చాం." అని ఆర్థిక మంత్రి అన్నారు.

2026 జనవరి 31 నాటికి వైకల్యంతో సాయుధ దళాల సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది సంఖ్య 1,47,263గా ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. వైకల్యం కారణంగా సర్వీస్ తొలగించి పింఛను పొందుతున్న సాయుధ దళాల సిబ్బంది 89,598 మంది అని ఆమె వివరించారు. సాయుధ దళాల్లో సేవలు అందిస్తున్న సిబ్బందికి ఏటా వైద్యపరమైన అర్హత పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందులో వ్యాధులు, వైకల్యాలు, గాయాలు, వైద్యపరమైన సమస్యలు ఉన్న సిబ్బందిని గుర్తిస్తారని



చెప్పారు. ఆ తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా వర్గీకరిస్తారని వివరించారు. ఈ వార్షిక వైద్య పరీక్షలో సాధారణ శారీరక, వ్యవస్థాగత పరీక్షతో పాటు అనేక ఇతర పరీక్షలు కూడా ఉంటాయన్నారు. ఈ పరీక్షలు ఆయా సర్వీసులో, అధికారి పాత్ర ఆధారంగా వేర్వేరుగా ఉంటాయని ఆమె చెప్పారు.

"శాశ్వత వైద్య వర్గీకరణలో ఉన్న సిబ్బంది, ఒకవేళ సైనిక విధుల నిర్వహణకు అనర్హులుగా తేలితే 'ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డు' ద్వారా వైద్యపరమైన కారణాలతో సేవ నుంచి తొలగిస్తారు. ఈ ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డులు +మీా-2023 నిబంధనలకు అనుగుణంగా సదరు వ్యక్తుల్లోని వైకల్య స్థాయిని అంచనా వేస్తాయి. ఆ వైకల్యానికి సంబంధించిన అర్హతలను జు=-2023, +మీా-2023 ప్రకారం సంబంధిత సర్వీస్ ప్రధాన కార్యాలయాలు నిర్ణయి-ంస్తాయి." అని ఆమె తెలిపారు. వైద్య బోర్డులు కేవలం సదరు వ్యక్తి వైద్య పరిస్థితిని, చికిత్సకు అవసరమైన వివిధ ఉద్యోగపరమైన పరిమితులను మాత్రమే నిర్దేశిస్తాయని మంత్రి చెప్పారు.

## మిగిలిన మొబైల్ డేటాను

# క్యారీ-ఫార్వర్డ్ చేయాలి

**మొబైల్ డేటా పై ఆమ్‌ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా- మిగిలిన మొబైల్ డేటాను ఫ్యామిలీ మెంబర్స్, ఇతరులకు షేర్ చేసుకునేందుకు అనుమతించాలని డిమాండ్**



న్యూఢిల్లీ : దేశంలోని టెలికాం కంపెనీలు అమలు చేస్తున్న రోజువారీ డేటా గడువు ముగింపు (డైలీ డేటా ఎక్స్‌పైరీ) సమస్యను పార్లమెంట్‌లో లేవనెత్తారు ఆప్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా. టెలికాం కంపెనీలు రోజుకు 1.5జీబీ, 2జీబీ లేదా 3జీబీ వంటి రోజువారీ డేటా పరిమితులతో రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తాయని, ఇవి ప్రతి 24 గంటలకు రీసెట్ అవుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా కస్టమర్లు ఉపయోగించని డేటాను తదుపరి నెలకు బదిలీ చేయడం గానీ లేదా వాపసు ఇవ్వడం గానీ జరగడం లేదని తెలిపారు."వినియోగదారుడికి పూర్తి డేటాకు ఛార్జీ విధిస్తారు. కానీ ఉపయోగించని డేటా రోజు చివరిలో గడువు ముగుస్తుంది. మనం ముందు రోజు వాడని డేటాను తర్వాత ఉపయోగించుకోవడానికి అనుమతించాలి. దాని గడువు ముగియకూడదు. రోజు చివరిలో మిగిలిపోయిన డేటాను మరుసటి రోజు డైలీ డేటా పరిమితికి కలపాలి. ఒక వినియోగదారుడు నిరంతరం తన డేటాను తక్కువగా ఉపయోగిస్తే, మిగిలిన డేటాను తన తదుపరి రీఛార్జ్ ప్లాన్‌లో సర్దుబాటు చేసుకునే అవకాశం వారికి కల్పించాలి. ఉపయోగించని డేటాను వినియోగదారుడి డిజిటల్ ఆస్తిగా పరిగణించాలి. వినియోగదారులు డబ్బును బదిలీ చేసుకున్నట్లే, తమ ఉపయోగించని డేటాను కూడా కుటుంబ సభ్యులు లేదా ఇతరులకు బదిలీ చేసుకునేందుకు అనుమతించాలి" అని రాఘవ్ చద్దా పేర్కొన్నారు.

## తీవ్ర ఇంధన సంక్షోభంతో

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పు

**పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఆందోళనకరం**

**- 40 చమురు క్షేత్రాలు, కర్మాగారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి**

**- అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఈఏ) చీఫ్ ఫాతిహ్ బిరోల్**



న్యూఢిల్లీ : ఇంధన సంక్షోభం తీవ్రరూపు దాలుస్తున్నందున ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఈఏ) చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతలు పెరుగుతుండటాన్ని ఆందోళనకర పరిణామంగా ఆయన అభివర్ణించారు. సోమవారం ఆస్ట్రేలియా నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశం వేదికగా ఫాతిహ్ బిరోల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం వల్ల పశ్చిమాసియాలోని దాదాపు 40 చమురు క్షేత్రాలు, కర్మాగారాలు తీవ్ర, అతితీవ్ర స్థాయిల్లో దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. దీని ప్రతికూల ప్రభావం ప్రపంచ చమురు సప్లైల సుస్థిరతపై పడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు మునుపెన్నడూ లేనంత స్థాయికి ఇంధన సంక్షోభాన్ని తీసుకెళున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల అంతర్జాతీయ ఇంధన వ్యవస్థ ఏకకాలంలో భారీ కుదుపులకు గురికావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఫాతిహ్ బిరోల్ చెప్పారు. గతంలో వేర్వేరుసార్లు ప్రపంచం ఎదుర్కొన్న చమురు, గ్యాస్ సంక్షోభాలను ఇప్పుడు ఏకకాలంలో అంతర్జాతీయ సమాజం ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పు లాంటివని, వీలైనంత త్వరగా ఈ అంశానికి ఒక పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**1970, 2022 నాటి ఇంధన సంక్షోభాలు, ఇప్పుడు ఒకేసారి :** "1970వ దశకంలో ఇలాగే ముడి చమురు సప్లైలకు ఆటంకం కలగడంతో ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ఫలితంగా అప్పట్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత కూడా ఇంధన సంక్షోభాన్ని ప్రపంచం చవిచూసింది. దీనివల్ల గ్యాస్ సప్లైలకు ఆటంకం కలిగింది. ప్రత్యేకించి ఐరోపా దేశాలపై దీని ప్రభావం పడింది. దీంతో ఆయా దేశాలన్నీ ఎక్కువ ధరలకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వెతుక్కోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఒకేసారి చమురు, గ్యాస్ సంక్షోభాలు ప్రపంచాన్ని ముసురుకున్నాయి" అని ఐఈఏ చీఫ్ ఫాతిహ్ బిరోల్ పేర్కొన్నారు.

**పశ్చిమాసియా ప్రభావితమైతే ఇంధన మార్కెట్లు అస్తవ్యస్తం :** "యుద్ధం వల్ల పశ్చిమాసియా దేశాలలోని చమురు -సహజ వాయువు క్షేత్రాలు, కర్మాగారాల మౌలిక సదుపాయాలు దెబ్బతినడం ఆందోళన కలిగించే అంశం. ఎందుకంటే యావత్ ప్రపంచానికి జరిగే చమురు, గ్యాస్ సప్లైలకు కేంద్రంగా పశ్చిమాసియా ఉంది. ఆ ప్రాంతంలోని చమురు, సహజ వాయువు రంగాలు దెబ్బతింటే, ప్రపంచ ఇంధన మార్కెట్లు అస్తవ్యస్తం అవుతాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన వనరుల సప్లైలు తగ్గిపోయి, వాటి ధరలు పెరిగిపోతాయి. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలను తగ్గించడానికి దౌత్య మార్గాలను వినియోగించాలి. ఈ దిశగా సత్వర చర్యలను చేపట్టాలి. లేదంటే ప్రపంచ ఇంధన భద్రతకు గండం, ఆర్థిక వ్యవస్థలకు ముప్పు కలుగుతాయి"అని ఐఈఏ చీఫ్ హెచ్చరించారు.

**యుద్ధం వల్ల ఆర్థిక వ్యవస్థకు దెబ్బ- సర్వేలో అమెరికన్ల ఆందోళన :** ఇరాన్‌తో అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అమెరికన్లు భావిస్తున్నారు. గ్యాస్ ధరలు మరింత పెరుగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యుద్ధం వల్ల స్వల్పకాలికంగా, దీర్ఘకాలికంగా తమకు నష్టాలే జరుగుతాయనే అభిప్రాయంతో వారు ఉన్నారు. ఓ అమెరికన్ మీడియా సంస్థ తాజాగా నిర్వహించిన సర్వేలో ఈవిషయం వెల్లడైంది. పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో ఇంధన ధరలు పెరగడం ఇప్పటికే ప్రారంభమైందని సర్వేలో పాల్గొన్న పలువురు అమెరికన్లు చెప్పారు. యుద్ధం ఆగకుంటే, ఇంధన ధరల పెరుగుదల ఇంకా కొనసాగుతుందని వారు అంచనా వేశారు. మళ్లీ అమెరికాను ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుందేమో అనే భయాన్ని పెద్దసంఖ్యలో అమెరికన్లు వెలిబుచ్చారు. అన్ని నిత్యావసరాల ధరలు వేగంగా పెరుగుతుండటం తమను కలవరంలోకి నెడుతోందని వారు తెలిపారు.

**ఆ భారాన్ని మేం మోయాలా ?** అమెరికా చేస్తున్న యుద్ధం ఫలితంగా పెరిగిన గ్యాస్ ధరలను తాము ఎందుకు భరించాలని చాలా మంది అమెరికన్లు ప్రశ్నిస్తున్నారు. యుద్ధానికి బడ్జెట్ కేటాయింపులను పెంచి, తమ జీవితాలను భారంగా మార్చడం సరికాదని వారు వాదిస్తున్నారు. అమెరికా ఈ యుద్ధాన్ని ఎందుకు చేస్తోంది? ఎప్పటివరకు చేస్తుంది ? అనే దానిపై ట్రంప్ ప్రభుత్వం తమకు క్లారిటీ ఇవ్వడం లేదని సర్వేలో పాల్గొన్న కొందరు అమెరికన్లు తెలిపారు. ఇప్పుడీ యుద్ధం అవసరమే లేదని, దీనివల్ల అమెరికా భద్రత పెరగడం కానీ, ఆర్థిక వ్యవస్థ వికసించడం కానీ జరగదని పలువురు అమెరికా పౌరులు స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా ఈ యుద్ధాన్ని ముగించాలని వారు సూచించారు. కానీ ఈ సర్వేలో పాల్గొన్న మెజారిటీ అమెరికన్లు, ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చకుండా యుద్ధాన్ని ఆపడం సరికాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం.లి

**ఇరాన్‌పై అమెరికా భూతల దాడులు: మిశ్రమ అభిప్రాయం :** ఇరాన్‌పై అమెరికా భూతల దాడులు చేయాలా ? వద్దా ? అనే విషయంలో అమెరికన్లు మిశ్రమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తున్న మాగా రిపబ్లికన్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయాల్ని బలంగా సపోర్ట్ చేస్తున్నారు. ఈ వర్గాన్ని మినహాయిస్తే, అమెరికా చేస్తున్న యుద్ధానికి చాలా తక్కువ మంది అమెరికన్లే మద్దతు పలుకుతున్నారు. ఇక అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్‌కు ఉన్న అప్రూవల్ రేటింగ్ 40 శాతం రేంజ్‌లో స్థిరంగా ఉందని సర్వేలో గుర్తించారు. దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో ట్రంప్‌కు ఉన్న రేటింగ్ కాస్త బలహీనంగానే ఉంది.

# హర్మూజ్‌లో ఛార్జీలపై స్పందించిన ఇరాన్



హర్మూజ్ జలసంధి )ని దాటే నౌకల నుంచి ఇరాన్ 2మిలియన్ డాలర్ల చొప్పున ఫీజలు విధించను న్నట్టు వస్తున్న వార్తలను భారత్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం ) ఖండించింది. ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ అటువంటి ప్రకటన చేయలేదని.. కొందరు వ్యక్తులు వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పారని పేర్కొంది. వాటితో ఇరాన్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని తెలిపింది. అవన్నీ నిరాధార ఆరోపణలని..ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేసింది. హర్మూజ్‌ను దాటే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున ఫీజలు వసూలు చేయనున్నట్టు ఇరాన్ పార్లమెంట్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుడు అలాయుద్దీన్ బరూజెర్దిని ప్రకటించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. యుద్ధం కారణంగా ఖర్చులు పెరగడంతో ఈ ఛార్జీలు వసూలు చేయాల్సివస్తోందని తెలిపింది. తమ విద్యుత్తు ప్లాంట్లపై అమెరికా దాడి చేస్తే.. తాము ఇజ్రాయెల్ ఎనర్జీ ప్లాంట్లను లక్ష్యంగా చేసుకొంటామని ఆయన హెచ్చరించినట్లు తెలిపింది




# హైకోర్టులో దానం,స్పీకర్‌కు చుక్కెదురు

● కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు
● ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారం
● కీలక విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ సభ్యత్వంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం నాడు హైకోర్టు విచారణ చేపట్టింది. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. అనంతరం, స్పీకర్ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు.. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌తో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. ప్రస్తుతం ఈ కేసులో స్పీకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇచ్చే వివరణపైనే అందరి దృష్టి నెలకొంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఈ కేసు భవిష్యత్తులో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్

# దేనికీ పనికిరాదు

● శాసనమండలి వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
● గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తాము స్థలాన్ని అడగలేదని వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్న మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ భవిష్యత్తులో ఎందుకూ పనికిరాదని, దానిని ఎవరూ కొనబోరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసలు గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తాము ఆ అపార్ట్‌మెంట్ కావాలని అడగలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'వాళ్లకు సమస్య ఉందని చెబుతున్నా కొందరు వినిపించుకోవడం లేదు. గాంధీ సరోవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 98 ఎకరాల డిఫెన్స్ భూమిని ఇస్తోంది. టూరిజం శాఖ వద్ద మరో 100 ఎకరాల భూమి ఉంది. మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ తీసుకోకపోయినా ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుతో ఎలాంటి ఇబ్బంది లేదు' అని క్లారిటీ ఇచ్చారు. అయితే 2005-06లో ఆ అపార్ట్‌మెంట్‌కు అనుమతులు పొందినప్పుడు దానిని ఒక చిన్న నాలా కింద చూపించి, కేవలం 9 మీటర్ల బఫర్ జోన్‌తో పర్మిషన్ తెచ్చుకున్నారని సీఎం గుర్తు చేశారు. కానీ 2012, 2016 నిబంధనల ప్రకారం బఫర్ జోన్ పరిమితి 50 మీటర్లకు చేరడంతో అది ఇప్పుడు మూసీ నది పరివాహక ప్రాంతంగా మారిపోయిందన్నారు. '50 మీటర్ల నిబంధన ప్రకారం మార్క్ చేస్తే.. నేడు సగం అపార్ట్‌మెంట్ బఫర్ జోన్‌లోనే ఉంది. రేపు భవిష్యత్తులో ఆ ఫ్లాట్లను అమ్ముకోవడానికి లేదా కొనుక్కోవడానికి ఎవరూ ముందుకు రారు. ఒకవేళ వాళ్లకు ఇష్టమైతే, ఆ భూమిని ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అప్పగిస్తే.. నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇచ్చి ప్రత్యామ్నాయం చూపించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు'అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

హరీశ్ రావుకు మంత్రి సీతక్క కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.10 ఏండ్లు అధికారం లో ఉన్నారు,ఎం చేసారని ప్రశ్నించారు. 10 ఏండ్లలో ఎ న్ని ఉద్యోగాలు ఇచ్చారు? నోటిఫికేషన్ ఇ స్తే వాళ్ళకి ఏమైనా ఉద్యోగాలు ఇచ్చినట్లే నా? పాండవులు సంపాదించింది అంత కౌరవవుల తద్దినానికి కే సరిపోయింది అన్నట్లుగా ఉంది మా ప్రభుత్వ పరిస్థితి. గత ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు,బిల్లుల బకాయిలు చెల్లించేందు కు సరిపోతుంది.ఇచ్చిన హామీలను ఆర్థిక వెసులుబాటుకు అనుగుణంగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాం.హరీశ్ రావు నీ నియోజక వర్గానికి 50% రైతు రుణమాఫీ కాలేదు అంటున్నారు.మరి మీ గవర్నమెంట్ లో ఎందుకు చేయలేదు మీరు అపుడు చేసి ఉంటే ఇపుడు మీరు అంటున్నట్లుగా ఇబ్బంది ఉండకపోయేది క దా అని ఘాటుగా విమర్శించారు.10 ఏండ్లలో ఏం చేసింన్రో లెక్కల తో సహా చెప్పం డి మీ హయాం లో చాలా మంది రైతులు చనిపోయారు. మీ బాధ అంత అధికారం పోయింది అని హరీష్ అన్న . మేము చేస్తున్న వాటిలో మన్ను పోసి...మీరూ గొప్ప అని చెప్పుకోడం కాదు. సీట్ మారినంత మాత్రాన చరిత్ర మారుతాదా? పదేండ్లు అంటే చాలా సమయం మీకు..ఎందుకు చేయలేదు? మీ అప్పులకి వడ్డీలు, వడ్డీలకు వడ్డీలు... అవే సరిపోతున్నాయి ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత భీమా పెడితే ఓర్వ లేకపోతున్నారు.మట్టి, దుమ్ము పోసిడు రాజకీయం కాదు. ముందు మీరు చేసింది చెప్పి... మేము ఏం చేయాలో చెప్పండి అని మంత్రి సీతక్కతెలిపారు.

# కేరళ కొంగడ్‌లో బీజేపీని గెలిపించండి

ఏపీ ప్రభారీ కిలారు దిలీప్



ఏపీ బ్యూరో, ప్రతినిధి: కేరళ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కి సిద్ధంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం కేరళ రాష్ట్రంలోని కొంగడ్ అసెంబ్లీ నియోజకవర్గం (ఏసీ) యొక్క ప్రభారిగా ఏపీ బీజేపీ మీడియా సెల్ ఇంచార్జ్ కిలారు దిలీప్ బాధ్యతలు స్వీకరించారు. కొంగడ్ ఏసీ: 53లోని పలక్కాయం శక్తి కేంద్రంలో ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రస్తుత కేరళ ప్రభుత్వం ప్రజలకు అందకుండా చేస్తున్న మోదీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కేరళ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ ఎన్నికను పోరాడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఎల్ డి ఎఫ్, యు డి ఎఫ్ పార్టీలను తప్పించి, రాబోయే 48 గంటల్లో అన్ని బూత్ కమిటీలను సిద్ధం చేసి ఈ ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని సూచించారు.

# మాది గుడ్ గవర్నెన్స్ కాదు.. స్మార్ట్ గవర్నెన్స్

● హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మారుస్తాం ● క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని అమలు చేస్తాం
● మండలిలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో తమది కేవలం గుడ్ గవర్నెన్స్ కాదని.. 'స్మార్ట్ గవర్నెన్స్' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు మెట్రో నగరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ముంబైలో వర్షం వచ్చిందంటే జనజీవనం స్తంభించి ఎటూ కదలలేని పరిస్థితి ఉంటుందని అన్నారు. కానీ హైదరాబాద్ అంటే 'లేక్స్ అండ్ రాక్ సిటీ' అని కొనియాడారు. ప్రస్తుతం 'ఓల్డ్ సిటీ'గా పిలవబడే ప్రాంతమే అసలైన 'ఒరిజినల్ సిటీ' అని ఆయన స్పష్టం చేశారు.

**క్యూర్, ప్యూర్, రేర్ పాలసీతో ముందుకు..**

అద్భుతమైన హైదరాబాద్ నగరంలో మానవ తప్పిదాల వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజల ఆర్థిక స్తోమత పెరగడంతో వాహనాల సంఖ్య పెరిగి ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని అన్నారు. అందుకే గతంలో బేగంపేట నుంచి శంషాబాద్‌కు విమానాశ్రయాన్ని తరలించామని గుర్తు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించేందుకు చర్లపల్లి టెర్మినల్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. గతంలో దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. ప్రస్తుతం 9వ స్థానానికి పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం 'క్యూర్, ప్యూర్, రేర్' పాలసీతో ముందుకు వెళ్తోందని చెప్పారు. కాలుష్యకారక పరిశ్రమలను పూర్తిగా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తామని, ఆ భూములను మల్టీ జోన్లుగా వినియోగించుకోవచ్చని సీఎం స్పష్టం చేశారు.

**కేంద్రం సూచనతోనే మెట్రో స్వాధీనం..**

మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ సహకరించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అందుకే కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు.

కంటోన్మెంట్ కారణంగా ఉత్తర తెలంగాణ నుంచి నగరానికి వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సిగ్నల్స్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వివరించారు.



# ప్రతి కుటుంబానికి భద్రతే లక్ష్యం

● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వేగంగా నిధుల విడుదలలో జాప్యం లేదు ● ఆరోగ్యం, విద్య రంగాల్లో భారీ ప్రణాళికలు
● రైతులకు బోనస్.. వ్యవసాయానికి ప్రత్యేక ప్రోత్సాహం ● డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం సంఖ్యల చుట్టూ తిరిగే అంకెల గారడీ కాదని, ప్రతి సామాన్యుడి చుట్టూ తిరిగే మానవీయ కోణం ఉన్న ప్రణాళిక అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, గతంలో అనేక కుటుంబాలు యజమానిని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉండటాన్ని తాము గమనించామని, అందుకే రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేలా భారీ ఎత్తున జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. ఎదిగే వయసున్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సొంతిల్లు లేని కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని భట్టి వివరించారు. లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని, నిధుల విడుదల విషయంలో ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే వారానికి ఒకసారి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాకు మరో 'తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్'ను కేటాయిస్తున్నామని, విద్యార్థులు ఎంతవరకు చదువుకోవాలనుకుంటే అంతవరకు చదివించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారికి నెలకు రూ. 2,000 స్కాలర్‌షిప్ అందిస్తున్నామన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని చెబుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, పేదలు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేస్తున్నామని, ఇది వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు ఇప్పటికే రూ. 25 వేల దాకా బోనస్ అందించామని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ఆగ్రో మెడిసిన్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పట్టాలు పొందిన రైతులకు బోర్ బావుల ఏర్పాటుతో పాటు సోలార్ ప్యానెల్స్ వేయించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. విద్యా సంస్థల అభివృద్ధిలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 150 కోట్లు మంజూరు చేశామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాలకు కూడా ముందస్తు ప్రణాళికలతో సిద్ధమవుతున్నామని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి పుట్టినప్పటి నుండి చివరి వరకు ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడటమే తమ అదృష్టమని, కోటి 15 లక్షల కుటుంబాలకు ఈ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన సగర్వంగా ప్రకటించారు

# ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలి

● అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ● గాలి, నీరు, ఆహారం జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారం ● వృక్షో రక్షతి రక్షితః.. చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం ● దూలపల్లి అటవీ అకాడమీలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకల సందర్భంగా : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అవి మన జీవనానికి పునాదిగా అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పేర్కొన్నారు. గాలి, నీరు, ఆహారం, జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారపడి ఉన్నాయని. "వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తిని ఉటంకిస్తూ చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం అన్నారు. దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విభాగం ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సీ. సువర్ణ, రాజా బహదూర్ వెంకట రామరెడ్డి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా అడవులు తగ్గిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతోందని, వాటి సంరక్షణపై కూడా సమానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క, ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలని పిలుపునిచ్చారు. అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సువర్ణ మాట్లాడుతూ అడవులు మానవ జీవితానికి విడదీయలేని భాగమని, మన మనుగడకు అవే జీవనాధారమన్నారు. సహజ అడవులను సృష్టించాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, అవి ప్రకృతి ఇచ్చిన అమూల్య వరమని తెలిపారు. అగ్నిప్రమాదాలు, వన్యప్రాణుల ముప్పు, ఆక్రమణల మధ్య అడవులను కాపాడటం పెద్ద సవాల్‌గా మారిందన్నారు. అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, అటవీ సిబ్బంది అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు కీలకమని తెలిపారు. అడవుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ పర్యావరణంపై అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి రోజు పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమని తెలిపారు.

ల్యాండ్‌స్లైడ్స్, వాతావరణ మార్పులు, వరదల వంటి పరిణామాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రకృతిని కాపాడితేనే అది మనలను కాపాడుతుందని అన్నారు. పోలీస్ అకాడమీలో ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్ చేంజ్ అంశాలపై ప్రత్యేక కోర్సులు నిర్వహించాలని సూచించారు.

**అటవీ-పోలీస్ అకాడమీల మధ్య ఎంఓయూ**

ఇదే సందర్భంగా దూలపల్లి తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ (టీజీఎస్ఎఫ్ఏ) మరియు హిమాయత్ సాగర్‌లోని రాజా బహదూర్ వెంకట రామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (ఆర్‌బీవీఆర్ఆర్) మధ్య శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సంయుక్త శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ సామగ్రి, ఫ్యాకల్టీ మార్పిడి చేపడతారు. ట్రైనీలకు పరస్పర శిక్షణ అవకాశాలు కల్పించి, శాస్త్రీయ, సాంకేతిక సమాచారాన్ని పంచుకోవడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించనున్నారు. సమన్వయం కోసం సంయుక్త అకాడమిక్ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.

ఈ సందర్భంగా అడవుల, వన్యప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అకాడమీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రధాన ముఖద్వారం, స్విమ్మింగ్ పూల్, కేఫెటేరియా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) వినయ్ కుమార్, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ (అడ్మిన్) ఎస్.జే. ఆశ, సీసీఎఫ్ (క్యాంప్) క్షితిజ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రేఖాభాను, గంగిరెడ్డి తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వాహన్ పోర్టల్ విప్లవాత్మక నిర్ణయం

ప్రజా పాలనలో రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం : రవాణా శాఖ మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వాహన్ పోర్టల్ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాత రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. సోమవారం బేగంపేట వరుణ్ మోటార్స్ వద్ద వాహన్ పోర్టల్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్ , శివలింగయ్య, ఎన్ఐసి ప్రతినిధి జగదీప్ వరుణ్ మోటార్స్ అధినేత వరుణ్ , డిటిసి లు ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈరోజు వాహన్ పోర్టల్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం. దేశంలో అన్ని రాష్ట్రాలు వాహన్ సారథి లో ఉండేవి.. గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం సారథి లో చేరాం. ఈరోజు వాహన్ లో చేరాం. వాహన్ ద్వారా ఈరోజు నుండి రెండవ వాహన కొనుగోలు చేసే వారికి

**2 శాతం అదనపు టాక్స్ రద్దు చేయడం జరిగింది**

రాష్ట్ర వ్యాప్తంగా 15 చెక్ పోస్టులు ఎత్తివేశాం. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం. రవాణా శాఖ ఈవి పాలసీ,స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. షో రూమ్ లలో పారదర్శకంగా వాహనాల రిజిస్టేషన్ అయ్యేలా చేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రవాణా శాఖ చేస్తున్న సంస్కరణలు , రోడ్ సేఫ్టీ పై కేంద్రంలోనే తెలంగాణ ను గడ్కరీ అభినందించారు. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు తెలంగాణ బ్రాండ్ గా మారుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా శాఖ ఈ డిజిటల్ మార్పును ముందుకు తీసుకెళ్తోంది. మన రాష్ట్రంలో రోజుకు సుమారు 1,500 వాహనాలు కొత్తగా రోడ్లపైకి వస్తున్నాయి. ఇలాంటి భారీ సంఖ్యలో వాహనాల సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఈ అవసరాన్ని తీర్చడానికి వాహన్ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ పోర్టల్ ద్వారా వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే జాతీయ డేటాబేస్‌లో సమీకరించబడతాయి. దీని వల్ల సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయి. వాహన రిజిస్ట్రేషన్, ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్, పన్నుల చెల్లింపు వంటి సేవలు ఇప్పుడు ప్రజలకు సులభంగా అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వం ప్రజలకు ఆర్థికంగా కూడా ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. ఈ రోజు నుండి రెండవ మరియు తదుపరి వ్యక్తిగత వాహనాలపై ఉన్న అదనపు 2% జీవితకాల పన్నును రద్దు చేస్తున్నాము.ఇది ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంది. వాహన్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన డేటా లభించి, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, మరియు భవిష్యత్ ప్రణాళికల్లో మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. డిజిటల్ తెలంగాణ నిర్మాణంలో మనమందరం కలిసి ముందుకు సాగుదాం.గతంలో వాహనాల రిజిస్ట్రేషన్ రవాణా శాఖ కార్యాలయాల్లో జరిగేది దానిపై సంస్కరణలు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసిన షో రూమ్ లలోనే వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ప్రభుత్వ వాహనాలు కొనుగోలు చేసే వాటికి ఈవి వాహనాలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ లో అన్ని డీజిల్ ఆటో లు రేటిరోఫిట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మేము పారదర్శకంగా సమర్థవంతంగా వాహనదారులకు ,డీలర్ల తో కోఆర్డినేట్ చేస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నాం. 2016 లో ప్రారంభమైన ఈ వాహన సారథి లో మనం ఈరోజు చేరాం. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ చేరలేదు.. గత సంవత్సరం నిర్ణయం తీసుకొని సారథి లో చేరి ఈరోజు వాహన్ లో చేరాం. వాహనాలకు సంబంధించిన డేటా ఆన్లైన్ లో ఉంటుంది తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా ఉంటుంది. ప్రభుత్వం తెస్తున్న పాలసీ లో భాగస్వామ్యం కావాలి. ఈవీ డీలర్లను ప్రభుత్వం కోరుతుంది.. కంజిమర్లు మీ దగ్గరకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునేలా చేశాం. కన్స్యూమర్ కి ఇబ్బందులు లేకుండా చూడాలి..పారదర్శకంగా సమర్థవంతంగా చేయాలి..వారికి త్వర తర్వగా పూర్తయ్యేలా చేయాలి. రోడ్ సేఫ్టీ లో జ్యూరీ భాగస్వామి కావాలి.. మీరు వాహనాలు అమ్మినప్పుడు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించేలా కొనుగోలు చేసిన వారికి హెల్మెట్ లు ఇవ్వడం..కాలుష్యాన్ని తగ్గించేలా వాహనాన్ని కొనుగోలు చేసిన వారికి ఒక మొక్కను అందించాలి. ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలి..ఏటీఎస్ లు ఏర్పాటు చేస్తున్నాం.. రవాణా శాఖ కు కొత్త లోగో తెచ్చాం.

**రవాణా శాఖ తెస్తున్న సంస్కరణలు పై ప్రజలు సంతోషంగా ఉన్నారు..**

రవాణా శాఖ లో 100 శాతం ఆన్లైన్ లో సేవలు కొనసాగిస్తున్నాం. తెలంగాణ రావడానికి కారకులు ఆర్టీసీ ఉద్యోగులు. రవాణా శాఖ ఆర్టీసీ ఉద్యోగులకు కుటుంబ పెద్దగా ఉంటా. ప్రభుత్వ పరిధిలో రెండు అంశాలున్నాయి. విలీనం ,గుర్తింపు సంఘాలు అంశం ప్రభుత్వం పరిధిలో ఉంది. నా తలుపులు 24 గంటలు తెరిచి ఉంటాయి.. మీరు ఏ సమస్య అయినా నా దగ్గర చర్చించవచ్చు. గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేసింది.. మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బయట పడుతుంది. ప్రయాణికులకు అసౌకర్యం కలిగే విధంగా వ్యవహరించవద్దు. 10 సంవత్సరాలుగా సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి ఉద్యోగాలు ఇచ్చాం. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం.. ఉద్యోగ నియామకాలు చేస్తున్నాం. కొత్త డిపో లు ఏర్పాటు చేశాం..ఆర్టిసి బస్ స్టేషన్ లను అభివృద్ధి చేస్తున్నాం. మహా లక్ష్మీ పథకం విజయవంతం అయిన డ్రైవర్లకు , కండక్టర్ లకు కొంత పని భారమైన వారి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ప్రజలు రవాణా శాఖ చేస్తున్న సేవలు పట్ల సంతృప్తి గా ఉన్నారని మంత్రి పొన్నం పేర్కొన్నారు.


# నిర్వాసితులకు మెరుగైన వసతులు

● మూసీ ప్రక్షాళన వల్ల ఎవరికీ నష్టం కలగనివ్వం ● ప్రతిపక్షాలు రాజకీయాలు పక్కనపెట్టి సహకరించాలి ● శాసన మండలిలో సిఎం ప్రకటన

తెలంగాణ బ్యూరో ప్రతినిది : ఢిల్లీ తరహాలో హైదరాబాద్ కాలుష్య నగరంగా మారకూడదనే ఉద్దేశంతోనే తాము 'హిల్ట్' పాలసీని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన శాసన మండలిలో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన తో పాటు నగరం అంతటా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి భూమి కూడా ఎక్కువగా అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అనేక సంస్కరణలు తీసుకువస్తున్న తమ ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు.

**మూసీ ప్రక్షాళనకు ప్రతిపక్షాలు కలిసి రావాలి..**ప్రస్తుతం నగరంలో మూసీ ప్రక్షాళన అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. గుజరాత్ లో సబర్మతి నది ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని గుర్తు చేస్తూ.. హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అడ్డుకోవడం పక్కన పెట్టి, ఏవైనా మంచి సలహాలు ఇస్తే కచ్చితంగా స్వీకరిస్తామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూసీ వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన వారెవరూ ఈ ప్రక్షాళనను అడ్డుకోరని పేర్కొన్నారు. ఒకవేళ నేరుగా చెప్పడానికి ఇబ్బందిగా ఉంటే మంత్రులతో ఒక కమిటీ వేస్తానని, వారికైనా తమ సూచనలు తెలియజేయాలని కోరారు.

**మూసీ పరివాహక ప్రాంత వాసులకు భరోసా..**మూసీ ప్రక్షాళనలో భాగంగా ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులవుతున్న ప్రతి ఒక్కరినీ తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, బాధితులందరికీ మెరుగైన ఆశ్రయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసిత మహిళలు వ్యాపారం చేసుకోవడానికి అవసరమైన సహకారం కూడా అందిస్తామని తెలిపారు. 'ఏ ఒక్కరికీ నష్టం కలిగించం, అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తాం. ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి ఆందోళన చెందవద్దు' అని సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలి వేదికగా ప్రకటించారు.




**ఉక్రెయిన్ మొదలు పశ్చిమ ఆసియా వరకు జరుగుతున్న యుద్ధాలలో సైన్యాలు కేవలం డేటా విశ్లేషణకే పరిమితం కాకుండా తమ లక్ష్యాలను వేగంగా గుర్తించడానికి, కదన రంగ సమాచారాన్ని విశ్లేషించడానికి, మిషన్ ప్లానింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత ఉపయోగ పడుతోంది. దీనివల్ల కేవలం తెర వెనుక ఉండి సమాచారా న్ని విశ్లేషించే స్థాయి నుండి నేరుగా యుద్ధ రంగంలోకి ఏఐ ప్రవేశించినట్టయింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తోంది. ఎక్కడ చూసినా ఏఐ గురించే చర్చ. మనుషులు గంటలు, రోజుల పాటు చేసే పనులను క్షణాల్లో చేసి పెడుతుంది ఏఐ. ఇప్పుడ టెక్నాలజీ కదనరంగంలోకి వచ్చేసింది. ఇప్పటికే రణరంగం రూపురేఖలను మార్చేసింది ఏఐ. అలాంటి ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకుంది ఇండియన్ ఆర్మీ. సరికొత్త ఏఐ పాలసీని తీసుకొచ్చి మరీ ఇండియన్ ఆర్మీలో మార్పులు చేర్పులు చేస్తోంది. ఇండియన్ ఆర్మీ౹ూ× పాలసీపై ఒక్కసారి ఫోకస్ చేస్తే దానిలో చాలా కీలక విషయాలు ఉన్నాయనేది అర్థమవుతోంది. లీథల్ అటానమస్ వెపన్స్ సిస్టమ్స్‌కు రంగం సిద్ధం చేసింది కొత్త ఏఐపాలసీ. ఏఐ పాలసీ బ్రెయిన్ అయితే.. లా ప్ అనేది శరీరం లాంటిదని చెప్పవచ్చు. ఇండియన్ ఆర్మీలో ఏఐని ఎలా వాడాలి.. ఎలా డేటాను అనలైజ్ చేయాలనేది ఇప్పుడు తేల్చేసింది ఇండియన్ ఆర్మీ.

**ఇండియన్ ఆర్మీకి కిల్లర్ రోబోలు సిద్ధం!**

నిజానికి లాస్ అనేది ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పవచ్చు. ఇవి ప్రత్యేక రకమైన ఆయుధాలు. మనుషులతో ప్రమేయం ఉండదు. శత్రువులను, లక్ష్యాలను సొంతంగా ఐడెంటిఫై చేయగలవు.. సొంతంగానే వాటిపై దాడి చేయగలవు. ఇప్పుడు ఇలాంటి ఆయుధాలను ఇండియన్ ఆర్మీ సిద్ధం చేస్తుంది. మనుషుల అవసరం లేకుండానే యుద్ధ క్షేత్రంలోకి వెళ్లి నిఘా ఉంచడం.. అవసరమైతే దాడులు చేసే ఆయుధాలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో కిల్లర్ రోబోట్స్, అడ్వాన్స్‌డ్ డ్రోన్స్ ఉన్నాయి. హైరిస్క్ ఏరియాల్లో సైనికులను రోబోలతో రిప్లేస్ చేసే అవకాశం ఉంది. సరిహద్దుల్లో కూడా అవసరమైన చోట్లలో ఈ రోబోలను మోహరించే అవకాశాలను పరిశీలిస్తున్నారు.




**ఇండియన్ ఆర్మీ కీలక నిర్ణయం**

అయితే ఏఐకి పూర్తిగా కంట్రోల్ ఇచ్చేస్తే ప్రమాదం కాదా? అనే ప్రశ్నను తనకు తానే వేసుకుంటుంది ఇండియన్ ఆర్మీ. అందుకే హ్యూమన్ ఇన్ ది లూప్ విధానాన్ని అనుసరిస్తోంది. అంటే ఆయుధం లక్ష్యాన్ని గుర్తించినప్పటికీ, కాల్పులు జరపాలా వద్దా అనే తుది నిర్ణయం మనిషి చేతిలోనే ఉండాలనేది ఆలోచన. దీనివల్ల పొరపాట్లు జరగకుండా చూడవచ్చు.

**ఏఐ ల్యాబ్, కొత్త నిబంధనలు**

ఆర్మీలో ఏఐ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ కింద ప్రత్యేక నిపుణులతో ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాదు సైన్యం కోసం ప్రత్యేకంగా ఒక ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, కొత్త పరికరాలన్నింటిలోనూ ఏఐ ఫీచర్లు ఉండేలా నిబంధనలు మార్చారు. ఇండియన్ ఆర్మీలో ఏఐని అడాప్షన్ చేసుకునే విధానాన్ని పర్యవేక్షించే బాధ్యత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ హెడ్‌క్వార్టర్స్‌కు అప్పగించారు. ఏఐస్ట్రాటజీని సిద్ధం చేసే బాధ్యత సిడిఎస్ నేరుగా పర్యవేక్షిస్తారు. ఇప్పటికే డైరెక్టరేట్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇక ప్రతి ఏడాది 400 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు.

## ఏఐతో యుద్ధం కొత్త దశలోకి



అన్‌మ్యాన్‌డ్ కాంబాట్ ఆపరేషన్స్‌ను నిర్వహించే టైమ్‌లను సిద్ధం చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్‌లో కూడా ఏఐ వాడాకాన్ని పెంచే పనిలో ఉన్నారు. ఎలక్ట్రో ఆప్టికల్, ఇన్‌ఫ్రా రెడ్ ఇమెజనరీ, రాడార్, సోనార్, స్పేస్ బేస్‌డ్ ఫీడ్.. ఇలా అన్నింటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లేలా ఏఐని డెవలప్ చేస్తున్నారు. రియల్ టైమ్‌లో శాటిలైట్ ఇమేజ్‌లను, యుఏవి ఫీడ్‌ను అనలైజ్ చేస్తూ పక్కా డేటాను కమాండర్‌లకు అందించనుంది ఈ ఏఐ సిస్టమ్. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలను చూసిన తర్వాత డ్రోన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై మరింత ఫోకస్ చేయనుంది ఇండియన్ ఆర్మీ. ముఖ్యంగా స్వార్మ్ డ్రోన్లను డెవలప్ చేయడంపై ఫోకస్ చేసింది. అటానమస్ ట్యాంకులు, మ్యూల్స్ అంటే మనుషులు లేకుండా యుద్ధ క్షేత్రంలోకి వెళ్లి నిఘా పెట్టే లేదా కాల్పులు జరిపే రోబోటిక్ వాహనాలను డెవలప్ చేయనున్నారు. అంతేకాదు సరిహద్దుల్లో చొరబాటుదారులను గుర్తించి ఆటోమేటిక్‌గా హెచ్చరించమో.. లేదా కాల్పులు జరిపే సెంట్రీ గన్స్‌ను

**హిమాలయాల్లో మనిషికి బదులు రోబోలు**

నిజానికి ఇండియన్ ఆర్మీలోకి రోబోల ఎంట్రీ ఓ గేమ్ ఛేంజర్ అని చెప్పాలి. భూమికి 20వేల అడుగుల ఎత్తులో ఉన్న సియాచిన్‌లాంటి హిమాలయ పర్వతప్రాంతాల్లోని కఠినమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. ఇలాంటి ప్రాంతాల్లోకి వాహనాలుకానీ, హెలికాప్టర్లు కానీ చేరుకోలేవు. ఇక్కడ యుద్ధం చేయడం కాదు.. బతికుండటానికే పోరాటం చేయాలి. ఇలాంటి ప్రాంతాల్లో పనులు చేయడంతో పాటు.. యుద్ధం చేసేందుకు మ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. మ్యూల్ అంటే మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ అని అర్థం. ఇవి చూడ్డానికి నాలుగు కాళ్లతో ఉండి... కుక్కలని పోలిన రోబోలు. ఏఐతో పని చేస్తాయి. మైనస్ 40 డిగ్రీల చలి నుంచి 50 డిగ్రీల ఎండవరకూ ఎలాంటి కఠినమైన వాతావరణాన్నైనా తట్టుకుంటాయి. ఇప్పటికే వీటిని కొన్ని ప్రాంతాల్లో మోహరించారు కూడా. నిటారుగా ఉ ండే పర్వతాలైనా, వేగంగా ప్రవహించే నదులైనా.., అగ్ని ప్రమాదాలూ ఇలా ఏవీ కూడా వీటిని అడ్డుకోలేవు. మందు-పాతరలని ముందుగానే పసిగట్టేందుకు వీటి దగ్గర ప్రత్యేకమైన సెన్సర్లూ, థెర్మల్ కెమెరాలూ ఉంటాయి. ఇది మొదటి అడుగు మాత్రమే.. ఇంకా ఇలాంటి మార్పులు చాలా ఉంటాయని చెబుతోంది ఇండియన్ ఆర్మీ.



**గ్లోబల్ వార్స్ చెబుతున్న నిజం ఇదే**

యుద్ధక్షేత్రంలో ఏఐని బ్యాంక్ ఎండ్ టూల్‌గా వాడటం పాత పద్ధతి. ఇప్పుడు ఫ్రంట్ లైన్స్‌లో కూడా తన సత్తా చాటుతుంది ఏఐ. టార్గెట్‌లను గుర్తించడం.. ఇంటెలిజెన్స్‌ను సేకరించడం, అనలైజ్ చేయడం.. మిషన్‌ను ప్లాన్ చేయడం ఇప్పుడు కామన్‌గా మారిపోయింది. ఉక్రెయిన్ వార్ నుంచి మొదలు పెడితే.. ఇప్పుడు జరుగుతున్న ఇరాన్ యుద్ధం వరకు ఇది ప్రూవ్ అయ్యింది.

**ఏఐ వార్ రేస్‌లో రెండు మహా శక్తులు**


ఇలా ఏఐపై ఎక్కువ ఖర్చు చేసే దేశాల్లో అమెరికానే టాప్ ప్లేస్‌లో ఉంది. అమెరికా 997 బిలియన్ డాలర్లు కేటాయించింది. ఆ దేశ జీడీపీలో ఇది 3.40 శాతం. ఇందులో 384 బిలియన్ డాలర్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చు చేస్తుంది. ఇందులో 9.8 బిలియన్ డాలర్లు అటానమస్, అన్‌మ్యాన్‌డ్ సిస్టమ్స్ కోసమే ఖర్చు చేస్తుంది. ఇక సెకండ్ ప్లేస్‌లో చైనా ఉంది. చైనా కూడా తన రక్షణరంగం కోసం 314 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. చైనా 2024లో ఆర్ అండ్ డీ కోసం ఏకంగా 785 బిలియన్ డాలర్లను ఖర్చు చేసింది. ఇది అమెరికా కంటే చాలా ఎక్కువ.

**ఏఐ యుద్ధానికి రష్యా దీర్ఘకాల ప్లాన్**

రష్యా కూడా తన డిఫెన్స్ బడ్జెట్‌ను గణనీయంగా పెంచింది. ఏకంగా 149 బిలియన్ డాలర్లను కేటాయించింది. అమెరికా, చైనాతో పోల్చితే తక్కువే కానీ.. జీడీపీ పరంగా చూస్తే అన్ని దేశాల కంటే ఎక్కువే అని చెప్పాలి. ఎందుకంటే ఏకంగా ఆరు నుంచి 7 శాతం నిధులను రక్షణ రంగానికే కేటాయిస్తుంది రష్యా. అంతేకాదు రక్షణరంగంలో కొత్త టెక్నాలజీని తీసుకురావడం, ఏఐ డెవలప్‌మెంట్ కోసం పదేళ్ల ప్రణాళికను రచించి అమలు చేస్తోంది రష్యా. ఇక ఇండియా విషయానికి వస్తే.. 93.5 బిలియన్ డాలర్లను రక్షణరంగానికి కేటాయించింది. ఇందులో 29 వేల 100 కోట్లను రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు కేటాయించింది. ముఖ్యంగా సుదర్శన్ చక్ర పేరుతో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను రూపొందిస్తోంది. ఇండియన్ నేవీ, ఐ=ఐూ సంయుక్తంగా ఈ వ్యవస్థను డెవలప్ చేస్తున్నాయి.

**టార్గెట్ గుర్తింపులో 50 రెట్లు వేగం**

నిజానికి అన్ని దేశాలు ఏఐ ప్రాముఖ్యతను తెలుసుకున్నాయి. అందుకే కోట్లాది రూపాయలను ఈ టెక్నాలజీ కోసం కుమ్మరిస్తున్నాయి. కానీ ఈ విషయంలో అమెరికా ఓ అడుగు ముందుకేసిందనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే అనేక యుద్ధాల్లో ఈ టెక్నాలజీని సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసి సక్సెస్



కూడా అయ్యింది. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో అనేక౹ూ× వ్యవస్థలను ఉపయోగించింది. ది గాస్పెల్ పేరుతో ఓ ఆటోమెటిక్ టార్గెట్ సిస్టమ్‌ను రూపొందించింది. ఈ సిస్టమ్ టార్గెట్‌లను 50 రెట్లు వేగంగా గుర్తిస్తాయి. ఇక లావెండర్ పేరుతో అనుమానితులను గుర్తించే వ్యవస్థ ఒకటి.. మిలటరీ ఆపరేటర్లను గుర్తించే ట్రాకింగ్ టూల్స్.. డ్రోన్లను గుర్తించి కూల్చేసే౹ూ× పవర్ గన్‌లను ఈ యుద్ధంలో ఉపయోగించారు.

**ఉక్రెయిన్ యుద్ధంలో AI దూకుడు**

ఉక్రెయిన్ రష్యా వార్‌లో కూడా౹ూ×ని గట్టిగానే వాడారు. రష్యన్ జీపీఎస్ సిస్టమ్‌ను జామ్ చేసి దాడులు చేసే ఆటనమస్ డ్రోన్లను ఉపయోగించారు. అంతేకాదు.. అన్‌క్రూడ్ గ్రౌండ్ వెహికల్స్‌ను కూడా ఈ యుద్ధంలో ఉ పయోగించారు. యుద్ధం చేసే సైనికులకు కావాల్సిన ఆయుధాలు అందించడం.. సైనికులను సురక్షితంగా చేరవేయడం.. కొన్ని సార్లు నేరుగా యుద్ధం చేయడం కూడా చేశాయి. అంతేకాదు శాటిలైట్లు, డ్రోన్లు, గ్రౌండ్ రిపోర్ట్‌లను అనలైజ్ చేసి రియల్ టైమ్ టార్గెట్‌ల డేటాను కమాండర్లకు అందించే డేల్టా సిస్టమ్ కూడా సక్సెస్‌ఫుల్‌గా పనిచేసింది. లెటెస్ట్‌గా వెనిజుయెలాపై అమెరికా చేసిన ఆపరేషన్‌లో కూడా ఏఐ కీలకపాత్ర పోషించింది. అంత్రోపిక్ తీసుకొచ్చిన క్లాడ్ ఏఐని ఉపయోగించింది అమెరికన్ ఆర్మీ. ఈ సిస్టమ్ ద్వారానే నికోలస్ మదురోను అతి తక్కువ టైమ్‌లో కిడ్నాప్ చేయగలిగింది అమెరికా.

**ఇరాన్ వార్‌లో అమెరికా స్ట్రాటజీ సక్సెస్**

ఇక ఇరాన్ వార్‌లో కూడా ప్రాజెక్ట్ మావెన్, క్లాడ్ ఏఐ కీలక పాత్ర పోషించిందని తేలింది. ఒకే వారంలో అమెరికా 3 వేల టార్గెట్‌లను నాశనం చేయడంలో౹ూ×ది కీలకపాత్ర. ఏఐతో రణరంగంలో పైచేయి సాధించింది అమెరికా. చాలా దేశాలు ఇంకా డెవలప్ చేసే పనిలో ఉండగానే కొన్ని దేశాలు మాత్రం ఇప్పటికే అమలు కూడా చేసేస్తున్నాయి.

## యుద్ధ టెక్నాలజీలపై ట్రిలియన్ల ఖర్చు



ఇక్కడో ఇంట్రెస్టింగ్ విషయాన్ని మనం తెలుసుకోవాలి. 2024లో ప్రపంచంలోని అన్ని దేశాల బడ్జెట్‌లను గమనిస్తే.. వాటి రక్షణరంగ బడ్జెట్‌కే 2.7 ట్రిలియన్ డాలర్లు కేటాయించాయి. ఇది అంతకుముందు బడ్జెట్‌తో పోలిస్తే 9.4 శాతం ఎక్కువ. కోల్డ్ వార్ నాటి పరిస్థితుల తర్వాత ఈ స్థాయి పెంపు ఇదే తొలిసార. ఇక 2015 నుంచి 2024 మధ్య బడ్జెట్‌లను పరిశీలిస్తే.. ఏకంగా 37 శాతం బడ్జెట్‌లను పెంచేశాయి ఆయా దేశాలు. ఇందులో ఎక్కువ శాతం ఏఐతో పనిచేసే వెపన్స్, సైబర్ వార్‌ఫేర్ సిస్టమ్స్, శాటిలైట్ లేదా సొంతంగా పనిచేసే డ్రోన్స్ కోసం ఖర్చు చేశాయి.

**దేశాల వారీగా సైనిక, ఏఐ వ్యయాలు..**

**1. అమెరికా:** మొత్తం బడ్జెట్ 997 బిలియన్ డాలర్లు (జీడీపీలో 3.40%). 2026 బడ్జెట్‌లో యుద్ధ పరికరాల కొనుగోళ్లు, పరిశోధన కోసం 384 బిలియన్ డాలర్లు కేటాయించారు. అటాన మస్, మానవరహిత వ్యవస్థల కోసం ప్రత్యేకంగా 9.8 బిలియన్ డాలర్లు కేటాయించారు.

**2. చైనా:** మొత్తం బడ్జెట్ 314 బిలియన్ డాలర్లు (జీడీపీలో 1.70%). 2024లో పరిశోధన కోసం చేసిన ఖర్చు 785.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది మొదటిసారి అమెరికా కంటే ఎక్కువ. బైడూ, అలీబాబా వంటి పౌర సంస్థల ఏఐ సాంకేతికతను నేరుగా సైనిక వ్యవస్థల్లోకి అనసంధానిస్తున్నారు. మిలిటరీ గ్రేడ్ ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి కంప్యూట్ క్లస్టర్ల కోసం 70 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నారు.

3. రష్యా: మొత్తం బడ్జెట్: 149 బిలియన్ డాలర్లు (జీడీపీలో 6-7%). ఏఐ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో 10 ఏళ్ల కాలానికి రక్షణ రంగ ఆధునీకరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది.

**4. భారత్:** మొత్తం బడ్జెట్: 93.5 బిలియన్ డాలర్లు (జీడీపీలో 2.40%). పరిశోధన, అభివృద్ధి కోసం రూ.29,100 కోట్లు కేటాయించారు. డీఆర్‌డీఓ, ఇండియన్ నేవీ కలిసి 'మిషన్ సుదర్శన్ చక్ర'అనే ఏఐ ఆధారిత వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాయి.

# ధోనీ సార్, 60ఏళ్ల దాకా మీరు ఐపిఎల్ ఆడగలరు

గత కొన్నేళ్లుగా ఐపీఎల్ ముగుస్తుందంటే చాలు, 'వచ్చే ఏడాది ధోనీ ఉంటాడా?', 'ధోనీ ఇక ఐపీఎల్?కు రిటైర్మెంట్ ఇచ్చేస్తాడా?' అనే ప్రశ్నలు అందరిలోనూ మెదులుతున్నాయి. ఈ ప్రశ్నకు ధోనీ కూడా స్పందిస్తూ 'కచ్చితంగా వచ్చే ఏడాది ఐపీఎల్?లో నన్ను చూస్తారు!' అంటూ సమాధానం చెప్పుకుంటూ వస్తున్నాడు. అయితే ఈ క్యాష్ రిచ్ లీగ్? మరో కొత్త సీజన్?కు టైమ్ వచ్చేసింది. మరో ఐదు రోజుల్లోనే ఐపీఎల్ 19వ ఎడిషన్ షురూ కానుంది.

ఈ నేపథ్యంలో 44ఏళ్ల ధోనీకి ఈసారి కూడా ఈ ప్రశ్న ఎదురవడం పక్కా! కానీ, ఈసారి అతడు ఎలాంటి జవాబిస్తాడో అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. ఈ క్రమంలో తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ వ్యాఖ్యలు ఆందరినీ ఆకట్టుకుంటున్నాయి. ధోనీకి ఉన్న ఫిట్?నెస్?తో అతను 60ఏళ్ల దాకా ఐపీఎల్ ఆడగలడని శివకార్తికేయన్ అన్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా తాజాగా 'రోర్ 2026' పేరిట ఓ కార్యక్రమం నిర్వహించింది. ఈ ఈవెంట్?లో పాల్గొన్న నటుడు శివకార్తికేయన్ ధోనీ ఐపీఎల్? కెరీర్?పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

**ట్రై చేస్తా- ధోనీ**

"ఇదే ఐపీఎల్ మీకు చివరి సీజనా? అని కొన్నేళ్ల కిందట అడిగినప్పుడు ?'కచ్చితంగా కాదు' అని ఆన్సర్ చెప్పారు. అయితే ప్రతీ సీజన్?లోనూ మీ నుంచి ఇదే ఆన్సర్ రావాలని కోరుకుంటున్నాం. సార్, మీరు ఇప్పటికీ చాలా ఫిట్?గా ఉన్నారు. ఈ ఫిట్?నెస్?తో 60ఏళ్ల దాకా ఆడొచ్చు (సరదాగా)' అని అన్నారు. దీనికి ధోనీ రిప్లై ఇస్తూ 'అది చాలా కష్టం కానీ ట్రై చేస్తా' అని చెప్పారు. ధోనీ సమాధానంతో ఆడియెన్స్ ఒక్కసారిగా ఈలలు, కేరింతలు, చప్పట్లతో మార్మోగిపోయింది.

**రైనా- హెడన్?కు అరుదైన గౌరవం**

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాళ్లు సురేశ్ రైనా, మాథ్యూ హెడెన్?కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఇద్దరు క్రికెటర్లను సీఎస్కే ఫ్రాంచైజీ తమ మొట్టమొదటి హాల్ ఆఫ్ ఫేమ్ఎ లో చేర్చింది. ఈ కార్యక్రమంలో జ్ఞాపికలను అందజేస్తూ రైనా, హెడెన్?ను సీఎస్కే మేనేజ్?మెంట్ సత్కరించింది. దీంతో చెన్నై హాల్ ఆఫ్ ఫేమ్?లో చోటు దక్కించుకున్న తొలి ప్లేయర్లుగా ఈ ఇద్దరూ రికార్డు కొట్టారు. ఐపీఎల్?లో రైనా సీఎస్కే జట్టులో కీలక ప్లేయర్?గా ఎదిగాడు. 2008 నుంచి 2021 దాకా చెన్నైకు ఆడాడు. మధ్యలో రెండేళ్లు (2016, 2018) గుజరాత్ లయన్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక సీఎస్కే టైటిల్ సాధించిన ఐదు సందర్భాల్లో రైనా నాలుగు సందర్భాల్లో (2010, 2011, 2018, 2021) జట్టు సభ్యుడు. అలాగే జట్టు విజయాల్లో అనేకసార్లు కీలక పాత్ర పోషించాడు. 2010, 2014లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్? అవార్డు సైతం నెగ్గాడు. అతడు ఐపీఎల్?లో చెన్నై తరఫున 5529 పరుగులు చేశాడు. ఇక ఆస్ట్రేలియాన్ లెజెండ్ హెడెన్ 2008- 2010 మధ్యలో మూడు సీజన్లలో చెన్నై తరఫున బరిలో దిగాడు. ఈ సీజన్లలో హెడెన్ అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా 2009లో 572 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్నాడు.కాగా, ఈ ఎడిషన్?లో మార్చి 30న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో చెన్నై సూపర్ కింగ్స్ గువాహటి వేదికగా తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు షురూ కానుంది. ఈసారి యువ నాయకుడు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో సీఎస్కే బరిలో దిగనుంది.




# ఐపీఎల్‌లో హ్యాట్రిక్ మ్యాజిక్

**19ఏళ్లలో ఆ ముగ్గురు బౌలర్ల రికార్డులే వేరు!**

**ఐపీఎల్ చరిత్రలో తొలి హ్యాట్రిక్ వీరుడిగా లక్ష్మీపతి బాలాజీ-**

**మూడు హ్యాట్రిక్కులతో ఎవరికీ అందని రికార్డు సృష్టించిన సీనియర్ స్పిన్నర్**

**ఒకే సీజన్‌లో రెండు హ్యాట్రిక్కులు తీసిన ఏకైక ఆటగాడు**



క్రికెట్‌లో బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతుంటే బౌలర్లు తమదైన వ్యూహాలతో చెక్ పెడుతుంటారు. అయితే కేవలం మూడు బంతుల్లోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసే 'హ్యాట్రిక్' మ్యాజిక్ మాత్రం ఎప్పుడూ ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. ఐపీఎల్ 19 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఇప్పటివరకు మొత్తం 23 సార్లు ఈ అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. 2008లో మొదలైన ఈ లీగ్?లో ఎందరో దిగ్గజ బౌలర్లు తమ స్పిన్, స్పీడ్?తో బ్యాటర్లను బోల్తా కొట్టించి హ్యాట్రిక్ క్లబ్?లో చేరారు. పరుగుల వరద పారే ఈ లీగ్‌లో బౌలర్లు తమ ఆధిపత్యాన్ని చాటుకున్న ఆ అద్భుత హ్యాట్రిక్ గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**తొలి హ్యాట్రిక్ రికార్డు**

ఐపీఎల్ చరిత్రలో మొట్టమొదటి హ్యాట్రిక్ నమోదు చేసిన ఘనత లక్ష్మీపతి బాలాజీకి దక్కుతుంది. 2008లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతూ పంజాబ్ కింగ్స్?పై ఆయన ఈ రికార్డ్ అందుకున్నారు. ఆఖరి ఓవర్?లో పంజాబ్ గెలవడానికి 19 పరుగులు కావాల్సిన సమయంలో, వరుసగా ఇర్ఫాన్ పఠాన్, పీయూష్ చావ్లా, విఆర్వీ సింగ్?లను అవుట్ చేసి బాలాజీ హ్యాట్రిక్ పూర్తి చేశారు. అదే మ్యాచ్?లో ఐదు వికెట్లు తీసి బెస్ట్ బౌలర్?గా నిలవడం విశేషం. చెన్నై గడ్డపై జరిగిన ఈ అద్భుతం ఇప్పటికీ అభిమానుల గుండెల్లో నిలిచిపోయింది.

**అమిత్ మిశ్రా అరుదైన ఫీట్- మూడు సార్లు హ్యాట్రిక్**

ఐపీఎల్ హ్యాట్రిక్?ల జాబితాను ఒకసారి గమనిస్తే లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా పేరు అగ్రస్థానంలో కనిపిస్తుంది. అతను తన కెరీర్?లో ఏకంగా మూడు సార్లు హ్యాట్రిక్కులు సాధించి ఎవరికీ అందని రికార్డును అందుకున్నారు. విశేషం ఏమిటంటే, ఈ మూడు హ్యాట్రిక్కులను మూడు వేర్వేరు జట్ల తరఫున (ఢిల్లీ క్యాపిటల్స్, డెక్కన్ చార్జర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్) సాధించారు. బ్యాటర్లను బురిడీ కొట్టించడంలో మిశ్రా చూపించిన ఆ స్పిన్ మ్యాజిక్ ఐపీఎల్?లోనే టాప్ హైలైట్స్ అని చెప్పవచ్చు.

**యువరాజ్ సింగ్ రికార్డు- ఒకే సీజన్?లో రెండు సార్లు**

భారత మాజీ స్టార్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ బౌలింగ్‌లోనూ తనదైన ముద్ర వేశారు. 2009 సీజన్లో పంజాబ్ కింగ్స్ తరఫున ఆడుతూ ఏకంగా రెండు సార్లు హ్యాట్రిక్కులు పడగొట్టారు. ఒకే సీజన్లో రెండు హ్యాట్రిక్కులు తీసిన ఏకైక బౌలర్‌గా యువరాజ్ ఒక రికార్డ్ సృష్టించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆ సీజన్ మొత్తంలో అతను తీసిన వికెట్లు కేవలం ఆరు మాత్రమే, ఆ ఆరూ ఈ రెండు హ్యాట్రిక్కుల రూపంలోనే రావడం గమనార్హం. రోహిత్ శర్మ కూడా అదే ఏడాది హ్యాట్రిక్ తీయడంతో 2009 సీజన్లో అత్యధికంగా మూడు హ్యాట్రిక్కులు నమోదయ్యాయి.

**చాహల్ లేటెస్ట్ మ్యాజిక్**

ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ యుజ్వేంద్ర చాహల్, తన హ్యాట్రిక్‌ల జాబితాను కూడా పెంచుకుంటున్నారు. ఐపీఎల్ 2025 సీజన్లో పంజాబ్ కింగ్స్ తరఫున ఆడుతూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ సాధించారు. 19వ ఓవర్లో వరుసగా దీపక్ హుడా, అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్‌ల వికెట్లు తీసి చాహల్ ఈ ఘనత అందుకున్నారు. దీంతో మిశ్రా, యువరాజ్ సరసన మల్టిపుల్ హ్యాట్రిక్?లు తీసిన బౌలర్ల జాబితాలో చాహల్ కూడా చేరారు.

**శామ్ కరన్?వెరైటీ రికార్డు- రెండు ఓవర్ల హ్యాట్రిక్**

ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ శామ్ కరన్ ఐపీఎల్‌లో ఒక వెరైటీ హ్యాట్రిక్ రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆడుతున్నప్పుడు రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి హ్యాట్రిక్ పూర్తి చేశారు. ఒక ఓవర్ చివరి బంతికి వికెట్ తీసి, తన తదుపరి ఓవర్లోని మొదటి రెండు బంతులకు వికెట్లు పడగొట్టడం ద్వారా ఈ ఫీట్ సాధించారు. ఐపీఎల్‌లో రెండు వేర్వేరు ఓవర్ల స్పెల్స్‌లో కలిపి హ్యాట్రిక్ తీసిన ఏకైక బౌలర్‌గా శామ్ కరన్ గుర్తింపు పొందారు.

**టీమ్స్, వేదికల రికార్డులు**

ఇక జట్ల పరంగా చూస్తే పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు అత్యధికంగా చెరో 5 హ్యాట్రిక్కులు సాధించి టాప్‌లో ఉన్నాయి. అంటే ఈ జట్ల బౌలర్లు ప్రత్యర్థి టీమ్‌లను ఎక్కువగా హ్యాట్రిక్కులతో దెబ్బతీశారు. ఇక దురదృష్టవశాత్తూ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అత్యధికంగా 4 సార్లు హ్యాట్రిక్కులకు బలైంది, అంటే ఈ టీమ్ బ్యాటర్లు నాలుగు సార్లు వరుసగా వికెట్లు ఇచ్చుకున్నారు. ఇక మైదానాల విషయానికి వస్తే, అహ్మదాబాద్, బెంగళూరు స్టేడియాలు హ్యాట్రిక్కులకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి.

ఈ రెండు వేదికల్లోనే అత్యధికంగా చెరో మూడు సార్లు బౌలర్లు ఈ అరుదైన హ్యాట్రిక్ ఫీట్ సాధించారు. ఓవర్సీస్ ప్లేయర్లలో దక్షిణాఫ్రికా పేసర్ మఖాయ ఎన్తిని ఐపీఎల్‌లో తొలి ఓవర్సీస్ హ్యాట్రిక్ వీరుడిగా నిలిచారు. ఐపీఎల్‌లో హ్యాట్రిక్ సాధించడం అనేది కేవలం అదృష్టం మాత్రమే కాదు, బౌలర్‌కు టాలెంట్ కూడా హై రేంజ్‌లోనే ఉండాలి. ఇక రాబోయే సీజన్లలో మరెంత మంది ఈ హ్యాట్రిక్ క్లబ్‌లో చేరుతారో చూడాలి.

# ఆకాష్ దీప్ స్థానంలో
# కేకేఆర్ జట్టులోకి సౌరభ్ దూబే



ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే అనేక జట్లకు ఊహించని షాక్ తగులుతోంది. పలువురు ప్లేయర్లు గాయాల కారణంగా జట్టుకు దూరం అవుతుండగా పలువురు విదేశీ ప్లేయర్లు ఎన్ ఓసీ లభించకపోవడంతో ఈ సీజన్ కు అందుబాటులోకి రావడం ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు సైతం కీలక ప్లేయర్ దూరం అయ్యాడు. దీంతో ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి ముందే కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. గాయం కారణంగా జట్టుకు దూరమైన టీమిండియా పేసర్ ఆకాష్ దీప్ స్థానంలో, విదర్భ కు చెందిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్ సౌరభ్ దూబేను తీసుకోవాలని కేకేఆర్ యాజమాన్యం నిర్ణయించింది. 28 ఏళ్ల సౌరభ్ దూబే గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఐపీఎల్‌లో అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. ప్రస్తుతం కేకేఆర్ క్యాంప్‌లో చేరుతున్న ఆయనపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ఈ మార్పుకు సంబంధించి కేకేఆర్ ఫ్రాంచైజీ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎస్ఆర్‌హెచ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో రచ్చ

**ఇషాన్, జీషన్ మధ్య వాగ్వాదం**

**ఒకే ఓవర్‌లో 20 పరుగులిచ్చి ఇషాన్‌ను అవుట్ చేసిన జీషన్**

**వికెట్ తీశాక కెప్టెన్‌కు వేలు చూపిస్తూ అగ్రెసివ్ సెండాఫ్**



ఐపీఎల్ 2026 హంగామా మొదలవ్వడానికి ఇంకా కొద్ది రోజులే సమయం ఉంది. ఈ లోపు అన్ని జట్లు ప్రాక్టీస్ మ్యాచులతో తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే, సన్ రైజర్స్ హైదరాబాద్ ఎస్?ఆర్?హెచ్? క్యాంప్‌లో జరిగిన ఒక సంఘటన ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ప్రాక్టీస్ మ్యాచులు అంటే ఆటగాళ్ల ఫామ్‌ను పరీక్షించుకోవడానికి జరుగుతుంటాయి. కానీ ఎస్ఆర్‌హెచ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో మాత్రం సీన్ రివర్స్ అయింది. మైదానంలోనే ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరగడం, ఒకరిపై ఒకరు కోపంతో ఊగిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు జట్టు కెప్టెన్‌నే ఒక బౌలర్ ఎందుకు ఎదిరించాల్సి వచ్చింది? ఆ సమయంలో అక్కడ ఏం జరిగిందో ఇప్పుడు వివరంగా చూద్దాం.

**కెప్టెన్‌పై బౌలర్ పంజ- ప్రాక్టీస్ మ్యాచ్‌లో హీట్ :** ఎస్ఆర్‌హెచ్ అంతర్గత ప్రాక్టీస్ మ్యాచ్ జరుగుతుండగా, స్టాండ్ ఇన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ వివాదం జరిగింది. లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ వేసిన ఒక ఓవర్‌లో ఇషాన్ కిషన్ తనదైన శైలిలో విరుచుకుపడి 20 పరుగులు రాబట్టాడు. అయితే, అదే ఓవర్ చివరి బంతికి జీషన్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఇషాన్ కిషన్‌ను అవుట్ చేశాడు. వికెట్ తీసిన జోష్‌లో జీషన్ తన వేలు చూపిస్తూ ఇషాన్‌కు ఘాటైన సెండాఫ్ ఇవ్వడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

**ఇషాన్?కిషన్?సీరియస్- మైదానంలో వాగ్వాదం** జీషన్ అన్సారీ ప్రవర్తన చూసిన ఇషాన్ కిషన్ వెంటనే క్రీజులో ఆగిపోయి బౌలర్‌తో వాగ్వాదానికి దిగాడు. ఒక చిన్న ప్రాక్టీస్ మ్యాచ్‌లో అదీ తన జట్టు కెప్టెన్‌పై బౌలర్ అలా వేలు చూపించడం ఇషాన్‌కు నచ్చలేదు. వీరిద్దరి మధ్య కొద్దిసేపు వేడి వాతావరణం కొనసాగడం కెమెరాల్లో రికార్డ్ అయింది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో, బౌలర్ ప్రవర్తన సరిగ్గా లేదని కొందరు ఫ్యాన్స్ విమర్శిస్తుండగా, మరికొందరు మాత్రం ఇది కేవలం ఆటలో భాగమని సమర్థిస్తున్నారు.

**స్నేహపూర్వక సంభాషణేనా? క్లారిటీ ఇచ్చిన నెటిజన్లు** ఈ గొడవపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండగా, కొందరు అభిమానులు మరో కోణాన్ని కూడా బయటపెట్టారు. ఆ సమయంలో ఇషాన్ కిషన్ ముఖంపై చిరునవ్వు కూడా కనిపించిందని, ఇది కేవలం స్నేహితుల మధ్య జరిగే సరదా పోరే అని వారు వాదిస్తున్నారు. ప్రాక్టీస్ మ్యాచుల్లో ఆటగాళ్ల మధ్య ఇలాంటి చిన్న చిన్న గొడవలు సహజమేనని, ఒకే జట్టు కోసం ఆడేటప్పుడు ఇలాంటివి సీరియస్‌గా తీసుకోకూడదని మరికొందరు సూచిస్తున్నారు.

**రిథమ్‌లో ఉన్న ఇషాన్**వివాదాన్ని పక్కన పెడితే, క్రికెట్ పరంగా ఎస్ఆర్‌హెచ్‌కు ఇది మంచి పరిణామమేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌లో మంచి రిథమ్‌లో ఉండటం, జీషన్ అన్సారీ ధీటుగా బౌలింగ్ చేసి వికెట్ తీయడం జట్టుకు కలిసొచ్చే అంశం. ఐపీఎల్ వంటి హై ప్రెజర్ టోర్నమెంట్‌లో ఇలాంటి దూకుడు అవసరమేనని కోచింగ్ స్టాఫ్ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కమిన్స్ లేని లోటు తీర్చేలా ఇషాన్ జట్టును సమర్థవంతంగా నడిపిస్తున్నాడు.

**ఎస్ఆర్‌హెచ్ శిబిరంలో తీవ్రమైన పోటీ**ఎస్ఆర్‌హెచ్ శిబిరంలో ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. తుది జట్టులో స్థానం కోసం ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్లలో కూడా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక లేటెస్ట్ గా జరిగిన ఇషాన్, జీషన్ ఉదంతం కూడా ఈ పోటీతత్వానికి ఒక నిదర్శనమని చెప్పవచ్చు. యువ ఆటగాళ్లు తమ సత్తా చాటుకోవడానికి సీనియర్లపై కూడా పైచేయి సాధించాలని చూడటం ఒక రకంగా జట్టులో గెలవడానికి ఉపయోగపడదే.

**ఆర్‌సీబీతో తొలి పోరు- సిద్ధమవుతున్న ఆరెంజ్ ఆర్మీ** మార్చి 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఎస్ఆర్‌హెచ్ తలపడనుంది. ఈ మెగా పోరుకు ముందు జరిగిన ఈ ప్రాక్టీస్ మ్యాచ్ వివాదం ఆటగాళ్లను మానసికంగా సిద్ధం చేసేలా ఉంది. జట్టులోని లోపాలను సరిదిద్దుకుని పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ చూస్తోంది. ఈ నేపథ్యంలోనే వ్యూహాలకు పదును పెడుతూ మ్యాచులను నిర్వహిస్తోంది.ఏదేమైనా క్రికెట్ మైదానంలో ఆటగాళ్ల మధ్య ఇలాంటి పరిస్థితులు సహజం. ముఖ్యంగా ఐపీఎల్ లాంటి టోర్నీకి ముందు ఆటగాళ్లు ఎంత సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారో ఈ మూమెంట్స్ చూస్తేనే అర్థమవుతుంది. ఇషాన్ కిషన్ కెప్టెన్సీలో ఎస్ఆర్‌హెచ్ ఈసారి ఎలాంటి ఫలితాలను సాధిస్తుందో చూడాలి. ఆరంభ మ్యాచుల్లో కమిన్స్ లేని లోటును ఇషాన్ తన బ్యాటింగ్ అలాగే నాయకత్వంతో భర్తీ చేస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# వైభవ్ సూర్యవంశీపై అందరి కళ్లూ..

**రాణిస్తే టీమ్ఇండియాలో ఛాన్సు!**



14 ఏళ్ల కుర్రాడికి ఐపీఎల్‌లో అవకాశం దక్కడమే గొప్ప. అలాంటిది గత ఏడాది ఆ వయసులో బరిలోకి దిగి విధ్వంసక బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు వైభవ్ సూర్యవంశీ. గత ఏడాది కాలంలో అండర్-19 స్థాయిలో నిలకడగా రాణించిన ఈ కుర్రాడిపై ఈ ఐపీఎల్ ముంగిట అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిన్నోడు ఈసారి కూడా ఐపీఎల్‌లో రాణించాడంటే.. టీమ్ఇండియాలో చోటు రూపంలో పెద్ద అవకాశం అతడి తలుపు తట్టే అవకాశముంది.

# పిసిబి లో ముదురుతున్న సంక్షోభం




ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు టాప్ జట్లతో ఒకటిగా వెలిగిన పాకిస్థాన్ క్రికెట్ ప్రస్తుతం అత్యంత గందరగోళ పరిస్థితిలో ఉంది. కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, తెరవెనుక బోర్డు వ్యవహారశైలి కూడా ఆ జట్టును పతనం దిశగా నడిపిస్తోంది. ఇటీవల ఆ జట్టు మాజీ వైట్ బాల్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పాక్ క్రికెట్ బోర్డు పిసిబి లో ఉన్న 'టాక్సిక్' వర్క్ కల్చర్ గురించి ఆయన బయటపెట్టిన నిజాలు వింటే, అంతర్జాతీయ స్థాయిలో ఒక బోర్డు ఇంత బాధ్యతారాహిత్యంగా ఎలా ఉంటుందో అర్థమవుతుంది. అసలు కిర్‌స్టన్ అంతటి వాడే పాక్ కోచ్ పదవికి ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది? అక్కడ కోచ్‌లకు ఎదురవుతున్న అవమానాలు ఏంటి? అనే అంశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఆ వివరాల్లోకి వెళితే..

**అడుగడుగునా జోక్యం- పని చేసే వాతావరణం లేదు**

శ్రీలంక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో గ్యారీ కిర్‌స్టన్ పాక్ బోర్డుపై విమర్శల వర్షం కురిపించారు. బోర్డు అధికారుల జోక్యం తాను గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రెస్సింగ్ రూమ్ వెలుపల నుంచి వచ్చే అనవసరపు ఒత్తిడి, మర్యాద లేకపోవడం వల్ల ఆటగాళ్లతో కలిసి ఒక వ్యూహాన్ని రూపొందించడం కోచ్‌లకు అసాధ్యంగా మారిందని ఆయన పేర్కొన్నారు. కేవలం ఆరు నెలల కాలంలోనే తనకు ఎదురైన చేదు అనుభవాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

పీసీబీ పాత పద్ధతి- కోచ్‌లే బలిపశువులు!

జట్టు ఏదైనా మ్యాచ్ ఓడిపోతే వెంటనే కోచ్‌లపై ఆంక్షలు విధించడం లేదా వారిని తొలగించడం పీసీబీకి పరిపాటిగా మారిందని కిర్‌స్టన్ విమర్శించారు. పరిపాలన పరమైన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి కోచ్‌లను బలిపశువులను చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. జట్టు ఆటతీరు సరిగ్గా లేనప్పుడు మద్దతు ఇవ్వాల్సింది పోయి, కోచ్‌ల అధికారాన్ని తగ్గించడం అనేది వినాశకరమని హెచ్చరించారు. కోచ్‌లకు స్వేచ్ఛ ఇవ్వనప్పుడు అసలు వారిని ఎందుకు నియమించుకుంటారని సూటిగా ప్రశ్నించారు.

**రాజీనామాకు దారి తీసిన పవర్ స్ట్రగుల్**

2024 టీ20 వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ నిష్క్రమించిన తర్వాత బోర్డుకు, కోచ్‌కు మధ్య దూరం పెరిగింది. ఆటగాళ్ల ఫిట్‌నెస్, మానసిక దృఢత్వాన్ని పెంచేందుకు కిర్‌స్టన్ చేసిన ప్రయత్నాలకు బోర్డు నుంచి సహకారం లభించలేదు. దీనికి తోడు సెలక్షన్ కమిటీలో హెడ్ కోచ్‌కు ఉన్న ఓటు హక్కును పీసీబీ తొలగించడం అసలు సమస్యకు దారి తీసింది. ఆస్ట్రేలియా పర్యటనకు జట్టును ఎంపిక చేయడంలో గానీ, మహమ్మద్ రిజ్వాన్‌ను కెప్టెన్ గా నియమించడంలో గానీ కిర్‌స్టన్ ప్రమేయం లేకుండానే నిర్ణయాలు జరిగిపోయాయి. దీంతో తన గౌరవాన్ని కాపాడుకోవడానికి ఆయన పదవి నుంచి తప్పుకున్నారు.

**గిల్లెస్పీకి కూడా అదే అవమానం**

కేవలం కిర్‌స్టన్ మాత్రమే కాదు, ఆస్ట్రేలియా దిగ్గజం జేసన్ గిల్లెస్పీ కూడా ఇలాంటి పరిస్థితులే ఎదుర్కొన్నారు. ఇంగ్లాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ సిరీస్ విజయం అందించినప్పటికీ, గిల్లెస్పీని బోర్డు పక్కన పెట్టింది. కనీసం ఆయనకు సమాచారం ఇవ్వకుండానే హై పెర్ఫార్మెన్స్ కోచ్ టిమ్ నీల్సన్‌ను పీసీబీ తొలగించింది. ఇది గిల్లెస్పీని తీవ్రంగా అవమానించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు ఉన్న చోట ఎంతటి గొప్ప కోచ్ వచ్చినా విజయం సాధించడం అసాధ్యమని కిర్‌స్టన్ వ్యాఖ్యానించారు.

**జట్టులో ఇదే అసలైన లోపం**

భారత్?తో జరిగిన మ్యాచ్‌లలో ఓడిపోయిన తర్వాత, పాక్ జట్టులో కనీస ఐక్యత లేదని కిర్‌స్టన్ ఆటగాళ్లకు మొహం మీదే చెప్పినట్లు వార్తలు వచ్చాయి. బోర్డులో ఉన్న వర్గపోరు డ్రెస్సింగ్ రూమ్ మీద కూడా ప్రభావం చూపిస్తోందని ఆయన గ్రహించారు. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు నమ్మకం కోల్పోవడం, బోర్డు సభ్యుల రాజకీయాలు జట్టు ప్రదర్శనను దెబ్బతీస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. లాహోర్‌లోని బోర్డు కార్యాలయం నుంచి వచ్చే నిర్ణయాలు క్రికెట్ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తన పంథాను మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ఆ జట్టు మరింతగా దిగజారిపోయే ప్రమాదం ఉంది. మోహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని బోర్డు ప్రొఫెషనల్స్ కు ఇచ్చే గౌరవం ఏంటో కిర్‌స్టన్, గిల్లెస్పీ ఉదంతాలు నిరూపించాయి. కిర్‌స్టన్ చేసిన కామెంట్స్ మళ్ళీ చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే నష్టాల్లో ఉన్న పిసిబి తరచుగా భారతదేశంపై ఏదో ఒక రకంగా విషం చిమ్ముతూనే ఉంటుంది. అయితే గురువులకు కనీసం గౌరవం ఇవ్వకుండా ఉండడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. మరి కిర్‌స్టన్ కామెంట్స్ విషయంలో పిసిబి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.

**ఖాళీ స్టేడియాల్లోనే**

# పాకిస్థాన్ సూపర్ లీగ్ మ్యాచ్‌లు

**మధ్యప్రాచ్య యుద్ధం వల్ల ఏర్పడిన ఇంధన కొరత కారణం**

**పిఎస్ఎల్ 2026 మ్యాచ్‌లపై పీసీబీ నిర్ణయం.**

**ప్రారంభ వేడుక రద్దు, వేదికలు తగ్గింపు.**




అమెరికా,ఇజ్రాయెల్ వెసర్స్ ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కారణంగా పాకిస్థాన్‌లో తీవ్రమైన ఇంధన కొరత ఏర్పడటంతో ఆ ప్రభావం పాకిస్తాన్ సూపర్ లీగ్ 2026 తీవ్రంగా పడింది. దీంతో 2026 సీజన్‌పై పీసీబీ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు అమలులో ఉన్నందున, ప్రజల రాకపోకలను తగ్గించేందుకు ప్రారంభ మ్యాచ్‌లను ఖాళీ స్టేడియాల్లో నిర్వహించనున్నట్లు పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆదివారం ప్రకటించారు. అంతేకాకుండా, గతంలో ఆరు నగరాల్లో నిర్వహించాలని ప్లాన్ చేసినప్పటికీ, వనరులను ఆదా చేసేందుకు ఇప్పుడు కేవలం లాహోర్, కరాచీ నగరాలకు మాత్రమే వేదికలను పరిమితం చేశారు. లాహోర్‌లో వైభవంగా జరగాల్సిన ప్రారంభ వేడుకను కూడా బోర్డు రద్దు చేసింది.

మార్చి 26 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో, పరిస్థితులు మెరుగు పడే వరకు ప్రేక్షకులను అనుమతించబోమని నఖ్వీ స్పష్టం చేశారు. ఒకవైపు ప్రజలను ప్రయాణాలు తగ్గించుకోవాలని కోరుతూ, మరోవైపు స్టేడియాలకు వేల సంఖ్యలో రావాలని పిలవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులకు 72 గంటల్లోపు పూర్తి నగదును రీఫండ్ చేస్తామని, ఫ్రాంచైజీలకు జరిగే ఆదాయ నష్టాన్ని బోర్డు భరిస్తుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా, ఇదే సమయంలో ఐపీఎల్ కోసం పిఎస్ఎల్ ఒప్పందాలను కాదనుకున్న విదేశీ ఆటగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పీసీబీ బోర్డు హెచ్చరించింది.

# పాన్ వరల్డ్ భామలకు పెద్ద పీట

ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమ టార్గెట్ 'పాన్-వరల్డ్' లో సంచలనం సృష్టించడం. ఏ సినిమా చూసినా దాదాపుగా పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ గా మారుతుంది. దేశీయ మార్కెట్‌నే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో దక్షిణాది దర్శకులు భారీ బడ్జెట్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో దర్శకులు తమ సినిమాల్లోని కథానాయికల ఎంపిక విషయంలో కొత్త ఒరవడిని సృష్టి స్తున్నారు. గ్లోబల్ మార్కెట్‌ను ఆకట్టుకోవడానికి, బాలీవుడ్ ఆడియన్స్‌కు దగ్గరవ్వడానికి మన డైరెక్టర్లు అంతా బాలీవుడ్ భామలకే పెద్ద పీట వేస్తున్నారు.



ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' కోసం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ప్రియాంక చోప్రాను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. హాలీవుడ్‌లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న ప్రియాంక ఈ గ్లోబల్ అడ్వెంచర్ మూవీకి ప్లస్ పాయింట్ అవుతుందని రాజమౌళి భావిస్తున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో సినిమా బిజినెస్‌ను విస్తరించడానికి ప్రియాంక వంటి గ్లోబల్ స్టార్ తోడవ్వడం ఈ ప్రాజెక్టుకు ఒక పెద్ద బూస్ట్ అని చెప్పొచ్చు.



బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తోన్న 'పెద్ది' చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే ఎన్టీఆర్ సరసన 'దేవర' సినిమాలోనూ ఆమెనే కథానాయికగా నటిం చింది. క్లారిటీ ఇచ్చే సిన దిల్ రాజు 'దేవర 2'లో తంగగా జాన్వీ కపూర్ ప్రేక్షకుల మరంత దగ్గర కానుంది. శ్రీదేవి తన యగా బాలీవుడ్‌లో క్రేజ్ సంపాదించుకున్న జాన్వీ ఈ రెండు మెగా ప్రాజెక్టుల ద్వారా టాలీవుడ్‌లో తన స్థా నాన్ని సుస్థిరం చేసుకునే పనిలో ఉంది. ఆమె రాకతో ఈ సినిమాలకు హిందీ బెల్ట్‌లో విపరీతమైన క్రేజ్ వస్తోంది.



నవతరం మాస్ సినిమాల స్పెషలిస్ట్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో కూడా బాలీవుడ్ ముద్దుగుమ్మలనే ఎంపిక చేసారు. ప్రభాస్ సరసన త్రిప్తీ డిమ్రీని ఎంపిక చేయగా, మరో పాత్రకు ఐశ్వర్య దేశ్ తీసుకున్నారు. 'యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిన త్రిప్తీ డిమ్రీ ప్రభాస్ సరసన నటిస్తుండటంతో సినిమాపై బాలీవుడ్‌లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సౌత్ హీరో - నార్త్ హీరోయిన్ అనే కాంబినేషన్ ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ మంత్రంగా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల విషయం లోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

ఇలా దక్షిణాది దర్శకులు బాలీవుడ్ నటీమణుల వైపు మొగ్గు చూప డానికి ప్రధాన కారణం మార్కెట్ విస్తరణే. ఈ విధమైన ఆ లో చ నా ధోరణితో దర్శ కులు క్యాష్ చే సు కుంటున్నారు. దక్షిణాది నటుల యాక్షన్ మాస్ ఇమేజ్‌కు బాలీవుడ్ హీరోయిన్ల గ్లామర్ తోడైతే సినిమాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. అంతే కాదు ఓటీటీ, శాటిలైట్ హక్కుల పరంగా కూడా ఇలాంటి కాంబినేషన్లకు భారీ ధర పలుకుతోంది. అందుకే కథానాయికల ఎంపికలో దర్శకులు ఎక్కడా రాజీ పడలేదు. పాన్-ఇండియా లేదా పాన్-వరల్డ్ అప్పీల్ ఉన్న భామలనే ఎంచుకుంటున్నారు. భవిష్యత్ లో టాలీవుడ్ గ్లోబల్ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా మారనుంది. మన హీరోల సత్తాకు బాలీవుడ్ భామల పాపులారిటీ తోడవ్వడం వల్ల భారతీయ సినిమా రేంజ్ అంతకంతకు పెరుగుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని భారీ పాన్-వరల్డ్ ప్రాజెక్టుల్లో ఇలాంటి క్రేజీ కాంబినేషన్లతో ప్రేక్షకుల మన్ననలను దర్శకులు పెంచుకోనున్నారు.



## మంచి సంగీతాన్నిఅందించే ప్రోత్సాహాన్ని గద్దర్ అవార్డ్ అందించింది

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తనదైన అందం.. అభినయంతో రెండు దశాబ్దాల కాలంగా ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. కేవలం వెండితెరపైనే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తమన్నా తనదైన ముద్ర వేస్తోంది. తాజాగా లక్మే ఫ్యాషన్ వీక్ వేదికగా తమన్నా ధరించిన పింక్ డిజైనర్ దుస్తులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ఫోటో స్టోరీలో తమన్నా మెరుపులు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మిల్కీ గ్లామర్ చూస్తుంటే ఇప్పటికీ కాలేజీ అమ్మాయిలాగే ఉందంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ భూమిక శర్మ రూపొందించిన ఆఫ్టర్ గ్లో కలెక్షన్‌లో భాగంగా తమన్నా ఈ పింక్ కలర్ మోడ్రన్ లెహంగాలో మెరిశారు. ఈ దుస్తుల గురించి తమన్నా స్పందిస్తూ ఈ డ్రెస్ ధరించడం చాలా సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. ఇది ప్లేఫుల్‌గా, మోడ్రన్‌గా ఉంటూనే ఒక రకమైన ప్రశాంతతను, మెరుపును ఇస్తోందని తన ఇన్‌స్టాలో పేర్కొన్నారు. ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకునే వారికి ఈ లుక్ ఒక స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ పింక్ లెహంగాపై చేసిన సునిశితమైన ఎంబ్రాయిడరీ వర్క్.. జతగా ఎంపిక చేసుకున్న మోడ్రన్ బ్లౌజ్ తమన్నా అందాన్ని రెట్టింపు చేశాయి. ఆధునికత, సంప్రదాయం కలగలిసిన ఈ లెహంగాలో ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఈ ఫోటోలను చూసిన అభిమానులతో పాటు తోటి నటి కాజల్ అగర్వాల్ సైతం ఈ లుక్‌కు ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. ప్రస్తుతం సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా ఓటిటి ప్లాట్‌ఫామ్స్ పై కూడా తన హవా కొనసాగిస్తూ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటున్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటిస్తూ తన విలక్షణతను చాటుకుంటున్నారు. ప్రస్తుతం సినిమాల విషయానికి వస్తే 'పురుషన్', షాహిద్‌తో ఓ రోమియో, అజయ్ దేవగన్‌తో రేంజర్ చిత్రాల్లో నటిస్తోంది. 'వివాన్ - ఫోర్స్ ఆఫ్ ద ఫారెస్ట్' షూటింగ్ దశలో ఉంది. ఈ ప్రాజెక్టులపై మంచి అంచనాలు ఉన్నాయి. సినిమాలతో పాటు నెట్‌ఫ్లిక్స్ , హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటిటి సంస్థల కోసం కొన్ని ఆసక్తికరమైన వెబ్ ఒరిజినల్స్‌లో నటించనున్నారని సమాచారం. వీటితో పాటు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారట. స్టైలిష్ లుక్స్‌తో ఫ్యాషన్ ప్రియులను.. పవర్‌ఫుల్ పాత్రలతో సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తమన్నా తన ప్రస్థానాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తోంది.

## పల్లిచట్టంబి టీజర్ రిలీజ్

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ పల్లిచట్టంబి. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. పల్లి చట్టంబి సినిమాపై పాన్



ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఏప్రిల్ 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. పల్లిచట్టంబి సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే - ప్రఖ్యాతిగాంచిన ఒక పురాతన చర్చి నేపథ్యంగా ఆసక్తికరంగా ఈ టీజర్ ప్రారంభమవుతుంది. ఆ భగవంతుడి ఆలయం మీద కొందరు దెయ్యాల్లాంటి మనషుల కన్నుపడుతుంది. ఆ రాక్షసులు అమాయకులైన ప్రజల్ని హింసించడం టీజర్ లో చూపించారు. మనుషులు సైతాను ఎదురెదురుగా ఉండే ప్రదేశంలో దేవుడితో పనేంటి.. అనే డైలాగ్ ఈ మూవీ నేపథ్యం, కథలోని కాన్ ఫ్లిక్ట్ ఎలా ఉండబోతోంది అనే అంశాలపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. ఈ ఆలయాన్ని, అమాయక ప్రజల్ని కాపాడేందుకు కథానాయకుడు ఎలాంటి పోరాటం చేశాడు అనేది టీజర్ కు హైలైట్ గా నిలుస్తోంది.

## సంబరాల ఏటిగట్టు నుంచి బ్రిటిషుగా శ్రీకాంత్

మెగా సుప్రీం హీరో సాయిదుర్గాతేజ్ పాన్-ఇండియా స్పెక్టికల్ సంబరాల ఏటిగట్టుతో ఇంతకు ముందెన్నడూ చూడని ఎక్స్ పీరియన్స్ అందించడానికి సిద్ధమవుతున్నాడు. రోహిత్ కెపి దర్శకత్వంలో పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్ అందించిన ప్రైమ్‌షో ఎంటర్



టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించిన ఈ చిత్రం నెక్స్ట్ లెవల్ లో రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అసుర ఆగమన గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో సీనియర్ హీరో శ్రీకాంత్ పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఈ రోజు శ్రీకాంత్ బర్త్ డే సందర్భంగా ఆయన్ని బ్రిటిషుగా పాత్రలో ప్రజెంట్ చేస్తూ కొత్త పోస్టర్ రిలీజ్ రిలీజ్ చేశారు. ప్రతి గాయాన్ని ఒక పతకంలా ధరించే సైనికుడుగా ఆయన లుక్ అదిరిపోయింది. ఈ పోస్టర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నికల్ టీమ్ ఈ చిత్రానికి పని చేస్తోంది. సినిమాటోగ్రఫీని వెట్రివేల్ పళనిసామి అందిస్తుండగా, సంగీతాన్ని బి. అజనీష్ లోకనాథ్ సమకూరుస్తున్నారు. ఎడిటింగ్‌ను నవీన్ విజయకృష్ణ నిర్వహిస్తుండగా, ప్రొడక్షన్ డిజైన్‌ను గాంధీ నడికుడికర్ రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు సిద్ధమవుతున్న "సంబరాల ఏటిగట్టు" ఈ సంవత్సరంలో బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్ గా నిలుస్తోంది.

## కురుక్షేత్రం వర్సెస్ డీవీఎస్ కర్ణ

ఇప్పటికి దాదాపు యాభై ఏళ్ళ క్రితం 1977 జనవరి 14న ఒకే డేట్ న అటు ఎన్టీఆర్ దాన వీర శూర కర్ణ, ఇటు సూపర్ స్టార్ క్రిష్ణ నట భూషణుడు శోభన్‌బాబు మల్టీస్టారర్ కురుక్షేత్రం రిలీజ్ అయి తెలుగు నాట సినీ యుద్ధానికి దారి తీశాయి. ఈ యుద్ధం చాలా ఉత్కంఠగా సాగింది. విజేతగా దాన వీర శూర కర్ణ నిలిచినా టెక్నికల్ పరంగా కురుక్షేత్రానికి మంచి పేరు వచ్చింది. ఆ రోజులలో ఏ మాత్రం ఖర్చుకు వెనకాడకుండా కృష్ణఈ మూవీని నిర్మించారు. ఇక కర్ణుడు పాత్రలో రెబెల్ స్టార్ కృష్ణంరాజు అదిరిపోయే పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ మూవీలో ఆనాటి సినీ రంగానికి చెందిన వారు అంతా ఉన్నారు. అప్పట్లోనే మద్రాస్ నుంచి రాజస్థాన్ కి 80 వేల రూపాయలతో ప్రత్యేక రైలుని వేసి మొత్తం ఆర్టిస్టులను తీసుకుని కురుక్షేత్రం క్లైమాక్స్ యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించారు అన్నది గొప్పగా చెప్పుకున్నారు. ఇదిలా ఉంటే 2022లో దివంగతులైన కృష్ణ అంతకు ముందు వివిధ టీవీ చానళ్ళకు తన కురుక్షేత్రం మూవీ గురించి వివరిస్తూ అనేక విషయాలు పంచుకున్నారు. తాను ఈ సినిమా తీయలేదని ఏ ఎస్ ఆర్ ఆంజనేయులు అనే నిర్మాత వచ్చారని కృష్ణ చెప్పారు. అంతకు ముందే శోభన్ బాబుని క్రిష్ణ పాత్రకు ఆయన తీసుకున్నారు, అర్జునుడి వేషానికి నన్ను అడిగారు అని కృష్ణ చెప్పారు. ఓకే అని తాను చెప్పాను అని కృష్ణ అన్నారు. ఇంతలో ఎన్టీఆర్ నుంచి కృష్ణకు కబురు వచ్చింది. దానవీరశూరకర్ణ మూవీ తాను తీస్తున్నాను అని కురుక్షేత్రం మూవీ కథ కూడా అదే కావడంతో ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఎన్టీఆర్ క్రిష్ణను కోరారట. దానికి సరేనన్న కృష్ణ నిర్మాత ఆంజనేయులుతో ఈ సంగతి



చెప్పారు, అయితే క్రిష్ణ పాత్రధారిగా అంగీకరించిన శోభన్ బాబు మాత్రం తాను ఈ మూవీ చేస్తానని గట్టిగా పట్టుబట్టారని కృష్ణ చెప్పుకొచ్చారు. చేసేది లేక సినిమా తీయాలని ముందుకు సాగామని కృష్ణ చెప్పారు. ఇక ఈ సినిమా నాలుగు రీళ్ళు పూర్తి చేశాక నిర్మాత ఆంజనేయులు ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో తాను నిర్మాతగా మారి మొత్తం సినిమా తీయాల్సి వచ్చింది అని కృష్ణ చెప్పారు. అలా ఈ సినిమా తీసి దాన వీర శూర కర్ణ మీద పోటీ పెట్టాలని తాను అనుకోలేదని పరిస్థితులు అలా వచ్చాయని క్రిష్ణ చెప్పారు. అయినా తమ సినిమాకు తెలుగు నాట తప్పించి మిగిలిన దక్షిణ భారత దేశంలో అంతటా మంచి పేరు వచ్చిందని అన్నారు. ఇక తెలుగు నాట రాయబార పద్యాలకు ఎంతో పాపులర్ అని ఆ పద్యాల రైట్స్ అన్నీ ఎన్టీఆర్ వద్ద ఉన్నాయని వాటిని దాన వీర శూర కర్ణలో వాడారని, అందుకే ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చిందని కృష్ణ చెప్పారు. తమ సినిమాకు కొత్తగా పద్యాలు రాయించి పాడించినా అది జనాలకు పెద్దగా ఎక్కలేదని అన్నారు. ఏది ఏమైనా కురుక్షేత్రం మంచి ప్రయోగంగా కృష్ణ ఆనాటి ఇంటర్వ్యూలలో చెప్పుకొచ్చారు ఇక ఈ మూవీలో కృష్ణుడుగా పూర్తి స్థాయి పాత్ర వేసిన శోభన్‌బాబు తన కోరిక తీర్చుకున్నారు. ఆయన అంతకు ముందు బుద్ధిమంతుడు మూవీలో కొంత సేపు కృష్ణ పాత్రలో కనిపిస్తారు. ఎన్టీఆర్ తరువాత పౌరాణిక పాత్రలకు న్యాయం చేసిన ఆర్టిస్టులలో శోభన్ బాబునే ముందు చెప్పుకుంటారు. మార్చి 20న శోభన్‌బాబు వర్ధంతి సందర్భంగా ఆయన గురించి అభిమానులు తలచుకుంటూ పాత విషయాలను మననం చేసుకుంటున్నారు.

## బైకర్‌తో బంపర్ బ్లాక్ బస్టర్ కొడుతున్నాం - చార్మింగ్ స్టార్ శర్వా

చార్మింగ్ స్టార్ శర్వా, ఖిలాష్ రెడ్డి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన హై-ఆక్టేన్ రేసింగ్ డ్రామా బైకర్‌తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ అడ్వంచరస్ చిత్రంగా రూపొందుతున్న బైకర్ ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. డాల్బీ సినిమా, ఎపిక్, 4డిఎక్స్, పిసిఎక్స్ వంటి ప్రీమియం ఫార్మాట్లలో ఈ చిత్రాన్ని ఘనంగా విడుదల కానుంది. దీంతో ఈ యాక్షన్-ప్యాక్డ్ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి. ఫ్సలు, పాటలు, ఇతర ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్



బజ్‌ను సృష్టించాయు. మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఇండియన్ రేసర్లు ప్రపంచ స్థాయి ప్రతిభావంతులతో సమానంగా నిలబడగలరా అని ఒక ఫారిన్ స్పోర్ట్స్ యాంకర్ ప్రశ్నించడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. హీరో శర్వా మాట్లాడుతూ.. మీడియా మిత్రులకు ప్రేక్షకులకు నమస్కారం. మొన్న ప్రభాస్ అన్న చెప్పాడు.. సీనియర్స్ తర్వాతే మేము. సీనియర్స్ ముందు నడుస్తుంటారు. వారి వెనక మేము నడుస్తాం. రాజశేఖర్ గారు ఈ సినిమా చేసినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఆయనతో కలిసి నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. దిల్‌రాజు చెప్పినట్లు నిర్మాతలు దగ్గరుండి కథలు రాయించి సినిమాలు చేస్తే ఖచ్చితంగా మంచి విజయవంతమైన చిత్రాలు వస్తాయి. నాకు బాగా గుర్తు శతమానం భవతి సినిమా సమయంలో దిల్ రాజు గారు దగ్గరుండి పాటలు రాయించుకునేవారు. అలాంటి డెడికేషన్ ఉన్న ప్రొడ్యూసర్స్ పరిశ్రమకు కావాలి. వంశి అన్న కూడా తనకు కావలసిన సాంగ్స్ నీ దగ్గరుండి రాయించుకుంటారు. బైకర్ సినిమా గురించి ఒకటే మాట చెప్తాను.. మొన్న చెప్పి హిట్టు కొట్టాను.(నారీనారీ నడుమమురారి) ఇప్పుడు మళ్లీ చెప్తున్నాను. ఈసారి బైకర్‌తో బంపర్ బ్లాక్ బాస్టర్ కొడుతున్నాను. ఇండియా మొత్తం మాట్లాడుకునే గొప్ప సినిమా తీశాం. ఏప్రిల్ 3న థియేటర్లో కలుద్దాం. సినిమా గురించి ఇంకా మాట్లాడుకుందాం. అందరికీ థాంక్యు అని అన్నారు.

## గాయపడ్డ సింహం కాన్సెప్ట్ చాలా బావుంది- దిల్ రాజు




పవన్ సాదినేని ప్రజెంట్స్- తరుణ్ భాస్కర్, కశ్యప్ శ్రీనివాస్, సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవీ స్టోరీస్ ? జీ స్టూడియోస్ యునిక్ ఎంటర్‌టైనర్ గాయపడ్డ సింహం మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్. డిఫరెంట్ ఎంటర్‌టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్- డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి గాయపడ్డ సింహం తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ నిర్మిస్తున్నాయి. పవన్ సాదినేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇటివల విడుదలైన ఫన్ ఫిల్డ్ ట్రైజర్, న్ ప్రమోషనల్ ర్యాప్ సాంగ్ కు కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలాన్ని చేకూరుస్తూ, దిల్‌రాజు థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి, ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రల్లో నటించారు. ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ... తరుణ్ భాస్కర్ గాయపడ్డ సింహం గురించి చెప్పారు. పవన్ ని ఈ సినిమా కాన్సెప్ట్ గురించి అడిగాను. ముందు ఈ టీజర్ చూపించారు. టీజర్ చాలా నచ్చింది. తర్వాత మొత్తం కాన్సెప్ట్ చెప్పారు. నాకు చాలా నచ్చింది. దీంతో ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా మేము రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చాం. కాన్సెప్ట్ చాలా బాగుంది. టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మంచి హ్యూమర్ ఉన్న సినిమా ఇది. ఈ సినిమాని మా ఎస్విసి ద్వారా వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నాం. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. ప్రమోషన్స్ కి కొత్తగా ప్రయత్నం చేయాలని ఈ ఇలా యూనిక్‌గా ఈవెంట్ ని నిర్వహించడం జరిగింది. మే 1 ఈ సినిమా రిలీజ్ అవుతుందని రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడం జరిగింది. అయితే దానికి కూడా కండిషన్స్ అప్లై.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.